**సాంస్కృతికం:** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా సంబరాల్లో భాగంగా గురువారం సేవానిరతి పేరుతో నగరంలోని ఆశ్రమాల్లో అన్నదానం చేశారు. అమ్మ అనాథ ఆశ్రమంలో అన్నదానం, జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాటి ప్రసాద్, టీఆర్ఎస్ నేత ఆశ్రఫ్, వైబ్రెంట్స్ ఆఫ్ కలాం విజయ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, రాష్ట్ర మహిళా విభాగం ఇన్‌చార్జ్ శోభారాణి, జిల్లా కన్వీనర్ రాకేష్, అమ్మ అనాథ ఆశ్రమం మంజుల పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దృశ్యం

నమస్తే తెలంగాణ

21.09.2017 ఖమ్మం

## కళా పరిషత్ సేవా నిరతి అనన్యం...

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 21 : తెలంగాణ కళా పరిషత్ సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం అభినందనీయమని ఖమ్మ పౌర సమితి అధ్యక్షుడు, టీఆర్ఎస్ నాయకుడు పులిపాటి ప్రసాద్ అన్నారు. కళా పరిషత్ నిర్వహిస్తున్న 'తెలంగాణ దసరా సంబురాలు'లో భాగంగా గురువారం చేపట్టిన సేవానిరతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, అన్నార్తులకు అన్నదానం చేసి పరిషత్ సేవలు గ్రామగ్రామాన విస్తృతం చేయాలన్నారు. సహాయం చేసే సంస్థల తోడ్పాటు సమాజానికి ఎంతో అనివార్యమన్నారు. టీఆర్ఎస్ నగర యూత్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ అశ్రిఫ్ మాట్లాడుతూ.. ఆర్థిక సంబంధాలతోనే ముడిపడి ఉండకుండా మానవ సంబంధాలను పెంచుతున్న ఇటువంటి సంస్థలు మరిన్ని రావాలన్నారు. కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు ఆధ్వర్యంలో నగరంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. వృద్ధుల సమస్యలు, ఆశ్రమ సౌకర్యాల గురించి కళా పరిషత్ నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైబ్రెంట్స్ ఆఫ్ కలాం స్థాపకుడు విజయ్, సైదారావు, కళా పరిషత్ మహిళా విభాగం ఇన్‌చార్జ్ తన్నీరు శోభారాణి, జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్, కాంపల్లి బాలు, శివరాథోడ్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



అనాథ పిల్లలతో కళా పరిషత్ నిర్వాహకులు, టీఆర్ఎస్ నాయకుడు పులిపాటి ప్రసాద్

సాక్షి 24|7

21.09.2017

## అనాథాశ్రమంలో అన్నదానం

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా సంబురాల్లో గురువారం సేవా నిరతి పేరుతో నగరంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం, జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పౌరసమితి అధ్యక్షుడు పులిపాటి ప్రసాద్, సమాచార హక్కు జిల్లా ఉపాధ్యక్షుడు సైదారావు, తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, జిల్లా కన్వీనర్ రాకేష్, బాలు పాల్గొన్నారు.

మన తెలంగాణ

స్తంభాద్రి భద్రాద్రి

21.09.2017 www.manatelangana.news

## అమ్మ అనాథాశ్రమంలో అన్నదానం

**మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్:** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్మంలో నిర్వహిస్తున్న 'దసరా సంబరాలు'లో భాగంగా గురువారం ఖమ్మం నగరంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పి.ప్రసాద్, శోభారాణి ప్రారంభించారు. అనంతరం జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీని సమాచార హక్కు చట్టం జిల్లా ఉపాధ్యక్షులు సైదారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలందరికీ మంచి భవిష్యత్ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మానాన్నలు లేని లోటు ఈ ఆశ్రమం తీరుస్తుందని, కళాపరిషత్ ఈ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాపరిషత్ అధ్యక్షులు రాజారావు మాట్లాడుతూ అమ్మ అనాథ ఆశ్రమానికి, జీవన సంధ్య వృద్ధాశ్రమానికి తమ సహకారం ఉంటుందని చెప్పారు.

21.09.2017 ఖమ్మం

వార్త

## కళాపరిషత్ ఆధ్వర్యంలో సేవ నిరీతి కార్యక్రమం

ఖమ్మంకల్చరల్,సెప్టెంబర్21 ప్రభాతవార్త: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబరాలలో భాగంగా సేవ నిరీతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నగరంలోని అమ్మ అనాధ ఆశ్రమంలో అన్నదానం, జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకుడు పులిపాటి విద్యాసంస్థ అధినేత పులిపాటి ప్రసాద్, టిఆర్ఎస్ యువజన నాయకుడు ఆస్రఫ్, వైబ్రెంట్స్ కలాం వ్యవస్థాపకులు విజయ్, సైదారావు, కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, తన్నీరు శోభారాణి, రాకేష్,బాలు, శివరాథోడ్,సిద్దు పాల్గొన్నారు.



సాక్షి 24|7

22.09.2017

## కళాపరిషత్ ఆధ్వర్యంలో కళాకారుల సమ్మేళనం



మాట్లాడుతున్న దర్శకుడు డుంగ్రోతు నాగరాజు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబరాల్లో భాగంగా శుక్రవారం ట్రంక్‌రోడ్డులోని నామా ముత్తయ్య మీటింగ్‌హాల్లో కళాకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా పారుపల్లి సురేష్, సినీ దర్శకుడు డుంగ్రోత్ నాగరాజు, రైఫిల్ చిత్ర దర్శకుడు వెంకట్, జానపద సంఘం జిల్లా అధ్యక్షుడు పమ్మి రవి, సీనియర్ కళాకారుడు పురాణపాటి రామారావు, బీసీ సంఘం నాయకుడు కూరపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జానపద, నాటక, లఘు చిత్ర, సినీరంగ కళాకారులందరినీ ఒక్క తాటిపైకి తెచ్చేందుకు కృషి చేసి హక్కులను సాధించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా విభాగం ఇన్‌చార్జ్ తన్నీరు శోభారాణి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కాంపెల్లి బాలు, ఇస్మాకు, శోభన్, రాకేశ్, శివ, నాని తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

22.09.2017

16 ఖమ్మం

## 'ఖమ్మంలో సినీ స్టూడియో ఏర్పాటు అవసరం'



మాట్లాడుతున్న డైరెక్టర్ నాగరాజు

సాంస్కృతికం: నగరంలో చిత్ర పరిశ్రమ కోసం సినిమా స్టూడియో స్థాపించాల్సిన అవసరం ఉందని దర్శకుడు నాగరాజు, వెంకట్ పేర్కొన్నారు. తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సంబరాల్లో భాగంగా శుక్రవారం నామ ముత్తయ్య సమావేశ మందిరంలో కళాకారుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సినీ దర్శకుడు నాగరాజు, వెంకట్ మాట్లాడారు. కళాకారులు తమ కళల్లో నైపుణ్యం పెంపొందించడానికి కళా నిలయం ఏర్పాటు చేయాలన్నారు. కళాకారుల అవసరాలు, సమస్యల్ని ఈ సందర్భంగా ఈ సమ్మేళనంలో చర్చించారు. కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని జానపద, నాటక, లఘు చిత్ర సినీ కళాకారులందర్నీ ఒక్కతాటి మీదకు తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమ్మేళనంలో సీనియర్ కళాకారుడు రామారావు, బీసీ సంఘం నేత కే. వెంకటేశ్వరరావు, విశ్రాంత ఉపాధ్యాయుడు సురేష్, జానపద కళాకారుల సంఘం రవి, కళాపరిషత్ రాష్ట్ర మహిళా విభాగం ఇన్‌చార్జ్ శోభారాణి, కన్వీనర్ రాజేష్, బాలు, రాకేష్, శివ, శోభన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

ఖమ్మం

22.09.2017

## ఖమ్మంలో సినీ స్టూడియో ఏర్పాటు చేయాలి..

ఖమ్మం కల్చరల్ : కళలు, కళాకారులకు నిలయమై రంగస్థల, చిత్ర పరిశ్రమ ఎదుగుతున్న క్రమంలో ఖమ్మంలో సినీ స్టూడియోను నిర్మించాలని తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు కోరారు. కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తెలంగాణ దసరా సంబురాలు'లో భాగంగా నగరంలోని నామముత్తయ్య మీటింగ్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కళాకారుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సినీ దర్శకుడు డుంగ్రోతు నాగరాజు మాట్లాడుతూ చిన్న బడ్జెట్ సినిమాలకు ప్రోత్సాహమిస్తే, ఎందరో కళాకారులు వెలుగులోకి వస్తారన్నారు.

మన తెలంగాణ

స్తంభాద్రి భద్రాద్రి

22.09.2017 www.manatelangana.news

## సినిమా స్టూడియో నిర్మించాలి

మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : ఖమ్మం జిల్లాలో కళారంగ దినదినాభివృద్ధి చెందుతున్నదని, పలు సినిమాలు కూడా షూటిం జరుపుకుంటున్నాయని, ఈ నేపథ్యంలో ఖమ్మంలో సినిమా స్టూ యో నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందని ప్రముఖ సినీ దర్శకుల 'ఇక సె..లవ్' సినిమా దర్శకులు డుంగ్రోతు నాగరాజు, రైఫిల్ చి దర్శకుడు రాచమళ్ల వెంకట్ పేర్కొన్నారు. తెలంగాణ కళాపరిష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సంబరాల్లో శుక్రవారం నావ ముత్తయ్య ఫంక్షన్ హాల్‌లో 'కళాకారుల సమ్మేళనం ' జరిగింది. కార్యక్రమంలో పలువురు కళాకారులు పాల్గొని తమ కళల్లో నైపుణ్య పెంపొందించుకోవటానికి ఖమ్మంలో కళానిలయం ఏర్పాటుకావాల న అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. సినిమా రంగంలో, చిన సినిమాల విషయంలో తెలంగాణ ప్రభుత్వం చొరవ చూపాల కోరారు. తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారా అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, సురేష్, ర పాల్గొన్నారు.

**నేడు బతుకమ్మ వేడుక...**

తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సంబర ల్లో బాగంగా శనివారం సాయంత్రం న్యూటాంక్‌బండ్‌పై బతుకవ

ఖమ్మం వార్త

## చిన్న బడ్జెట్ చిత్రాల సమస్యలను పరిష్కరించాలి

ఖమ్మంకల్చరల్,సెప్టెంబర్22 ప్రభాతవార్త:

చిత్రపరిశ్రమలో తెలంగాణ చిన్న బడ్జెట్ చిత్రాల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సినీ దర్శకుడు డుంగ్రోతు నాగరాజు డిమాండ్ చేశారు.తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబరాలలో భాగంగా శుక్రవారం ట్రంక్‌రోడ్డులోని నామముత్తయ్య మీటింగ్ హాలులో జరిగిన కళాకారుల సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఖమ్మంలో చిత్ర పరిశ్రమ సినిమా స్టూడియో స్థాపించాలని,కళాకారులు తమ కళలలో నైపుణ్యం పెంపొందించడానికి కళానిలయం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. జానపద సంఘం జిల్లా అధ్యక్షుడు పమ్మిరవి మాట్లాడుతూ ప్రభుత్వం జానపద అకాడమిని ప్రారంభించి జానపద కళలను,కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి పగిడిపల్లి రాజారావు అధ్యక్షత వహించగా, జాతీయ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, రైఫిల్ చిత్ర దర్శకుడు వెంకట్,సీనియర్ కళాకారుడు పురాణపాటి రామారావు,బీసి సంఘాల నాయకుడు కూరపాటి వెంకటేశ్వర్‌రావు,సలహాదారులు పంజాల ఐలయ్య, ఇంచార్జ్ తన్నీరు శోభారాణి,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కాంపల్లి

సాక్షి 24
23.09.2017
12 మన ఖమ్మం

# ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



ఖమ్మంలీగల్: బతుకమ్మలను సిద్ధం చేసిన దృశ్యం



ఖమ్మంకల్చరల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఖమ్మంలీగల్: తెలంగాణ పూలపండగను స్థానిక జిల్లా కోర్టు ఆవరణలో శనివారం ప్రాసిక్యూషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ సుద్దాల కోదండరామారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా ప్రాసిక్యూటర్లు, హోంగార్డులు, న్యాయవాదులతో కలిసి ప్రత్యేక బతుకమ్మను తయారు చేసి కోర్టు ఆవరణలో బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొండపల్లి జగన్‌మోహన్‌రావు, కర్లపూడి శ్రీనివాస్, నందిగామ సుధాకర్, ఏపీపీలు పుష్పలత, సంతోషి, నర్సయ్య, అనిల్‌కుమార్, న్యాయవాదులు ముప్పా నాగేశ్వరరావు, లలిత, హోంగార్డులు సీతయ్య, చిట్టిబాబు, యూసుఫ్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

**కళాపరిషత్ ఆధ్వర్యంలో**

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబరాల్లో భాగంగా శనివారం బతుకమ్మ ఆడారు. నగరంలోని న్యూ ట్యాంక్‌బండ్ దగ్గర దాదాపు 200 మందికిపైగా మహిళలు తన్నీరు శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. వేడుకలను ఎమ్మెల్యే అజయ్‌కుమార్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

**సెర్ప్ ఆధ్వర్యంలో**

కామేపల్లి: మండల కేంద్రమైన కామేపల్లిలో సెర్ప్ ఆధ్వర్యంలో శనివారం మహిళలు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి, బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి అంగడిరేవువాగులో నిమజ్జనం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు మేకల మల్లిబాబుయాదవ్, ఎంపీడీఓ పి.విజయ, తహసీల్దార్ టి.వేణుగోపాల్, ఈఓఆర్డీ ఉమాకుమారి, ఏపీఎం సుశీల, సీసీలు సరోజిని, సోందు, వీరభద్రం, మల్లయ్య పాల్గొన్నారు.



కామేపల్లి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

నమస్తే తెలంగాణ
ఖమ్మం
23.09.2017

## కళా పరిషత్, అటవీశాఖ, జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



ట్యాంక్‌బండ్ వద్ద బతుమమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే అజయ్ సతీమణి వసంతలక్ష్మి

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్23 : 'చిత్తూ..చిత్తుల బొమ్మ.. శివుని ముద్దుల గుమ్మా..! బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో..అంటూ ఉయ్యాల, కోల్, గౌరమ్మ పాటలతో నాల్గవరోజు శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ కళా పరిషత్, అటవీశాఖ, ఎక్సైజ్ శాఖలు, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆనందోత్సాహాలతో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ వద్ద, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ కార్యాలయ ప్రాంగణంలో, తెలంగాణ జాగృతి జిల్లా కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు చేశారు. కళా పరిషత్ ఆధ్వర్యంలో న్యూ ట్యాంక్‌బండ్ వద్ద సుమారు 200 మంది మహిళలు బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఎమ్మెల్యే అజయ్ సతీమణి వసంతలక్ష్మి వేడుకలో పాల్గొని మహిళలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళా పరిషత్ స్వచ్ఛందంగా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను నిర్వహించడం విశేషమన్నారు. కార్యక్రమంలో కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్, మహిళా విభాగం ఇన్‌చార్జ్ తన్నీరు శోభారాణి, కాంపల్లి బాలు, మహిళా నాయకులు పద్మజారెడ్డి, జ్యోతిర్మయి, స్వరూపరాణి, రమాదేవి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో



ఆంధ్రజ్యోతి
23.09.2017
16 ఖమ్మం

# ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలు

కమాన్‌బజార్: నగరంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా సాగుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా బతుకమ్మ సంబరాలను జరుపుకొంటున్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో శనివారం ఆ శాఖ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటమాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గురించి ఎఫ్‌డీవో ప్రకాశరావు, ఉపాధి కల్పనాధికారి విజేత వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**కోర్టు ప్రాంగణంలో...**

లీగల్: డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూటర్ ఎస్‌కే. రామారావు ఆధ్వర్యంలో ఖమ్మం కోర్టు ప్రాంగణంలో మహిళా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ టి. పుష్పలత, ఎం. సంతోషి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ కొండపల్లి జగన్మోహన్ రావు, కర్లపూడి శ్రీనివాసరావు, నందిగామ సుధాకర్‌రావు, ఎన్. నర్సయ్య, ఎన్. అనిల్‌కుమార్, లైజన్ ఆఫీసర్, పి. భాస్కర్‌రావు, మోహన్‌రావు, హోంగార్డు శ్రీనివాసరావు, అక్కమ్మ పాల్గొన్నారు.



తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి

**తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో...**

సాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సంబరాల్లో భాగంగా శనివారం రాత్రి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మమత మెడికల్ కళాశాల నుంచి బతుకమ్మలతో కోలాట నృత్యాలు చేస్తూ ట్యాంక్‌బండ్ చేరారు. బతుకమ్మలకు ఎమ్మెల్యే సతీమణి పువ్వాడ వసంత లక్ష్మి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పగిడిపల్లి రాజారావు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





అటవీశాఖ కార్యాలయంలో..., ఆర్టీసీ బస్టాండ్‌లో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం వార్త
ఆదివారం 24, సెప్టెంబర్ 2017 వార్త

# వాడవాడల బతుకమ్మ సంబరాలు

- ఉత్సవభరితంగా బతుకమ్మ ఆటపాటలు
- బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి వసంతలక్ష్మి



ఖమ్మంకల్చరల్,సెప్టెంబర్ 23 (ప్రభాతవార్త): వాడవాడల్లో బతుకమ్మ ఆటపాటలు ఉత్సవభరితంగా కొనసాగుతున్నాయి. నగరంలోని పలు డివిజన్లలో మహిళలు గుంపులుగా చేరి బతుకమ్మ ఆటపాటలు నిర్వహించారు. తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబరాల్లో భాగంగా శనివారం న్యూట్యాంక్‌బండ్ వద్ద బతుకమ్మ సంబరాలను తన్నీరు శోభారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు సాంస్కృతి ప్రతీకైన బతుకమ్మ పండుగలో మహిళలు భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. ఈ వేడుకల్లో మహిళలు ఉత్సవంగా పాల్గొనాలని ఆమె కోరారు. బతుకమ్మలను పేర్చి వాటి చుట్టు అడుగులు వేస్తూ చప్పట్లతో బతుకమ్మ ఆట పాటలతో అనుసరించారు. కోలాటాలు బతుకమ్మ పాటలతో ట్యాంక్‌బండ్ ప్రాంగణం హోరెత్తింది.

**బతుకమ్మ ఉత్సవాలు 4వరోజు**

అటవీశాఖ కార్యాలయంలో నానబియ్యం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ శాఖ ఆధ్వర్యంలో మహిళలు పెద్దయెత్తున బతుకమ్మలను తీసుకొచ్చి బతుకమ్మ ఆట,పాటలను ఆనందోత్సవంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాలలో ఎఫ్‌డిఓ సిహెచ్. ప్రకాష్‌రావు బతుకమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నిత్యం తమ విధులలో నిమగ్నమై ఉండే సిబ్బందికి బతుకమ్మ ఉత్సవాలు నూతన ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని కల్గిస్తాయని,తమ పిల్లా పాపలతో బతుకమ్మ





సంబరాల్లో ఆనందంగా పాల్గొంటారన్నారు. శ్రీలక్ష్మీదేవి ఉయ్యాలో.. సృష్టి బతుకమ్మయ్యె ఉయ్యాలో..రామ రామ రామ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో.. కలవారి కోడలు ఉయ్యాలో..కనక మహాలక్ష్మి ఉయ్యాలో.. బతుకమ్మను కొలిసారు. తెలంగాణ రథసారథి కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. ఫారెస్టు కార్యాలయంలో కొనసాగిన ఆటా పాటల అనంతరం నిలువెత్తు బతుకమ్మతో భారీ ఊరేగింపుతో కాల్వఒడ్డులోని శ్రీ గుంటుమల్లేశ్వరస్వామి దేవాలయంలోకి చేరుకొని నగరంలోని ఇతర ప్రాంతాల నుండి బతుకమ్మలు తీసుకుని వచ్చిన మహిళలతో కలిసి ఫారెస్టు సిబ్బంది మహిళలు అత్యంత ఉత్సాహంగా బతుకమ్మ పాటలతో దేవాలయంలో సంబరాలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. ప్రభాతటాకీస్ రామాలయంలో బతుకమ్మ ఉత్సవాలు కోలాహలంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తన్నీరు శోభారాణి, పద్మజరెడ్డి, జ్యోతిర్మయి, నల్లబోతుల మాధవి, స్వరూపరాణి, లక్ష్మి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, రమణరాజు, బాలు, పంజాల ఐలయ్య, రాకేష్, శివరాథోడ్ హాజరయ్యారు.

నమస్తే తెలంగాణ ఖమ్మం
సోమవారం 25, సెప్టెంబర్ 2017- ఖమ్మం
నమస్తే తెలంగాణ 3

# ముగిసిన 'తెలంగాణ దసరా సంబురాల' వారోత్సవాలు



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ మురళి, తుంబూరు దయాకర్



చిన్నారి అనన్యకు బాలరత్న పురస్కారాన్ని అందజేస్తున్న తుంబూరు దయాకర్‌రెడ్డి, పులిపాటి ప్రసాద్

**అనతికాలంలోనే తెలంగాణ**
**కళా పరిషత్ ముందంజ**
**తెలంగాణ కళా వైభవానికి కళాపరిషత్ తోడ్పాటు**
**వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించినవారికి**
**జీవన సాఫల్య పురస్కారాలు**

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 24 :** అనతికాలంలోనే తెలంగాణ కళా పరిషత్ సాహితీ, సాంస్కృతిక, సేవా రంగాల్లో విశేష సేవలందిస్తూ అగ్రగామిగా నిలవడం జిల్లాకు గర్వకారణమని పలువురు వక్తలు తెలంగాణ కళా పరిషత్ సేవలను అభినందించారు. తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన 'తెలంగాణ దసరా సంబురాలు' విజయోత్సవ సభలో పలువురు ప్రముఖులు హాజరై మాట్లాడారు. ఖమ్మం ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, టీఆర్ఎస్ నాయకులు తుంబూరు దయాకర్‌రెడ్డి, పులిపాటి ప్రసాద్, తెలంగాణ చారిత్ర పరిశోధకుడు డాక్టర్ కాపూరి శ్రీనివాస్ పాల్గొని కళా పరిషత్ సేవలను ప్రశంసించారు. 'తెలంగాణ దసరా సంబురాలు' పేరుతో సాహితీ, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు, బతుకమ్మ ఆటపాటలు నిర్వహించడం రాష్ట్రస్థాయిలో జిల్లా కీర్తి ప్రతిష్టతను చాటుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కళా సంస్థలు, కళాకారుల పాత్ర ఎనలేనిదని, బంగారు తెలంగాణ నిర్మాణంలో కళాపరిషత్ లాంటి సంస్థలు మరింత తోడ్పాటునివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన లబ్ధప్రతిష్టులకు సత్కారం చేసి జీవన సాఫల్య పురస్కార అవార్డులను అందజేశారు. చిన్నారులకు బాలరత్న పురస్కారాలను ప్రదానం చేశారు. సభకు కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు అధ్యక్షత వహించగా, కార్పొరేటర్ కమర్తపు మురళి, పరిషత్ మహిళా విభాగం ఇన్‌చార్జ్ తన్నీరు శోభారాణి, జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్, కోఆర్డినేటర్ కాంపల్లి బాలు, శివరాథోడ్, పంజాల ఐలయ్య,అరుణ్ గౌడ్, పి.సూర్యం, వెంకన్న, శోభన్ పాల్గొన్నారు.

**విశిష్ట సేవలందించిన లబ్ధప్రతిష్టులకు**
**జీవన సాఫల్య పురస్కారాలు...**

వివిధ రంగాలలో విశిష్ట సేవలందించిన 30 మంది లబ్ధప్రతిష్టులకు కళా పరిషత్ జీవన సాఫల్య పురస్కారాలను ప్రధానం చేసింది.. ప్రముఖ చరిత్ర, కళా పరిశోధకుడు డాక్టర్ కాపూరి శ్రీనివాస్, ఆటా జాతీయ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాస్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, విద్యావేత్త దొడ్డి శ్రీనివాసరెడ్డి, సినీ కళాకారుడు జమా, పురాణగంటి రామారావు తదితరులను అతిథుల చేతుల మీదుగా జీవన సాఫల్య పురస్కారాలను ప్రదానం చేశారు. శాస్త్రీయ నృత్యాలలో ప్రతిభ చాటుతున్న చిన్నారులు సాయి స్నేహిత, కిలారు అనన్య, బుడగం జ్ఞాపిక, హాసిని, రాధాశివాని చిన్నారులకు బాలరత్న అవార్డులను ప్రదానం చేశారు.



జానపద నృత్య ప్రదర్శన

**హోరెత్తించిన సాంస్కృతిక, జానపద,కళా ప్రదర్శనలు..**

ఈ సందర్భంగా ప్రదర్శించిన వివిధ కళారూపాలు, నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం ఉట్టిపడేలా జానపద, గిరిజన నృత్యాలు, ప్రాచీన కళారూపాలు ఆహుతులను అలరించాయి. చిన్నారులు రాధాశివాని, హాసినిల శాస్త్రీయ నృత్యాలు అబ్బురపర్చాయి. వీరు బృందం ప్రదర్శించిన పేరిణీ నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'ఘల్లు.. ఘల్లు.. గజ్జెల సింగారమా.'.. అంటూ లోటస్ స్కూల్ చిన్నారులు గిరిజనుల వేషధారణలో ప్రదర్శించిన కళారూపం హోరెత్తించింది. చిన్నారి అనన్య ద్విపాత్రాభినయంతో 'రాళ్ల నక్లేసు పెట్టేదానినిరో' అంటూ రెండు రకాల అభినయంతో ఆహుతులను ఆనందానుభూతిని గురి చేసింది. శోభన్ హాస్యవల్లరి కడుపుబ్బనవ్వించింది. చిన్నారి మహి 'రేలారేరేలా' పాట నృత్యం, క్రియేటివ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు, సాయి, స్నేహిత కూచిపూడి శాస్త్రీయ నృత్యాలు, బుడిగెం సిస్టర్స్ ప్రదర్శించిన బతుకమ్మ ప్రదర్శన, రామకృష్ణ విద్యార్థులు ప్రదర్శించిన బతుకమ్మ పాట నృత్యం, కవిత కళాశాల విద్యార్థుల ' ఘల్లు.. ఘల్లున నిర్మల... అనే పాటకు నృత్యాలు ఆహుతులను అలరించాయి. జానపద జాతర విజేతలకు బహుమతులు అందజేశారు. కవి సమ్మేళనంలోని కవులు, కళాకారులు, సంఘ సేవకులకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందజేశారు.

సోమవారం 25, సెప్టెంబర్ 2017- ఖమ్మం
నమస్తే తెలంగాణ 3

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



12
ఖమ్మం
సోమవారం 25 సెప్టెంబరు 2017

# ముగిసిన దసరా సంబురాలు





దసరాసంబురాల్లో నృత్య ప్రదర్శనలు

**ఖమ్మంసాంస్కృతికం:** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత వారంరోజులుగా నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తోన్న తెలంగాణ దసరాసంబురాలు ఆదివారంతో ముగిశాయి. వివిధ జానపద నృత్యాలను ప్రదర్శించి అందరిని అబ్బురపరిచారు. తెలంగాణ సాంప్రదాయ నృత్యాల ప్రదర్శనతో ప్రాంగణమంతా హోరెత్తింది. ఈ ముగింపు కార్యక్రమంలో టీఆర్ఎస్ నేత దయకరరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ జి.కృష్ణ, చరిత్ర పరిశోధకుడు డాక్టర్ కావూరి శ్రీనివాస్, డాక్టర్ పులిపాటి ప్రసాద్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడారు. తెలంగాణ సాంప్రదాయాలను తెలియజేస్తూ మరుగున పడుతున్న కళారూపాల వెలికితీతకు కృషిచేయడం సంతోషకరమన్నారు. అనంతరం వివిధ రంగాలకు చెందిన 30మందిని సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, కార్పొరేటర్ మురళి, నిర్వాహకులు రాకేష్, సూర్యం, అరుణ్ పాల్గొన్నారు.



జ్యోతి ప్ర జ్వలన చేస్తున్న దృశ్యం



కళాకారుడిని సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి Mon, 25 September 2017
epaper.andhrajyothy.com//c/22436188

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news

# దసరా సంబరాల్లో పలువురికి సన్మానం





**మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ :** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి దసరా సంబరాలు ఆదివారం ఉదయం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగిన విజయోత్సవ వేడుకలతో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా తుంబూరు దయాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన దసర సంబరాలు విజయవంతం అవటం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తరపున ఈ సంస్తకు తప్పకుండా సహాయ సహకారాలు అందించటం జరుగుతుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర చాలా ఉందని, కళాకారులు దేశసంప ద అని కొనియాడారు. నవ తెలంగాణ నిర్మాణంలో తెలంగాణ కళాపరిషత్ తన కార్యక్రమాల ద్వారా ముందుండాలని అభిలషించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఆర్జెసి కృష్ణ, పులిపాటి విద్యాసంస్థల ప్రతినిధి పులిపాటి ప్రసాద్, కార్పోరేటర్ కమర్తపు మురళి, చారిత్రక పరిశోధకు డు డాక్టర్ కావూరి శ్రీనివాస్, జాతీయ ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, లలిత కళా సమాఖ్య అధినేత నామవరపు కాంతేశ్వరరావు, తెలంగాణ జాగృతి ఖమ్మం జిల్లా మహిళా కో కన్వీనర్ తన్నీరు శోభారాణి తదితరులు పాల్గొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు బాలు, శివ రాథోడ్, నల్లా రాకేష్ పాల్గొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నుండి కూడా కళాకారులు హాజరయ్యారు.

Mon, 25 September 2017
epaper.manatelangana.news//c/22436

ఈనాడు
ఖమ్మం
సోమవారం 25 సెప్టెంబరు 2017 16 పేజీలు

## ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు



భక్తరామదాసు కళాక్షేత్రంలో నృత్యాలు చేస్తున్న యువతులు

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దసరా సంబరాల్లో భాగంగా ఆదివారం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దీనికి ముందు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ, ఎంపీ క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను మరింత విస్తృతం చేసేందుకు టీకేపీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ కావూరి శ్రీనివాస్, తెరాస నగర అధ్యక్షుడు కమర్తపు మురళీ, టీకేపీ అధ్యక్షుడు రాజారావు, నిర్వాహకులు శోభారాణి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. దీనికి ముందు పలువురు కళాకారులను సన్మానించారు.

సాక్షి 24|7
ఖమ్మం
సోమవారం 25-9-2017



నృత్యం చేస్తున్న విద్యార్థులు

# వేడుకలు అదుర్స్

## ఉత్సాహంగా ముగిసిన దసరా సంబరాలు

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుంచి కళాకారుల హాజరు
- అలరించిన ప్రదర్శనలు
- ప్రముఖులకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డులు
- చిన్నారులకు బాలరత్న పురస్కారాలు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం భక్తరామ దాసు కళాక్షేత్రంలో వారం రోజుల పాటు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దసరా సంబరాలు ఆదివారం ముగిశాయి. అవార్డులు.. సత్కారాలు.. సాంస్కృతిక ప్రదర్శనలతో వేడుకలు అదుర్స్ అనిపించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన

- మిగతా 2లో..

సాక్షి Mon, 25 September 2017
epaper.sakshi.com//c/22436120

ఖమ్మం | సోమవారం | సెప్టెంబర్ | 25 | 2017 సాక్షి

# వేడుకలు అదుర్స్



జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఆర్జేసీ కృష్ణ, కమర్తపు మురళి తదితరులు

మొదటిపేజీ తరువాయి

మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్జేసీ కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కళాసంస్థల అవసరం ఖమ్మంలో ఎంతో ఉందని, ఇలాంటి తరుణంలో తెలంగాణ కళాపరిషత్‌ను ఏర్పాటు చేసి ప్రాచీన కళలతో పాటు తెలంగాణ కళలను తట్టిలేపడం అభినందనీయమని అన్నారు. నవ తెలంగాణ నిర్మాణంలో తెలంగాణ కళాపరిషత్ ముందుండాలని కోరారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని హామీ ఇచ్చారు.

**పలువురికి సత్కారం..**

తెలంగాణ ప్రముఖ చారిత్రక కళాపరిశోధకుడు డాక్టర్ కావూరి శ్రీనివాస్, భద్రాద్రి బాలోత్సవ్ బాధ్యులు బెక్కంటి శ్రీనివాస్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారుపల్లి సురేష్, విద్యావేత్త దొడ్డి శ్రీనివాసరెడ్డి, సినిమా రంగ కళాకారుడు జమా, పురాణగంటి రామారావు తదితరులకు లైఫ్‌టైమ్ అచివ్‌మెంట్ అవార్డులు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. కిలారు అనన్య, తూము సాయి స్నేహిత, బుడగం జ్ఞాపిక, హాసిని, రాధాశివాని అనే ఐదుగురు చిన్నారులకు బాలరత్న అవార్డులను ప్రదానం చేశారు.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు...**

రామకృష్ణ స్కూల్ విద్యార్థుల జానపద నృత్యాలు, ఆర్‌ఆర్ డ్యాన్స్ అకాడమీ వారి ప్రదర్శనలు, కవిత డిగ్రీ కాలేజి విద్యార్థుల బతుకమ్మ నృత్యం, తెలంగాణ సంస్కృతిపై క్రియేటివ్ గ్రామర్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన, నాట్య అనన్య ఫోక్ డ్యాన్స్, పేరిణీ నృత్యాలు, జానపద పాటలు ఆహుతులను అలరించాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన పలువురు కళాకారులు వేడుకలకు హాజరై తమ ప్రదర్శనలు ఇచ్చారు. తన్నీరు శోభారాణి కోలాట బృందం నిర్వహించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

**విజేతలకు బహుమతులు..**

తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద జాతర విజేతలకు బహుమతులను అందజేశారు. తెలంగాణ సంస్కృతి సదస్సు, కవిసమ్మేళనం, సేవానిరతి, కళాకారుల సమ్మేళనం, బతుకమ్మ పండుగ వేడుకల్లో భాగస్వామ్యులైన వారందరికీ ప్రశంస పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు తుంబూరి దయాకర్‌రెడ్డి, నగర అధ్యక్షులు కమర్తపు మురళి, పులిపాటి ప్రసాద్, చారిత్రక పరిశోధకుడు డాక్టర్ కావూరి శ్రీనివాస్, తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, బాధ్యులు తన్నీరు శోభారాణి, పి.సూర్యం, కాంపల్లి బాలు, రాకేష్, శివ, పంజాల ఐలయ్య, అరుణ్‌గౌడ్ పాల్గొన్నారు.

సాక్షి Mon, 25 September 2017

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 ఖమ్మం
శుక్రవారం 8 డిసెంబరు 2017

## తెలంగాణ కళాపరిషత్‌కు ఐరాస అభినందనలు

సాంస్కృతికం: నగరంలో ఐదేళ్ల వారం రోజులపాటు తెలంగాణ దసరా సంబురాల కార్యక్రమాన్ని అభినందిస్తూ ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియోగుటెరో తరఫున ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం (న్యూయార్క్) నుంచి తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావుకు లేఖను పంపారు. ఈ లేఖలో ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోని యొగుటెర్రో ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు, శాంతియుత వాతావరణం నెలకొనేలా సంస్థలు, నూతన ఒరవడిలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించినట్లు కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి అభినందనలు అందుకోవడం పట్ల జాగృతి మహిళా కన్వీనర్ తస్నీరు శోభా రాణి, రమాదేవి, వెంకట్ తదితరు...





ఐక్యరాజ్యసమితి లేఖ, రాజారావు

సాక్షి 24|7
ఖమ్మం
శుక్రవారం 8-12-2017

న్యూస్‌బాక్స్

## కళా పరిషత్‌కు ఐక్యరాజ్య సమితి అభినందన

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళా పరిషత్‌ను అభినందిస్తూ ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరో లేఖ పంపారు. కళలు, కళాకారులు అనే భావన ప్రపంచ శాంతిలో వారి కృషి అనే అంశంతో ముందుకెళ్తున్న కళా పరిషత్‌ను, దాని వ్యవస్థాపకులు పగిడిపల్లి రాజారావును ఆయన అభినందిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు, శాంతియుత వాతావరణ నెలకొల్పే సంస్థలు, వ్యక్తులతో కలిసి నూతన ఒరవడితో ముందుకు వెళ్తామని తెలిపారు.

నమస్తే తెలంగాణ
ఖమ్మం
శుక్రవారం 8, డిసెంబర్ 2017 ... పేజీలు : 20

## కళాపరిషత్‌కు యూఎన్‌ఓ ప్రశంస

ఖమ్మం కల్చరల్, డిసెంబర్ 7 : తెలంగాణ కళా పరిషత్ సాంస్కృతిక సేవలను ప్రశంసిస్తూ ఐక్యరాజ్య సమితి (యూఎన్‌ఓ) కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు అభినందన పత్రాన్ని పంపించింది. అనతికాలంలోనే కళా పరిషత్ చేసిన సాంస్కృతిక, సాహితీ సేవలను యూఎన్‌ఓ సెక్రటరీ జనరల్ ఆంటోనియో తరఫున సంస్థ హెడ్‌క్వార్టర్స్ నుంచి రాజారావుకు లేఖ అందింది. కళా సేవలను అందివ్వడంతో పాటు పరిషత్ ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలను నెలకొల్పాలని, శాంతిదృక్పథాన్ని పెంపొందించాలని యుఎన్‌ఓ ప్రతినిధి సూచించారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ.. అంతర్జాతీయస్థాయిలో కళాపరిషత్ సేవలను గుర్తించడం అదృష్టమన్నారు. కళా రంగంతో పాటు పలు రంగాలలో రాష్ట్ర కీర్తిని విశ్వవ్యాప్తం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న సందర్భంగా రాజారావును పరిషత్ సభ్యులు పారుపల్లి సురేష్, ఐలయ్య, తస్నీరు శోభారాణి, వెంకట్, రవి, నాగరాజు, రమాదేవి తదితరులు అభినందించారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శుక్రవారం | 8 | డిసెంబర్ | 2017 పేజీలు : 12

## 'తెలంగాణ కళాపరిషత్'కు ఐక్యరాజ్య సమితి ప్రశంస



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : స్థాపించిన అనతి కాలంలోనే వినూత్న కార్యక్రమాల ద్వారా రాష్ట్ర స్థాయి కళాసంస్థగా ఖ్యాతినార్జించిన ఖమ్మంకు చెందిన తెలంగాణ కళాపరిషత్‌కు ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటిరియో తరఫున ఐరాస కేంద్ర కార్యాలయం న్యూయార్క్ వారు ప్రశంసించారు. ఈ మేరకు న్యూయార్క్ నుండి తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపకులు పగిడిపల్లి రాజారావుకు లేఖ అందింది. ఈ లేఖలో ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటిరియో ప్రపంచ దేశాల మధ్య సత్సంబ ంధాలు, శాంతియుత వాతావరణం నెలకొల్పే సంస్థలు, వ్యక్తులు నూతన ఒరవడితో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కళలు-కళాకారులు భావనతో ప్రపంచ శాంతిలో వారి కృషి అనే అంశంతో ముందుకు వెళ్తున్న కళాపరిషత్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ అంతర్జాతీయ సమాజం తమ సంస్థను గుర్తించటం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఈ స్ఫూర్తితో ముమ్ముందు మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఐక్యరాజ్య సమతి ప్రశంస పొందిన సందర్భంగా రాజారావును పలువురు కళారంగ ప్రముఖులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి
16 ఖమ్మం
మంగళవారం 8 ఆగస్టు 2017

## తెలంగాణ కళాపరిషత్‌కు 'ఆటా' అవార్డు


పగిడిపల్లి రాజారావు

సాంస్కృతికం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ప్రతీ ఏటా 'ఆటా' వారు ఇచ్చే అవార్డుకు సాంస్కృతిక విభాగంలో తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపకులు పగిడిపల్లి రాజారావును ఎంపిక చేసినట్టు 'ఆటా' సంస్థ అధ్యక్షుడు బి. శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ అవార్డును అక్టోబర్ 7న రాష్ట్రప్రముఖుల ఆధ్వర్యంలో అందజేస్తామని పేర్కొన్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల రాజారావు హర్షం వ్యక్తం చేశారు. రాజారావు ఎంపిక పట్ల పలువురు కళాకారులు హర్షం వ్యక్తంచేశారు.

సాక్షి 24|7
ఖమ్మం
మంగళవారం 8-8-2017

## రాజారావుకు 'ఆటా' అవార్డు



ఖమ్మంకల్చరల్: భద్రాచలం పుణ్యక్షేత్రంలో ప్రతి ఏడాది నిర్వహించే ఆటా అవార్డుకు సాంస్కృతిక విభాగంలో తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావును ఎంపిక చేసినట్లు ఆట సంస్థ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును అక్టోబర్ 7న రాష్ట్ర ప్రముఖుల ఆధ్వర్యంలో అందజేస్తారని పేర్కొన్నారు.

సాక్షి Tue, 08 August 2017
epaper.sakshi.com//c/21373758

నమస్తే తెలంగాణ
ఖమ్మం
మంగళవారం 8, ఆగస్టు 2017 ntnews.com ntkhammam.com పేజీలు : 20

## రాజారావుకు 'ఆటా' అవార్డు



ఖమ్మం కల్చరల్, ఆగస్టు 7: భద్రాచలంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆటా అవార్డులలో సాంస్కృతిక విభాగంలో తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావుకు ఎంపిక చేశారు. ఈమేరకు ఆటా సంస్థ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు రాజారావుకు ఎంపిక లేఖ పంపారు. అక్టోబర్‌లో భద్రాచలంలో నిర్వహించే వేడుకలో ఈఅవార్డును ప్రదానం చేయనున్నారు. ఈసందర్భంగా రాజారావు మాట్లాడుతూ కళా పరిషత్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న దసరా సంబరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, సాహితీ, సాంస్కృతిక వైభవానికి దసరా సంబురాలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఆటా అవార్డుకు ఎంపికైన రాజారావును కళా పరిషత్ జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్, ఐలయ్య, బాలు, రమణ, రాజు తదితరులు అభినందించారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
మంగళవారం | 8 | ఆగస్టు | 2017 పేజీలు : 12

## కళాపరిషత్ వ్యవస్థాపకుడికి 'ఆటా' అవార్డు



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : భద్రాచలం పుణ్యక్షేత్రంలో ప్రతి ఏటా నిర్వహించే 'అవార్డీస్ టీచర్స్ అసోసియేషన్ ' (ఆటా) అవార్డుకు సాంస్కృతిక విభాగంలో ఖమ్మం నగరానికి చెందిన తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావును ఎంపికచేసారు. ఈ మేరకు ఆటా సంస్థ అధ్యక్షులు బెక్కంటి శ్రీనివాసరావు నుండి రాజారావుకు సమాచారం అందింది. అక్టోబర్ 7న భద్రాచలంలో జరిగే కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును అందజేయనున్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావటం వల్ల ఈ ఏడాది తన సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'దసరా సంబురాలు' కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని చెప్పారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను మరింత పరిపుష్టం చేయడానికి త్వరలో ఖమ్మంలో పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయిలో 'తెలంగాణ దసరా సంబురాలు' కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆటా అవార్డుకు ఎంపికైన సందర్భంగా రాజారావును తెలంగాణ కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్లా రాకేష్, ఐలయ్య, బాలు, రమణ, రాజు తదితరులు అభినందించారు.

గురువారం, 10 ఆగస్టు 2017



ఆంధ్రప్రభ
ఖమ్మం
అసెంబ్లీ నియోజకవర్గం
ఖమ్మం, రఘునాధపాలెం

## రాజారావుకు 'ఆటా' అవార్డు


పగిడిపల్లి రాజారావు

ఖమ్మం కల్చరల్, ఆగస్టు9(కెఎన్ఎన్): తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు అమెరికా తెలుగు అసోషియేషన్ అవార్డుకు ఎంకియ్యారు. కళారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను రాజారావును ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆట అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ అవార్డును అక్టోబర్ 7 జరిగే వేడుకల్లో రాజారావుకు ప్రధానం చేయ్య నున్నట్లు శ్రీనివాసరావు తెలియజేశారు.

Thu, 10 August 2017
epaper.prabhanews.com//c/21374074

నమస్తే తెలంగాణ
ఖమ్మం
బుధవారం 16, ఆగస్టు 2017 ntnews.com ntkhammam.com పేజీలు : 20

## కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా రాజారావు



డైరెక్టర్‌గా నియామక పత్రాన్ని అందుకుంటున్న రాజారావు

ఖమ్మం కల్చరల్, ఆగస్టు 15: కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా వర్ధమాన దర్శకుడు, తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావు నియమింపబడ్డారు. ఈనెల 13న బెంగుళూరులో నిర్వహించిన ఇంటర్నేషనల్ యూనివర్సిటి ఆఫ్ హ్యూమానిటి, హెల్త్‌సైన్స్, యుఎస్ఏ పీస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాజారావుకు ఈ నియామక పత్రాన్ని అందజేశారు. కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్, యుఎస్ఏకు చెందిన రాయల్ అకాడమి, గ్లోబల్ పీస్ సంస్థలు 'దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచశాంతి' సదస్సులో ఆయన ఈ నియామక పత్రాన్ని డాక్టర్ సిద్దప్ప, డాక్టర్ ఆశిస్‌పాండె, నేహాల్‌మయార్, డాక్టర్ శ్రీనివాసచారిలు చేతుల మీదుగా అందుకున్నారు. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా గల ఈ సంస్థలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలలో శాంతి, దౌత్య సంబంధాల పెంపుకు కృషి చేస్తుండగా, ఈ అనుబంధ సంస్థకు రాజారావును డైరెక్టర్‌గా నియమించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలలో సంస్థ లక్ష్యాలను సాధించడంలో కృషి చేస్తానని తెలిపారు. అరుదైన పదవిని అందుకున్న రాజారావును కళా పరిషత్ సభ్యులు అభినందించారు.

సాక్షి 24|7
ఖమ్మం
బుధవారం 16-8-2017

## కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా రాజారావు



పగిడిపల్లి రాజారావు

ఖమ్మంకల్చరల్: బెంగళూరులో ఈ నెల 13న జరిగిన ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్ సైన్స్అండ్‌పీస్ వారి ఆధ్వర్యంలో జరిగిన దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి సదస్సులో నగరానికి చెందిన తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు పాల్గొన్న సంగతి విదితమే. కాగా, ఆయన్ను కల్చరల్ బుక్ ఆఫ్ ఇండి యా రికార్డ్స్, రాయల్ అకాడమీ యూ ఎస్ ఏ, గ్లోబల్ పీస్ సంస్థల తరఫున ప్రపంచ దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెరపేందుకు ఐక్య రాజ్య సమితికి అనుబంధంగా ఉన్న ఈ సంస్థకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తరఫున డైరెక్టర్‌గా నియమించారు.

సాక్షి Wed, 16 August 2017
epaper.sakshi.com//c/21

అనుదినం... జనస్వరం
ఖమ్మం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8 పేజీలు బుధవారం 16 ఆగస్టు 2017

## కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా పగిడిపల్లి



రాజారావుకు నియామకపత్రం అందజేస్తున్న దృశ్యం

**నవతెలంగాణ-రఘునాథపాలెం**

ఖమ్మంకు చెందిన తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్‌కు డైరెక్టర్‌గా మంగళవారం నియామక పత్రం అందుకున్నారు. ఈ నెల 13న బెంగుళూరులో ఇంటర్ నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్ సైన్స్ మరియు పీస్ (యూఎస్ఏ) వారి ఆధ్వర్యములో జరిగిన 'దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి' సదస్సులో రాజారావును సంస్థ కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్, రాయల్ అకాడమీ యూఎస్ఏ, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ డైరెక్టర్‌గా ప్రకటించారు. గ్లోబల్ పీస్ సంస్థల తరఫున ప్రపంచ దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెరవేర్చడానికి, శాంతిని నెలకొల్పడానికి, మన దేశ సంస్కృతీ సాంప్రదాయాలను ఇతర దేశాలలో విస్తృత పరచడానికి, ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న ఈ సంస్థకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల తరఫున డైరెక్టర్‌గా నియమించింది. నియామకపత్రాన్ని కేంద్ర నీతి ఆయోగ్ సలహాదారు డాక్టర్ సిద్దప్ప, యూనివర్శిటీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆశిస్‌పాండే, డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, అంబాసిడర్, ఇంటర్ నేషనల్ కమిషన్ ఫర్ డిప్లమాటిక్ రిలేషన్స్ యూఎస్ఏ, ఐక్యరాజ్యసమితి ప్రతినిధి నేహాల్ మయూర్ నియామక పత్రాన్ని రాజారావుకు అందచేశారు. సదస్సులో ప్రపంచశాంతికి సంస్కృతి సాంప్రదాయాలు ఎలా దోహద పడతాయో అనే అంశంపై రాజారావు మాట్లాడారు. దాదాపు 16 దేశాలలో విస్తృతమై ఉన్న సంస్థకు డైరెక్టర్‌గా తెలుగు రాష్ట్రాలకు సేవలందించడం చాలా ఆనందంగా ఉందన్నారు.

నవతెలంగాణ Wed, 16 August 2017
epaper.navatelangana.com//c/21371226

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16 ఖమ్మం
బుధవారం 16 ఆగస్టు 2017

## కల్చరల్ బుక్ ఆఫ్ ఇండియా రికార్డ్స్ డైరెక్టర్‌గా రాజారావు



అవార్డు అందుకుంటున్న రాజారావు

ఖమ్మం సాంస్కృతికం: ఖమ్మానికి చెందిన పగిడిపల్లి రాజారావు కల్చరల్ బుక్ ఆఫ్ఇండియా రికార్డ్స్, డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈనెల13న బెంగుళూరులో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్‌సైన్స్ పీస్ (యూఎస్‌ఏ) ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో రాజారావు ఈ నియామక పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా రాజారావును పలువురు అభినందించారు.

ఆంధ్రజ్యోతి
16 ఖమ్మం
శనివారం 12 ఆగస్టు 2017

## అంతర్జాతీయ సదస్సుకు రాజారావుకు ఆహ్వానం


రాజారావు

సాంస్కృతికం: 'దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి' అనే అంశంపై బెంగళూరులో ఈనెల 13న జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావాలని తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజరావుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్‌సైన్స్ అండ్ పీస్ అమెరికా నుంచి ఆహ్వానం అందింది. కళలు, కళాకారుల, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచశాంతికి ఏవిధంగా దోహదపడతాయో అనే అంశాలపై ఈ సదస్సులో మాట్లాడనున్నట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రజ్యోతి Sat, 12 August 2017
epaper.andhrajyothy.

ఖమ్మం వార్త
శనివారం, 12 ఆగస్టు 2017 16 పేజీలు

## అంతర్జాతీయ సదస్సు అతిథిగా రాజారావుకు ఆహ్వానం

ఖమ్మం కల్చరల్, ఆగస్టు11 ప్రభాతవార్త



ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమనిటి హెల్త్ సైన్స్ పిస్ అమెరికా ఆధ్వర్యంలో "దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి" అంశంపై బెంగుళూరులో ఈ నెల 13 న జరుగనున్న సదస్సుకు అతిధిగా పాల్గొని సందేశం ఇవ్వడానికి తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావును ఆహ్వానించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ సయ్యద్ సలీం, లెబనాన్ కేంద్ర ప్రణాళిక సంఘం సలహాదారు డాక్టర్ శివప్పలు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కళలు,కళాకారులు, సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ శాంతికి ఏవిధంగా దోహదపడతాయో అనే అంశంపై సదస్సులో ప్రసంగి ంచనున్నట్లు తెలిపారు. సదస్సులో పాల్గొంటున్న రాజారావును ఖమ్మంకు చెందిన పలువురు ప్రముఖులు అభినందించారు.

## అంతర్జాతీయ సదస్సుకు పగడిపల్లి

**రఘునాథపాలెం :** ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమనిటీ హెల్త్ సైన్స్ అండ్ పీస్ అమెరికా వారి ఆధ్వర్యంలో "దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచశాంతి" అనే అంశంపై బెంగుళూరులో ఈ నెల 13న జరుగనున్న సదస్సుకు ఖమ్మంకు చెందిన తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగడిపల్లి రాజారావు అతిథిగా పాల్గొని సందేశం అందించడానికి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథులుగా డాక్టర్ సయ్యద్ సలీమ్, లెబనాన్, కేంద్ర ప్రణాళిక సంఘం సలహాదారు డాక్టర్ హాజరౌతారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కళలు, కళాకారులు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచశాంతికి ఏ విధంగా దోహదపడ్తాయో తెలిపే అంశంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మంకు చెందిన పలువురు ప్రముఖులు రాజారావును అభినందించారు

నవతెలంగాణ Sat, 12 August 2017
epaper.navatelangana.com//c/21374349

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
ఆదివారం | 13 | ఆగస్టు | 2017 పేజీలు : 12

## నేడు జరిగే అంతర్జాతీయ సదస్సుకు రాజారావు

**మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ :** ఇంటర్నేషనల్ ఆఫ్ హ్యూమానిటి, హెల్త్ సైన్స్ అండ్ పీస్ అమెరికా వారి ఆధ్వర్యంలో బెంగుళూరులో ఆదివారం జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు ఖమ్మం నగరానికి చెందిన ఖమ్మం కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు ఆహ్వానం అందింది. 'దౌత్య సంబంధాల ద్వారా ప్రపంచ శాంతి' అనే అంశంపై జరిగే సదస్సులో ఆయన అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లెబనాన్ దేశానికి చెందిన డాక్టర్ సయ్యద్ సలీమ్, కేంద్ర ప్రణాళిక సంఘ సలహాదారు డాక్టర్ శివప్పలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ కళలు, కళా

సాక్షి 24/7
ఖమ్మం శనివారం 12-8-2017

## అంతర్జాతీయ సదస్సుకు రాజారావు

**ఖమ్మంకల్చరల్:** ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ హ్యూమానిటీ, హెల్త్‌సైన్స్ అండ్ పీస్ అమెరికా వారి ఆధ్వర్యంలో దౌత్య సంబంధాల ద్వారా 'ప్రపంచశాంతి' అనే అంశంపై బెంగళూరులో ఈ నెల 13న జరగనున్న సదస్సులో అతిథిగా హాజరై తన సందేశం ఇవ్వాలని కోరుతూ నగరానికి చెందిన తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు, డైరెక్టర్ పగిడిపల్లి రాజారావుకు ఆహ్వానం అందింది. కళలు, కళాకారులు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచశాంతికి ఏవిధంగా దోహదపడతాయనే అంశంపై తాను మాట్లాడనున్నామని రాజారావు శుక్రవారం విలేకరులకు తెలిపాడు.

సాక్షి Sat, 12 August 2017
epaper.sakshi.com//c/21374180

సాక్షి 24|7
ఖమ్మం శుక్రవారం 26-5-2017

## 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రం యూనిట్‌కు ఎమ్మెల్యే అభినందన



చిత్రం యూనిట్ సభ్యులను అభినందిస్తున్న పువ్వాడ

ఖమ్మంకల్చరల్: ది రైజ్ ఆఫ్ తెలంగాణ చిత్రం యూనిట్‌కు ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాలనే లక్ష్యంతో తెలుగు, ఇంగ్లిష్ భాషల్లో చిత్రాన్ని నిర్మించడం జిల్లాకే గర్వకారణమన్నారు. చిత్ర నిర్మాణంలో తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని ఎమ్మెల్యే చిత్రం యూనిట్‌కు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు, రాయల సతీష్, సాయి కృష్ణ, రాకేష్, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Fri, 26 May 2017
epaper.sakshi.com//c/19324780

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శుక్రవారం 26 మే 2017

## 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్ర యూనిట్‌కు ఎమ్మెల్యే అభినందనలు

ఖమ్మం సాంస్కృతికం: 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్ర యూనిట్‌ను గురు వారం నగర ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పాలనే గొప్ప లక్ష్యంతో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి ఈ చిత్రాన్ని నిర్మించడం జిల్లాకే గర్వకారణమన్నారు. చిత్ర నిర్మాణంలో తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. చిత్రదర్శకుడు పగిడిపల్లి రాజారావు ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారి ఆశీస్సులతో చిత్రాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో నటులు సతీష్, తల్లాడ సాయికృష్ణ, రాకేష్, నిర్మాత సూర్యం తదితరులు పాల్గొన్నారు.



చిత్రయూనిట్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే

నమస్తే తెలంగాణ శుక్రవారం 26, మే 2017
www.ntnews.com
నమస్తే ఖమ్మం

## ది రైజ్ ఆఫ్ తెలంగాణ చిత్రయూనిట్‌కు ఎమ్మెల్యే అజయ్‌కుమార్ అభినందన



చిత్ర యూనిట్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం కల్చరల్, మే 25: తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాలనే గొప్ప లక్ష్యంతో చిత్రీకరిస్తున్న ది రైజ్ ఆఫ్ తెలంగాణ చిత్రాన్ని తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిర్మించడం జిల్లాకే గర్వకారణమని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. గురువారం నగరంలోని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంప్ కార్యాలయం ఆయనను కలుసుకున్న చిత్రయూనిట్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్ర నిర్మాణంలో తనవంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయన్నారు. చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు రమణాచారి ఆశీస్సులతో ఈ చిత్రాన్ని ప్రారంభించామని, ఎమ్మెల్యే అజయ్‌కుమార్ అభినందించడం తమకెంతో సంతోషానిచ్చిందన్నారు. ఈ చిత్రానికి రచన సహకారం ప్రముఖ తెలంగాణ చారిత్రక పరిశోధకుడు కాపూరి శ్రీనివాస్ అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర నటులు రాయల సతీష్, తల్లాడ సాయికృష్ణ, కో డైరెక్టర్ రాకేష్, చిత్ర నిర్మాత సూర్యం తదితరులు పాల్గొన్నారు.

Fri, 26 May 2017
epaper.ntnews.com//c/19324858

ఖమ్మం వార్త
శుక్రవారం, 26 మే 2017 16 పేజీలు

## చిత్ర యూనిట్‌కు పువ్వాడ అభినందనలు

ఖమ్మం కల్చరల్,మే 25 (ప్రభాతవార్త):



"ది రైజ్ ఆఫ్ తెలంగాణ" చిత్ర యూనిట్‌కు ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్ తన క్యాంపు కార్యాలయం లో గురువారం అభినందనలు తెలిపారు. తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పాలనే గొప్ప లక్ష్యంతో తెలుగు ,ఇంగ్లీష్ భాషలలో ఈ చిత్రాన్ని నిర్మించడం ఖమ్మం జిల్లాకే గర్వకారణమన్నారు. చిత్ర నిర్మాణంలో తమ వంతు సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయని చిత్ర యూనిట్‌కు తెలిపారు. చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ రమణాచారి ఆశీస్సులతో ఈ చిత్రాన్ని ప్రారంభించామని, ఎమ్మెల్యే పువ్వాడ శుభాకాంక్షలు తమకెంతో నైతిక స్థైర్యాన్ని ఇచ్చాయని తెలిపారు. ఈ చిత్రానికి రచన సహకారం ప్రముఖ తెలంగాణ చారిత్రక పరిశోధకుడు కాపురి శ్రీనివాసు అందజేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర ముఖ్య నటులు రాయల సతీష్, తల్లాడ సాయికృష్ణ,కో డైరెక్టర్ రాకేష్,చిత్ర నిర్మాత పగిడిపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శుక్రవారం | 26 | మే | 2017 పేజీలు 12

## 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్ర యూనిట్‌కు అజయ్ అభినందన



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : ఖమ్మంకు చెందిన యువ దర్శకు డు పగిడిపల్లి రాజారావు స్వీయ దర్శకత్వంలో ఇటీవలే స్తంభాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి గుట్టపై ప్రారంభించబడిన 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రానికి సంబంధించి ఆ సినిమా యూనిట్‌ను ఖమ్మం శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన దర్శకుడు రాజారావు నుండి సినిమా కథ, షూటింగ్, బడ్జెట్‌కు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణే కాకుండా యావత్ ప్రపంచం మెప్పు పొందేలా సినిమా తీయాలన్న దర్శకుడు రాజారావు సంకల్పాన్ని ఆయన ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ చరిత్రను ప్రపంచానికి చెప్పాలన్న లక్ష్యంతో తెలుగు, ఇంగ్లీష్ భాషల్లో నిర్మిస్తున్న ఈ చిత్ర నిర్మాణం జిల్లాకే గర్వకారణమన్నారు. ఇదే పట్టుదలతో ముందుకు సాగాలని, ఈ సినిమా నిర్మాణంలో తన సహాయసహకారాలు అవసరమనుకుంటే అందించటానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వ రాష్ట్ర సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి ఆశీస్సులతో ఈ చిత్రాన్ని ప్రారంభించామని, ఎంఎల్‌ఏ పువ్వాడ అజయ్‌కుమార్ అభినందనలు తమకెంతో నైతిక స్థైర్యం ఇచ్చాయని అన్నారు. ఈ చిత్రానికి రచనా సహకారం ప్రముఖ తెలంగాణ చారిత్రక పరిశోధకులు కాపూరి శ్రీనివాసులు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర ముఖ్యనటులు రాయల సతీష్‌బాబు, తల్లాడ సాయికృష్ణ, కో డైరెక్టర్ రాకేష్, చిత్ర నిర్మాత సూర్యం తదితరులు పాల్గొన్నారు.

Fri, 26 May 2017
epaper.manatelangana.news//c/19325305

సాక్షి 24|7
ఖమ్మం
సోమవారం 22-5-2017

## 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' షూటింగ్ ప్రారంభం




ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బేనర్‌పై నిర్మిస్తున్న 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రం షూటింగ్ స్థానిక నరసింహాస్వామి దేవాలయం గుట్టపై ఆదివారం మొదలైంది. ముహూర్తపు షాట్‌కు చిత్ర నిర్మాత సూర్యం క్లాప్ కొట్టగా, కళాపరిషత్ సలహాదారు ఐలయ్య కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి దాదాపు 100మంది ప్రముఖ కళాకారులు, ముఖ్య తారా గణం షూటింగ్‌లో పాల్గొన్నారు. చిత్ర నటులు రాయల సతీష్, తల్లాడ సాయికృష్ణ, సాయిప్రియ, ప్రమీల మీద ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో మూడు ముఖ్యమైన తరాలను చిత్రంలో చూపించబోతున్నామని, ఇంకా ఈ చిత్రంలో ప్రముఖ సినీ నటులు పాల్గొంటారని వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో నటులు లాల్ జాన్‌పాషా, కొంపల్లి బాబు, స్పందన, నిరంజన్, మొగిలి, ఆంజనేయులు, మిమిక్రీ శ్రీనివాస్, శోభన్, వెంకన్న, జానీతో పాటు సినిమాటోగ్రాఫర్ శివ, కోడైరెక్టర్ రాకేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12
ఖమ్మం
సోమవారం 22 మే 2017



## 'ది రైజ్‌ఆఫ్ తెలంగాణ' సినిమా షూటింగ్ ప్రారంభం

ఖమ్మంసాంస్కృతికం

తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మల్‌ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నది రైజ్‌ఆఫ్ తెలంగాణ చిత్రం ముహూర్తపు షాట్‌ను ఖమ్మంలోని నర్సింహాస్వామి గుట్టపై ఆదివారం చిత్రీకరించారు. ముహూర్తపు షాట్‌ను చిత్ర నిర్మాత సూర్యం క్లాప్‌కొట్టారు. చిత్ర నటీ నటులు తల్లాడ సాయికృష్ణ, సతీష్, సాయిప్రియ, ప్రమీల[illegible] శాలను చిత్రీక[illegible] ర్భంగా చిత్రద[illegible] రాజారావు మ[illegible] గాణ చరిత్రలో[illegible] నిర్మిస్తున్నాము[illegible]



ఖమ్మం
వార్త
మంగళవారం, 23 మే 2017
16 పేజీలు



## ఖమ్మంలో సినిమా షూటింగ్ సందడి



ఖమ్మం కల్చరల్,మే 22 ప్రభాతవార్త:

తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న " ది రైజ్ ఆఫ్ తెలంగాణ" చిత్రం షూటింగ్ స్తంభాద్రి లక్ష్మి నర్సింహాస్వామి గుట్టపై ప్రారంభించారు. ముహూర్తం షాట్‌ను చిత్ర నిర్మాత సూర్యం క్లాప్ కొట్టగా,కళాపరిషత్ సలహాదారు పంజాల ఐలయ్య కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు 100మంది కళాకారులు ముఖ్య తారాగణం షూటింగ్ లో పాల్గొన్నారు. చిత్ర నటులు రాయల సతీష్,తల్లాడ సాయిక్రిష్ణ,సాయిప్రియ,ప్రమీల,స్పందనలతో ముఖ్య సన్నివేశాలు ముచ్చటించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలోని 3ముఖ్యమైన తరాలను సృష్టిస్తూ అద్భుతమైనటు వంటి చిత్రంగా రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటీనటులు లాల్‌జాన్‌పాష,కాంపెల్లి బాబు, నీరంజన్,మొగిలి,ఆంజనేయులు,మిమిక్రీ శ్రీనివాస్,శోభన్,వెంకన్న,జానీతో పాటు సినిమాటోగ్రాఫర్ భూక్య శివ,కో డైరెక్టర్ రాకేష్ నల్లా,చిత్ర మేనేజర్ అనూప్,చిత్ర నిర్మాత,దర్శకుడు రాజారావు లు పాల్గొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 22 | మే | 2017
పేజీలు : 12

## 'ది రైస్ ఆఫ్ తెలంగాణ' షురూ



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో అమ్మర్ ఆర్ట్స్ బ్యానర్‌పై ఖమ్మం నగరానికి చెందిన దర్శకుడు పగిడిపల్లి రాజారావు దర్శకత్వంలో రూపొందిస్తున్న 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' సినిమా షూటింగ్‌ను ఆదివారం ఉదయం ఖమ్మంలోని స్తంభాద్రి శ్రీలక్ష్మీ నరసింహాస్వామి వారి గుట్టపై ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరో హీరోయిన్లు రాయల సతీష్‌బాబు, తల్లాడ సాయికృష్ణ, సాయిప్రియ, ప్రమీలలపై చిత్రీకరించిన మూహూర్తపు షాట్‌కు చిత్ర నిర్మాత సూర్యం క్లాప్ కొట్టగా, తెలంగాణ కళా పరిషత్ సలహాదారు పంజాల ఐలయ్య కెమెరా స్విచ్ ఆన్ చేసారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి దాదాపు వందమంది కళాకారులు, ముఖ్యతారాగణం హాజరయ్యారు. ఈ సందర్భంగా దర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ... తెలంగాణ చరిత్రలోని మూడు ముఖ్యమైన తరాలను స్పృశిస్తూ అద్భుతమైన కథాకథనంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణా గొప్పదనాన్ని సరికొత్త కోణంలో ఈ చిత్రం ద్వారా ఆవిష్కరిస్తున్నట్లు చెప్పారు. తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు సీనియర్ కళాకారులతో పాటు స్థానిక కళాకారులు కూడా ఈ చిత్రంలో నటిస్తున్నారని చెప్పారు. మరో 15 రోజుల తరువాత ప్రారంభమయ్యే షెడ్యూల్‌లోనే సినిమా మొత్తం పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రముఖ సినీనటులు ఆదిత్య ఓం, సుమన్, భానుచందర్‌లు హైదరాబాద్ షెడ్యూల్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నటీనటులు షేక్ లాల్‌జాన్‌పాషా, కొంపల్లి బాబు, స్పందన, నిరంజన్, మొగిలి వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మిమిక్రీ శ్రీనివాస్, శోభన్ బాబు, వెంకన్న, జాని, సినిమాటోగ్రాఫర్ భూక్యా శివ, కో డైరెక్టర్ రాకేష్, మేనేజర్ అనూప్, దర్శకనిర్మాతలు రాజారావు, సూర్యం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే
ఖమ్మం
నమస్తే తెలంగాణ
సోమవారం
22, మే 2017
పేజీలు : 20
www.ntnews.com

## ఖమ్మంలో ది రైజ్ ఆఫ్ తెలంగాణ సినిమా షూటింగ్ చిత్రీకరణ

మయూరిసెంటర్, మే 21 : తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ది రైజ్ ఆఫ్ తెలంగాణ సినిమా షూటింగ్‌ను ఆదివారం జిల్లా కేంద్రంలోని నర్సింహా స్వామి దేవాలయ ఆవరణలో షూటింగ్ చిత్రీకరణ ప్రారంభం జరిగింది. ఈ సందర్భంగా సినీదర్శకుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ... ఐదుగురు హీరోలు కలిగిన ఈ సినిమాలో తెలంగాణ ఔన్నత్యం, తెలంగాణ ఖ్యాతిని ఇనుమడింపచేసే అంశాలను ప్రధాన ఇతివృత్తంగా తీసుకుని తెలుగు, ఆంగ్లభాషల్లో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ముహూర్తపు షాట్‌ను చిత్ర నిర్మాత సూర్యం క్లాప్ కొట్టి ప్రారంభించగా కళాపరిషత్ సలహాదారుడు ఐలయ్య కెమెరా స్విచ్ ఆన్ చేశారు. బంగారు తెలంగాణ సాధన దిశగా తమ చిత్రం ఉంటుందని, ఈ నేపథ్యంలో సినిమా కీలకాంశాల్లో భాగంగా జూన్ 2వ తేదీ అనంతరం సీఎం కేసీఆర్‌ను కలిసి సినిమా ప్రాముఖ్యతను, తీయబోయే అంశాలను వివరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ చిత్రంలో నటీనటులు రాయల సతీష్, తల్లాడ సాయిక్రిష్ణ, సాయిప్రియ, ప్రమీలపై ముఖ్య సందేశాలను చిత్రీకరించగా ఈ కార్యక్రమంలో చిత్ర ప్రతినాయకుడి పాత్రలో షేక్ లాల్‌జాన్‌పాషా, నటుడు బాబు, స్పందన, నిరంజన్, మొగిలి, ఆంజనేయులు, మిమిక్రీ శ్రీనివాస్, శోభన్, వెంకన్న, జానిపాషాలతో, సినిమాటోగ్రాఫర్ శివ, కో డైరెక్టర్ రాకేష్, అనూప్ పాల్గొన్నారు.



చిత్రం షూటింగ్ సన్నివేశంలో భాగంగా చిత్ర యూనిట్‌తో దర్శకుడు పగిడిపల్లి రాజారావు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నాట్య విజ్ఞాన్ అవార్డు గ్రహీత డాక్టర్ రాధామోహన్

## వేడుకగా ఉగాది పురస్కారాలు

100 మందికి అవార్డుల ప్రదానం • ఆటపాటలతో అలరించిన కళాకారులు

ఉగాది పురస్కారాల వేడుక ఆద్యంతం అలరించింది. రాష్ట్రవ్యాప్తంగా 100 మంది కళాకారులకు తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు ఉగాది పురస్కారాలు-2017 అందజేశారు. ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి వెయ్యి మంది కళాకారులు హాజరై ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నాట్య విజ్ఞాన్ అవార్డు గ్రహీత డాక్టర్ రాధా మోహన్, ఎమ్మెల్యే అజయ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. -ఖమ్మంకల్చరల్

9 లో

సాక్షి 24|7

ఖమ్మం

సోమవారం 20-3-2017

సాక్షి సోమవారం | మార్చి | 20 | 2017

స్థానికం 9



# అట్టహాసంగా ఉగాది పురస్కారాలు



పద్యాల నర్సయ్యకు ఉగాది పురస్కారం అందజేస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ, ఏఎంసీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ

- వెయ్యి మంది కళాకారులు...యాభైకి పైగా కళారూపాలు
- 100 మందికి ఉగాది పురస్కారాలు
- తెలంగాణ యాసను బతికించుకుందాం...!
- ఉగాది పురస్కారాల్లో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్



సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తున్న కళాభిమానులు





కోలాటం కళాకారులతో డాక్టర్ రాధా మోహన్

ఖమ్మంకల్చరల్:

ఉగాది పురస్కారాల వేడుక ఆద్యంతం ఆకట్టుకుంది. ఖమ్మం గాంధీచౌక్‌లోని వర్తక సంఘం భవనంలో ఆదివారం ఈ కార్యక్రమం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 100 కళాకారులకు తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు ఉగాది పురస్కారాలు-2017 కళాకారులకు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ రంగాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రముఖ కళాకారులు తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. నాట్య అనన్య భరతనాట్యం అబ్బురపరిచింది. నంది అవార్డు గ్రహీత మాడుగు వసంతరావు బృందంచే కేసీఆర్ జీవిత చరిత్ర కళ్లకు కట్టింది. కొంపెల్లి బాలు ఆధ్వర్యంలో ధూంధాం, రామారావుచే శ్రీ కృష్ణ రాయబారం నాటిక ప్రేక్షకులను రెప్పవేయనివ్వలేదు. పద్యాల నర్సయ్య బృందం పల్లె సుద్దులు ఉత్సాహపరిచింది. ఆ తరువాత పేరిణి శివ తాండవం, నాట్య విజ్ఞాన డాక్టర్ రాధమోహన్‌చే ప్రదర్శన సభికుల కరతాళధ్వనులతో మార్మోగింది. రాష్ట్రస్థాయి సారధి సభ్యులచే జానపద నృత్యాలు, కోలాటం, బతుకమ్మ, పద్యాలు-పాటలు, నంద్యాల నాగేశ్వర్‌రావుచే పిట్టల దొర నాటిక, గణవరపు లక్ష్మీనారాయణచే కోయదొర నాటిక ఇలా సుమారు 50కి పైగా కళారూపాలు వీక్షకులను అలరించాయి. వ్యాఖ్యాతలుగా ఆల్‌ఇండియా రేడియో యాంకర్ విజయలక్ష్మి, స్థానిక కళాకారిణి సీమాలు వ్యవహరించారు. అంతకుముందు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ యాస, భాషను బతికించుకోవడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలంగాణ వచ్చినప్పటికి భాషను కాపాడుకోవడంలో విఫలమవుతున్నామని దీన్ని ముందుగా కాపాడాల్సిన బాధ్యత కళాకారులే తీసుకోవాలని అప్పుడే మిగతా వారిలో చైతన్యం వస్తుందన్నారు. సినిమాల్లో హాస్యానికే పరిమితమైన తెలంగాణ యాసను ప్రధానమైన భాషగా గుర్తించేందుకు ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని చెప్పారు.

తెలంగాణ కళాపరిషత్ పేరుతో కళలను బతికించుకోవడం కోసం ఇటువంటి కార్యక్రమాలను చేపడుతున్న పగిడిపల్లి రాజారావును, అతని బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వీరికి తమవంతు సహాయ సహకారాలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతిని, చరిత్రను ప్రతిబింబించేందుకు ఇటువంటి వేడుకలు ఉపయోగపడతాయన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ.. కళాకారుల ప్రాముఖ్యత వెలకట్టలేనిదన్నారు.

తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు మాట్లాడుతూ.. అంతరించిపోతున్న కళలను వెలికి తేవడానికి, కళాకారులకు అండగా ఉండేందుకు తాము కళాపరిషత్ ద్వారా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ ఉగాది పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకున్న వివిధ జిల్లాలకు చెందిన సుమారు వంద మంది కళాకారులకు ఎమ్మెల్యే పువ్వాడ అజయ్, ఆర్జేసీ కృష్ణ పలువురు అతిథులచే శాలువాతో సత్కరించి మెమెంటో, సర్టిఫికెట్‌ను అందజేశారు. తొలుత ముఖ్యఅతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు కమర్తపు మురళి, నాట్య విజ్ఞాన్ అవార్డు గ్రహీత డాక్టర్ రాధా మోహన్ (బొంబే) చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు శ్రీనివాస్, కురవె[illegible] ప్రవీణ్‌కుమార్, ప్రోగ్రాం కోకన్వీనర్ రాకేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలు, ఉపాధ్యక్షుడు పగిడిపల్లి రవి, సామాజిక వేత్త అన్నం శ్రీనివాసరావు, ఎర్రుపాలెం మండలం మామూనుర సర్పంచ్, కళాకారుడు రమణారెడ్డి, సూర్యం, రమణరాజు తదితరులు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ సోమవారం

20 మార్చి 2017 | పేజీలు 20

గరిష్ఠం 38 0c

కనిష్ఠం 23 0c



నమస్తే ఖమ్మం

# కళా పరిషత్ సేవలు విశ్వవ్యాప్తం కావాలి..

**ఉట్టి పడిన తెలంగాణ కళా వైభవం..**

**ఘనంగా 100 మంది**

**కళాకారులకు ఉగాది పురస్కారాలు..**

**తెలంగాణ కళా వైభవానికి**

**ప్రతీకగా అందజేత..**



అన్నంను సత్కరిస్తున్న ఎమ్మెల్యే అజయ్, ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ తదితరులు

ఖమ్మం కల్చరల్, మార్చి19 : అపురూప, అరుదైన కళా ప్రతిభకు ఉగాది పురస్కారాల వేడుక వేదికైంది..పలు రంగాలకు చెందిన 100 మంది సాహితీ, సాంస్కృతిక, కళా రంగాలకు చెందిన లబ్ధప్రతిష్టులకు తెలంగాణ కళా పరిషత్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉగాది పురస్కారాలను అందజేసింది. నగరంలోని వర్తక సంఘం భవనంలో తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు ఆధ్వర్యంలో ఈవేడుకను ఆనందోత్సాహాల నడుమ జరిపారు. జానపదం, శాస్త్రీయం, ఆధునిక నృత్యాలు, సాహితీ రచనలు, కథలు, నాటికలు, ప్రాచీన కళలు, మిమిక్రీ, కోలాటం తదితర రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు పురస్కారాలు అందజేసి, మెమెంటో, శాలువా, ప్రశంసాపత్రాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన వందలాది మంది కళాకారులు తమ కళా రూపాలను ప్రదర్శించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ కళా పరిషత్ చేస్తున్న సేవలను ప్రశంసించారు. అనతికాలంలోనే కళా రంగానికి విశిష్ట సేవలందిస్తూ, జిల్లా సాహితీ, కళా రంగానికి వెన్నెముకగా నిలుస్తున్న కళా పరిషత్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. గతంలో సినిమాలు, నాటికల్లో తెలంగాణ యాసను ఎగతాళి చేసే పాత్రలలో పెట్టేవారని, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయాసే తెలంగాణ ప్రజలకు జీవనాడిగా మారడం ప్రభుత్వ ప్రోత్సాహమే నన్నారు. అంతరించి పోతున్న కళలను వెలికితీయడంలో కృషి చేస్తున్న కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావును ఆయన అభినందించారు. తొలిసారిగా ఉగాది పురస్కారాలను అందజేసిన ఘనత కళా పరిషత్‌కే దక్కుతుందన్నారు. ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కళలు, కళా రంగానికి ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారని, సాంస్కృతిక సారధి శాఖ సాంస్కృతిక పునరుజ్జీవనానికి తోడ్పడుతుందన్నారు. కవులు, రచయితలు, కళాకారులకు ఈ అవార్డులు అందజేయడం నూతన సంవత్సర కానుకలన్నారు. ముంబై నుంచి వచ్చిన నాట్య విజ్ఞాన్ డాక్టర్ రాధామోహన్ మాట్లాడుతూ కళలన్నా, కళాకారులన్నా తనకు ఎనలేని అభిమానమని, ప్రధానంగా తెలంగాణ ప్రాచీన కళలంటే తాను అమితంగా ఇష్టపడతానని అన్నారు. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ ఆర్‌జేసీ కృష్ణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, పద్మశ్రీ వనజీవి రామయ్యల చేతుల మీదుగా వంద మంది ప్రతిభావంతులకు ఉగాది పురస్కారాలు అందజేసి, సత్కారం చేశారు. సభకు కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు అధ్యక్షత వహించగా, కో కన్వీనర్ రాకేష్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ బాలు, పరిషత్ ఉపాధ్యక్షుడు పగిడిపల్లి రవి, సామాజిక వేత్త డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, ఏలూరి శ్రీనివాసరావు, సునీత, సుజాత, సూర్యం, నరేందర్, విజయలక్ష్మి, సీమా, రంజిత్, యాకేష్, రమణరాజు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

చిన్నారులు సాయి స్నేహిత, అనన్య, మహీనల నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కళాకారుడు శ్రీనివాసరావు దుర్యోధనుడి ఏకపాత్ర ఆనాటి మయసభలోకి తీసుకెళ్లింది.. మిమిక్రీ సురేష్ ప్రదర్శించిన ధ్వన్యనుకరణ కడుపుబ్బ నవ్వించింది. ఇంద్రజాలికుడు మార్త రవి మాయాజాలం ప్రేక్షకులను కనికట్టు చేసింది. కళాకారుడు నాగభూషణం గానం చేసిన ఫ్లూట్ వీనుల విందు చేసింది. తల్లాడ నాగరాజు బృందం కోలాటం, డప్పు వాయిద్యాలు హుషారెత్తించాయి.

ఈనాడు
ఖమ్మం

## ఉగాది పురస్కారాల ప్రదానం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉగాది పురస్కారాలను ఆదివారం నగరంలోని వర్తకసంఘం భవనంలో పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 150 మంది కళాకారులు, ఇతర రంగాలలో నిష్ణాతులైన వారికి ఉగాది పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. వీరిలో 30 మంది జిల్లావారు ఉండటం సంతోషకరమన్నారు. మిమిక్రీ కళాకారుడు సురేశ్, మెజీషియన్ మార్త రవి, నాగభూషణం (ఫ్లూట్), తల్లాడ నాగరాజు (కోలాటం), డప్పు వాయిద్యాలు కార్యక్రమంలో ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో నాట్య విజ్ఞాన్ రాధామోహన్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి. కృష్ణ, కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు, సమన్వయకర్త బాలు, పి. రవి, సామాజిక సేవకుడు అన్నం శ్రీనివాసరావు, సూర్యం, నరేందర్, విజయలక్ష్మీ, రంజిత్ రమణ రాజు, కార్పొరేటర్ మురళి తదితరులు పాల్గొన్నారు.





ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 ఖమ్మం
సోమవారం 20 మార్చి 2017



## తెలంగాణ యాస సినిమాలకే పరిమితం కావొద్దు

**ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ ● కళాకారులకు ఉగాది పురస్కారాల అందచేత ● ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు**

**ఖమ్మంసాంస్కృతికం:** తెలంగాణ యాస భాషను కాపాడుకోవాలని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం వర్తకసంఘం భవన్‌లో తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ యాస సినిమాలకే పరిమితం కావద్దన్నారు. కళాకారుల శ్రేయస్సుకోసం ప్రభుత్వం ఎల్లప్పుడు కృషి చేస్తుందన్నారు. ఉగాదిపండుగను పదిరోజుల ముందే కళాకారులకు ఉగాది పురస్కారాలు అందిండచం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కేంద్ర పభుత్వం పద్మశ్రీ ప్రకటించిన దరిపల్లి రామయ్య కళాకారుల ప్రాముఖ్యతను వివరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.కృష్ణ, కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడారు. నాట్య విజ్ఞాన డాక్టర్‌రాధామోహన్, టీఆర్ఎస్‌నేత కమర్తపు మురళి, కళాపరిషత్ నిర్వాహకులురాకేష్, బాలు, పగిడిపల్లిరవి, రంజిత తదితరులు పాల్గొన్నారు.



కళాకారుడిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే అజయ్, తదితరులు

ఆంధ్రప్రభ
Estd. 1938
Journalism first!
ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 20 మార్చి 2017

# వేడుకగా ఉగాది పురస్కారాల ప్రధానం

- 31 జిల్లాలకు చెందిన కళాకారుల ప్రధానం
- ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే అజయ్‌కుమార్, రాజారావు
- 150 మంది కళాకారులకు సన్మానం



జ్యోతి ప్రజ్వలన దృశ్యం

**ఖమ్మం కల్చరల్, మార్చి18(ఐఎన్ఎన్):** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో తొలిసారిగా కళాకారులకు ఉగాది పురస్కారాల ప్రధానం ఆదివారం వేడుకగా జరిగింది. ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు రాజారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం స్థానిక వర్తక సంఘం భవనంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణకు చెందిన కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించారన్నారు. వారి ఆట పాటలతో చైతన్యం పొందిన ప్రజలు తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ సారథి పేరుతో కళాకారులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కిందన్నారు. సమాజంలో జరిగే ప్రతిఅంశంపై కళాకారులు స్పందిస్తూ ప్రజలను ఎప్పటికప్పుడు జాగృతం చేస్తున్నారని తెలియజేశారు. ప్రపంచంలోనే తెలంగాణ కళారూపాలకు ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. బతుకమ్మ, బోనాలు, తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో మన కళాకారుల ఆట పాట అందరినీ హుషారెత్తించిందని తెలిపారు. జాతీయ కల్చరల్ క్రియేటివ్ బాధ్యులు మోహన్, కళాశాల బాధ్యులు కాంపెల్లి బాలు, కో-ఆర్డినేటర్ ఎస్.రాకేష్, అన్నం శ్రీనివాస్, కూతురు కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు తెలంగాణ సారథి సీనియర్



నృత్యం చేస్తున్న దృశ్యం



ఉగాది పురస్కారం అందజేస్తున్న దృశ్యం

కళాకారుడు పమ్మి అర్జున్‌రావు తో పాటు 30 మంది సారథి కళాకారులు పాల్గొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని 31 మంది కళాకారులకు ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాకారులకు ప్రశంసపత్రం, జ్ఞాపిక, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఖమ్మం నగరానికి చెందిన దేవిప్రియ, హిందూజైస్‌లను ప్రత్యేకంగా సన్మానించారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 20 | మార్చి | 2017 పేజీలు : 12

# కళాకారులకు అండగా ఉంటాం

## ఎంఎల్ఎ అజయ్ కుమార్

**మన తెలంగాణ / ఖమ్మం కల్చరల్ :** తెలంగాణా రాష్ట్రం ఏర్పడ్డాక కళలకు, కళాకారులకు ప్రాధాన్యత పెరిగిందని, ఈ క్రమంలో కళాకారులు చేసే అన్ని కార్యక్రమాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఖమ్మం శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఉదయం ఖమ్మంలోని వర్తకసంఘ భవనంలో తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం కళాకారుల గుమ్మమని, తెలుగు రాష్ట్రాల్లోని కళాకారులతో పోటీపడే ప్రతిభ ఇక్కడి కళాకారుల సొంతమని చెప్పారు. తెలంగాణా కళాపరిషత్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా వందమంది కళాకారులను ఆహ్వానించి వారికి ఉగాది పురస్కారాలిచ్చి గౌరవించటం చక్కటి సాంప్రదాయమని, ఇక ముందు కూడా ఇదే ఆనవాయితీని కొనసాగించాలని అన్నారు. ఖమ్మం నగరానికి పది రోజుల ముందుగానే ఈ విధంగా ఉగాది పండుగ వచ్చిందని అన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు



మాట్లాడుతూ తమ సంస్థ ఎంతో సాహసోపేతంగా ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని చేపట్టిందని, అంతరించి పోతున్న కళలను వెలికితీసి, వారికి అండగా ఉండి ప్రోత్సహించేందుకు తెలంగాణా కళాపరిషత్ కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా వందమంది కళాకారులకు ఉగాది పురస్కారాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నగర అధ్యక్షులు కమర్తపు మురళి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధానకార్యదర్శి గొడవర్తి శ్రీనివాసరావు, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు ఆర్‌జెసి కృష్ణ, పద్మశ్రీ దరిపల్లిరామయ్య, సంస్థ కో కన్వీనర్ రాకేష్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బాలు, ఉపాధ్యక్షులు పగిడిపల్లి రవి, సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావు, సూర్యం, నరేందర్, విజయలక్ష్మి, సీమా, రంజిత్, యాకేష్, రమణ, రాజులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

ఖమ్మం వార్త

సోమవారం 20, మార్చి 2017 16పేజీలు



# ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చేవి కళారూపాలు





జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం..ప్రసంగిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్..

**ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్**

ఖమ్మంకల్చరల్,మార్చి19 ప్రభాతవార్త:

ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చేవి కళారూపాలేనని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని వర్తకసంఘం భవనంలో జరిగిన ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమాన్ని ఉవ్వెత్తున సాధించిన ఘనత కళకారులదేనని ఆయన అన్నారు. సమాఖ్య రాష్ట్రంలో భాష,యాస, సాంస్కృతిపై చిన్న చూపు చూడబడిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాష, సాంస్కృతికి పెద్దపీఠం వేశారని ఆయన తెలిపారు. సమైక్యాంధ్ర పాలనలో మన భాషను హేళన చేసే విధంగా విలన్ పాత్రలో చూపించే వారేనని ఆయన అన్నారు. స్వరాష్ట్రంలో మన భాష,యాస,సాంస్కృతి గర్వపడేలా ముఖ్యమంత్రి కెసిఆర్ కళాకారులను గుర్తించి కళలను పోషిస్తున్నరన్నారు. తెలంగాణ కళా పరిషత్ తొలిసారిగా ఉగాది పురస్కారాల పేరుతో 100మంది కళాకారులను ఒక వేదికపై సత్కరించడం అధ్భుతమన్నారు. తెలంగాణ కళాపరిషత్ కళాకారులను ప్రోత్సహించేందు కోసం మరెన్నో సేవలు చేసేందుకు ముందుండాలని వారికి మా సహకారం ఉంటుందన్నారు. కళాకారులను ఒక వేదికపై తీసుకొచ్చి అవార్డులు ప్రదానం చేయడాన్ని ఆయన అభినందించారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్‌జెసి క్రిష్ణ మాట్లాడుతూ కళాకారులు తెలంగాణ ఏర్పాటుకు ప్రధాన భూమిక వహించారని కళాకారులను తెలంగాణ ప్రభుత్వం మరచిపోకుండా తగిన ఉపాధి కల్పించిందన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని రగిలించి విరివిగా మొక్కలు నాటేందుకు కృషి చేయాలన్నారు. ఆల్ ఇండియా కల్చరల్ కన్వీనర్ రాధమోహన్ మాట్లాడుతూ ఎదుటి వారికి సేవలు చేసి మానవత్వం చాటుకోవాలని ఆమె కోరారు. చెప్పిన మాటను చెప్పినట్లు గా ఆచారించడం మానవత్వమని ఆమె అన్నారు. మానవత్వమే మాధవసేవ అని, నిరాశ్రయులను చేరదీసి ఆశ్రయాలని కల్పించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ నగర అధ్యక్షులు కమర్తపు మురళి,తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు,కో-కన్వీనర్ రాకేష్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ బాలు, కళాపరిషత్ ఉపాధ్యక్షులు పగిడిపల్లి రవి,సామాజిక వేత్త అన్నం శ్రీనివాసరావు,సూర్యం,నరేందర్,విజయలక్ష్మి,సీవ న్,యాకేష్,రమణరాజులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉగాది పురస్కారాలు

ఖమ్మంకల్చరల్,మార్చి19 ప్రభాతవార్త:

ఉగాది పర్వదినాన్ని పురస్కారించుకోని తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 100మంది కళాకారులను తెలంగాణ ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వివిధ రంగాలలో సేవలందించిన కళాకారులు,కవులు,రచయితలు, ఆర్టీస్టులు, శాస్త్రీయ జానపద కళాకారులు, మానవతవాదులు, సామాజిక సేవలందించే మేధావులను 100మందిని దుశాలువ,మెమోంటో, ప్రశంస పత్రాలతో సత్కరించారు. ప్రముఖ రచయిత పంజాల ఐలయ్య,మానవత వాది సంఘ సేవకులు అన్నం శ్రీనివాసరావు,సిని గేయ రచయిత కువ్వారపు నాగరాజు,గిద్దె రామనర్సయ్య,కొమాకుల సీతారాములు,కొమిరె వెంకన్న,సునంద,లెనిన్ శ్రీనివాస్,మనోరమ, తదితరులను సత్కరించారు.





అన్నం శ్రీనివాసరావును ఇతర,కళాకారులను సత్కారించిన దృశ్యం..

# అలరించిన కళారూపాలు

ఖమ్మంకల్చరల్,మార్చి19 ప్రభాతవార్త:

తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల సందర్భంగా





500మంది కళాకారులు ప్రదర్శించిన వివిధ కళారూపాలు ప్రేక్షకులను అలరింపజేశాయి. ఈ ఉగాది పురస్కారాల వేడుకలలో తెలంగాణ కళా రూపాలు, జానపద పాటలు-నృత్యాలు,కెసిఆర్ జీవితచరిత్ర బుర్రకథ రూపంలో, మిమిక్రీలను ప్రదర్శింపజేశారు. చిన్నారి సాయి స్నేహిత, అనన్య, మహీనల నృత్యాలు వీక్షకులనుమంత్ర ముగ్ధులను చేశాయి, దుర్యోదనుడి ఏకపాత్ర, మెజిషియన్ మార్త రవి ప్రదర్శన,నాగభూషణం ఫ్లూట్, నాగరాజుఆధ్వర్యంలో కోలాటం,డప్పువాయిద్యాలు ప్రదర్శించారు.

# ఉగాది పురస్కారం అందుకున్న ఇటికాల

కార్పొరేషన్, మార్చి 19 ప్రభాతవార్త

ఖమ్మం నగరానికి ప్రముఖ వాస్తు శిల్పి, ఇంజనీరింగ్ నిపుణులు, ఖమ్మం కార్పొరేషన్‌లో టిపిబిఓగా పనిచేస్తున్న ఇటికాల భాస్కర్ వాస్తు కళలో 3 భాషల్లో 10 పుస్తకాలు రచించి, నిర్మాణ రంగానికి చేస్తున్న సేవలను గుర్తింపుగా ఉగాది పురస్కారం లభించిందని నిర్వాహకులు తెలిపారు. స్థానిక వర్తక సంఘం భవనంలో తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం



ఉగాది పురస్కారం అందుకుంటున్న ఇటికాల భాస్కర్

వార్త Mon, 20 March 2017
epaper.vaartha.com//c/17651372

ఆంధ్రభూమి

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 20, మార్చి 2017 పేజీలు: 8





# కళాకారులకు ప్రభుత్వం భరోసా : పువ్వాడ

ఖమ్మం (గాంధీచౌక్), మార్చి 19: కళాకారులకు ప్రభుత్వం భరోసా ఇస్తుందని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక వర్తక సంఘం భవనంలో తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాకారులను తమ ప్రభుత్వం అన్ని రకాలుగా అదుకుంటుందని భరోసా ఇచ్చారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా కళాకారులు పెన్షన్‌లు మంజూరు చేసిన దఖలాలు లేవని, ఆ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కిందన్నారు. ఈ కార్యక్రమం చేపట్టడం ఉగాది పండుగ వచ్చినట్లుగా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర సాధనలో కళాకారుల ప్రాముఖ్యత ఎంతో ఉందని, దానిని గుర్తించే ముఖ్యమంత్రి అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కళాపరిషత్ ఉగాది పురస్కారాలను నిర్వహించటం ఎంతో అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన కళారూపాలు ప్రజలను అకట్టుకున్నాయి. సభకు ముందు పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్యను, వాస్తుకళ మూడుభాషల్లో పది పుస్తకాలు రచించిన నిర్మాణ రంగానికి చేస్తున్న సేవల గుర్తింపుగా టిపిబిఓ ఇటికాల భాస్కర్‌కు కళా పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్‌జెసి కృష్ణ, టిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు కామర్తపు మురళి, కళాపరిషత్ అధ్యక్షుడు ఏడిపల్లి రాజరావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పువ్వాడ, కళాకారునికి సన్మానం

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

ఖమ్మం

08 పేజీలు సోమవారం 20 మార్చి 2017



## కన్నుల పండుగగా ఉగాది పురస్కారాలు

**నవతెలంగాణ-రఘునాథపాలెం**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు అరుదైన గౌరవం దక్కిందని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం నగరంలోని వర్తక సంఘం భవనంలో తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కళాకారులకు పురస్కారాలు అందచేశారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళ్లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంకా కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జేసి కృష్ణ, వనజీవి రామయ్య మాట్లాడారు. అనంతరం వనజీవి రామయ్యను ఎమ్మెల్యే సత్కరించారు. వివిధ కళారూపాలలో నిష్ణాతులైన వారిని ఎమ్మెల్యే పువ్వాడ చేతులమీదుగా వారికి ఉగాది పురస్కారాలు అందచేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కళాకారులు రావడం విశేషం. ఈ సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన కళారూపాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళీ, ఆలిండియా కల్చరల్ కన్వీనర్ రాధామోహన్, రాయల సతీష్, పగిడిపల్లి రవి, పగిడిపల్లి రాజారావు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు తదితరులు పాల్గన్నారు. ఈ సందర్భంగా సినీగేయ రచయిత నాగరాజును, ఆనం వెంకటేశ్వరరావును తదితరులను సత్కరించారు.

నవతెలంగాణ Mon, 20 March 2017 epaper.navatelangana.com//c/17

సాక్షి మన ఖమ్మం 5
సోమవారం | మార్చి | 6 | 2017

# ఉగాది పురస్కారాల బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అజయ్

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన ఖమ్మంలోని వర్తక సంఘం భవనంలో నిర్వహించనున్న తెలంగాణ ఉగాది పురస్కారాల బ్రోచర్‌ను ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు చెందిన వంద మంది కళాకారులను ఒకే వేదికపై తెచ్చి గుర్తింపునివ్వడం అరుదైన విషయమన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వలరాజు, తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, కోకన్వీనర్ రాకేష్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు బాలకృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

సాక్షి Mon, 06 March 2017
epaper.sakshi.com//c/17321096

నమస్తే తెలంగాణ సోమవారం
6 మార్చి 2017 | పేజీలు 20
గరిష్ఠం 35 0c
కనిష్ఠం 21 0c
నమస్తే ఖమ్మం

# తెలంగాణ కళాపరిషత్‌కు చేయూతనిస్తాం..

## ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్..

మ్మం కల్చరల్ : రాష్ట్రంలో కళలను ప్రోత్సహించడం జరుగుతుందని ఖమ్మం ల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు.నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలో ఆదివారం తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'గాణ ఉగాది పురస్కారాల' పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన డారు. తెలంగాణ కళా పరిషత్‌కు ప్రభుత్వ తోడ్పాటుతో చేయూతనిస్తామని రిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావు తెలంగాణ కళలను విశ్వవ్యాప్తం లనే సంకల్పంతో పలు ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. పురస్కారాల పేరిట నిర్వహించే పోటీలతో సాహితీ, కళా రంగం డనుందని, ఔత్సాహిక కళా కారులు, రచయితలు పాల్గొని తమ ప్రతిభా ాలు ప్రదర్శించాలన్నారు. రాష్ట్రానికి చెందిన 100 మంది కళాకారులను ఒకే ై తీసుకొచ్చే అరుదైన ఉత్సవమే ఉగాది పురస్కారాలన్నారు. కళా పరిషత్ క్షుడు పగిడిపల్లి రాజా రావు మాట్లాడుతూ ఈనెల 19న నగరంలోని వర్తక భవనంలో ఈ వేడుక నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జానపదం, త్యం, నాటకం, శాస్త్రీయ సంగీతం, సినిమా, లఘు చిత్రాలకు చెందిన రులు ఈనెల 10లోపు www.telanganakalaparishat.com వెబ్‌సైట్ దరఖాస్తు చేసుకో వాలన్నారు. తొలిసారిగా పెద్ద ఎత్తున జరిగే ఈ ాలకు అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొనాలని ఆయన కోరారు. కార్యలో కార్పొరేటర్ వలరాజు, రాకేష్, సాంస్కృతిక సారథి బాలకృష్ణ, శోభన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు ఖమ్మం
సోమవారం 6 మార్చి 2017 16 పేజీలు
5

## ఉగాది పురస్కారాల గోడపత్రిక ఆవిష్కరణ

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 19న వర్తక సంఘం భవనంలో నిర్వహించనున్న ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమ ప్రచార గోడపత్రికను ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అజయ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి చెందిన వంద మంది ఉగాది పురస్కారాలు అందజేయడం అభినందనీయమన్నారు. కళా పరిషత్ అధ్యక్షుడు పి. రాజారావు మాట్లాడుతూ అర్హులైన కవులు ఈనెల పదో తేదీలోగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్పొరేటర్ వలరాజు, రాకేశ్, బాలకృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

ఖమ్మం వార్త
6, మార్చి, 2017 16 పేజీలు
6 March 2017
.vaartha.com//c/17321361

## ాది పురస్కారాల గోడపత్రిక ఆవిష్కరణ

ఖమ్మంకల్చరల్,మార్చి5 ప్రభాతవార్త: కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఖమ్మం లోని



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 ఖమ్మం
సోమవారం 6 మార్చి 2017

# 19న తెలంగాణ ఉగాది పురస్కా రాల

● పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అజయ్

ఖమ్మంసాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహించనున్న తెలంగాణ ఉగాది పురస్కారాల పోస్టర్‌ను నగర ఎమ్మెల్యే అజయ్‌కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వందమంది తెలంగాణ కళాకారులను ఒకే వేదికమీదకు తేవడం అభినందనీయమన్నారు. కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారావు మాట్లాడుతూ వర్తక సంఘం భవనంలో వేడుకలు జరుగుతాయన్నారు. తెలంగాణ కళాపరిషత్ వెబ్‌సైట్‌లో దరఖ చేసుకోవచ్చన్నారు. జానపదం, సాహిత్యం, నాటకం, శాస్త్రీయ సంగీతం, సినిమా, లఘుచిత్ర వంటి రంగాలకు చెందిన కళాకారులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కా టర్ వలరాజు, కో-కన్వీనర్ రాకేష్ నల్లా, కళాకారులు బాలకృష్ణ, శోభన్, నరేందర్, పాల్గొన్నార

Mon, 06 March 2017

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 6 | మార్చి | 2017 పేజీలు : 12

# ఉగాది పురస్కారాలు పోస్టర్ ఆవిష్కరణ



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఆదివారం ఖమ్మం నగరంలోని వర్తకసంఘ భవనంలో నిర్వహించనున్న 'తెలంగాణ ఉగాది పురస్కారాల'కు సంబంధించిన పోస్టర్‌ను ఖమ్మం శాసనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్ ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం కళాకారులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదని చెప్పారు. తెలంగాణకు చెందిన వందమంది కళాకారులను ఒకే వేదికమీదకు ఆహ్వానించి సన్మానించటం చాలా

## ఎంఎల్ఏ అజయ్

అరుదైన విషయమని, ఈ సాంప్రదాయం ప్రతి ఏటా కొనసాగాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం జిల్లా పేరు మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగాలని ఆయన అభిలషించారు. ఈ సందర్భంగా తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖులు హాజరవుతున్నారని, జానపదం, సాహిత్యం, నాటకం, శాస్త్రీయసంగీతం, సినిమా, లఘు చిత్రాల వంటి విభాగాల్లో ఉత్తమమైన ప్రతిభ చూపిన కళాకారులను ఎంపిక చేసి సన్మానించనున్నామని పేర్కొన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకోవటానికి ఆర్హత, ఆసక్తి ఉన్న కళాకారులు ఈనెల 10లోగా తమ దరఖాస్తులను తమ వెబ్‌సైట్ ద్వారా పంపుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ వలరాజు, సంస్థ కో కన్వీనర్ రాకేష్ నల్లా, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు బాలకృష్ణ, శోభన్‌బాబు, బుద్ది నరేందర్ తదితరులు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9440509770 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.

Mon, 06 March 2017
epaper.manatelangana.news//c/17321436

నమస్తే తెలంగాణ శనివారం
18 మార్చి 2017 | పేజీలు 20
గరిష్ఠం 36 0c
కనిష్ఠం 22 0c
నమస్తే ఖమ్మం





# కళా.. సేవా రంగాలలో తెలంగాణ కళా పరిషత్

- 19న ఉగాది పురస్కారాల పోటీలు...
- 500 మంది కళాకారులచే సాంస్కృతిక.... గ్రామీణ కళల ప్రదర్శనలు..
- హాజరుకానున్న ఎంపీ, మంత్రి, ఎమ్మెల్యే, భాషా సాంస్కృతిక శాఖ డైరక్టర్ తదితరులు

ఖమ్మం కల్చరల్ మార్చి17: కళా, సేవా రంగాలలో తెలంగాణ కళా పరిషత్ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ ప్రాచీన కళలను వెలికితీయడానికి, సాంస్కృతిక వైభవం చాటడానికి వేదికగా కళా పరిషత్ ముందుకు పోతుంది. ఖమ్మం నగరానికి చెందిన సినీ దర్శకుడు, కళాకారుడు, అధ్యాపకుడు పగిడిపల్లి రాజారావు తెలంగాణ కళలను పునరుజ్జీవం చేసేందుకు తెలంగాణ కళా పరిషత్ ఏర్పాటు చేసి, పలు సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కళా పరిషత్ ఏర్పాటు చేసిన అనతికాలంలోనే పలు కార్యక్రమాలు చేపట్టి సాహితీ, సాంస్కృతిక వైభవానికి శ్రీకారం చుట్టారు. కళా పరిషత్ బ్యానర్‌లో ఇప్పటికే పలు షార్ట్ ఫిల్మ్‌లు నిర్మించి జాతీయ, అంతర్జాతీయ పోటీలలో తెలంగాణ స్థానాన్ని నిలబెట్టారు. రక్తదానం, స్వచ్ఛభారత్ డాక్యుమెంటరీలు అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

ఉగాది పర్వం పురస్కరించుకుని కళా పరిషత్ అరుదైన కార్యక్రమాన్ని చేపట్టింది. పలు రంగాలలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించే కళాకారులు, రచయితలు, కవులు, మేధావులకు ఉగాది పురస్కారాలను అందజేయనుంది. ఈనెల 19న నగరంలోని వర్తక సంఘం భవన్‌లో పలు విభాగాలలో ఈ పోటీలు నిర్వహించనున్నారు.

కవితలు, కథలు, నృత్యాలు, కళారూపాల పోటీలను నిర్వహించనున్నారు. వీటితో పాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. నంది అవార్డు గ్రహీత మాడుగుల వసంతరావు బృందంచే సీఎం కేసీఆర్ జీవిత చరిత్ర బుర్ర కథ, కాంపెల్లి బాలు ఆధ్వర్యంలో ధూంధాం, కే.విరామారావుబృందంచే శ్రీకృష్ణరాయబారం, పద్యాల నర్సయ్య బృందంచే పల్లెసుద్దులు, పేరిణి శివతాండవం, నాట్యాచార్య డాక్టర్ రాధామోహన్‌చే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, జానపద నృత్యాలు, కోలాటం, బతుకమ్మ, పిట్టల దొర, కోయదొర తదితర ప్రదర్శనలు నిర్వహించనున్నారు. కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కె.బాలు, నల్ల రాజేష్, నాగేశ్వరరావు, పరిషత్ సభ్యులు ఈ పురస్కారాల వేడుకకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ కళా రంగానికి ఎంతో తోడ్పాటునిస్తున్నారు. దేశంలో కళాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన తొలి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమే కావడం కళాకారుల అదృష్టం. సుమారు 500 మంది కళాకారులచే ఉగాది పురస్కారాల వేడుక జరుగనుంది. ఈవేడుకలకు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భాషా సాంస్కృతిక శాఖ డైరక్టర్ మామిడి హరికృష్ణ, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌లతో పాటు పలువురు సినీ, టీవీ రంగాల కళాకారులు హాజరుకానున్నారు..

# 19న ఖమ్మంలో తెలంగాణ ఉగాది పురస్కారాలు

**- సీఎం కేసీఆర్ జీవితచరిత్ర ఆధారంగా కళాకారులతో ప్రత్యేక కార్యక్రమం: విలేకరుల సమావేశంలో అన్నంశ్రీనివాసరావు**

మయూరిసెంటర్, మార్చి 17: కళాకారులకు సగౌరవంగా సత్కరించుకునేందుకు తెలంగాణ ఉగాది పురస్కారాలను ఈ నెల 19 వ తేదీన ఖమ్మం నగరంలోని వర్తకసంఘం భవనంలో 100 మంది కళాకారులను సన్మానించే కార్యక్రమంతో పాటు తెలంగాణ ఉగాది పురస్కారాలను తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు నిర్వహించడం అభినందనీయమని సామాజిక సంఘ సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 10 విభాగాలైన సాహిత్యం, నాటకం, జానపదం, చిత్రలేఖనం, పాటలు, శాస్త్రీయనృత్యం, మిమిక్రీ, షార్ట్‌ఫిల్మ్, ఫిల్మ్, సామాజిక సేవా రంగం, తదితర రంగాలలో సుమారు 100మంది రాష్ట్ర స్థాయి కళాకారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు కళారంగాన్ని ప్రోత్సహించడమేనన్నారు. అనంతరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు రాజారావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ జీవిత కథ ఆధారంగా కార్యక్రమాలు బుర్రకథ, మ్యాజిక్‌షో, కోలాటం, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు బతుకమ్మలతో కూడిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, స్త్రీ శిశు సంక్షేమశాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఐడీసీ చైర్మన్ ఎస్‌బీ బేగ్,టీజీఓస్ రాష్ట్ర నాయకులు ఏలూరి శ్రీనివాస్, నగర మేయర్ డాక్టర్ గుగులోత్ పాపాలాల్, ఏఎమ్‌సీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, కార్పొరేటర్ కమర్తపు మురళి, అఖిలభారత తెలుగు సమాఖ్య (ముంబయ్) బాధ్యులు శ్రీనివాస్ తదితరులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం కోకన్వీనర్ రాకేష్, సంఘం నాయకులు బాలు, మిమిక్రి కళాకారుడు కూతురు కృష్ణమూర్తి, రాయల సతీష్ బాబు, సినీ నిర్మాత గన్నవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజారావు

Sat, 18 March 2017
epaper.namasthetelangaana.com//c/17609482

సాక్షి 24|7
ఖమ్మం
శనివారం 18-3-2017

## రేపు కళాపరిషత్ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలు




మాట్లాడుతున్న రాజారావు

ఖమ్మంమామిళ్లగూడెం: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉగాది పురస్కారాలు నిర్వహిస్తున్నామని కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాకారులకు పురస్కారాలు అందించనున్నామని, ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ హాజరవుతున్నారని చెప్పారు. సమావేశంలో రాకేష్, బాలు, డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, కృష్ణమూర్తి, సతీష్‌బాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శనివారం 18 మార్చి 2017

## తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో.. రేపు ఉగాది పురస్కారాలు: హాజరవనున్న తుమ్మల

ఖమ్మంరోటరీనగర్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉగాది పురస్కారాలు కార్యక్రమం నగరంలోని గాంధీచౌక్‌లో ఉన్న వర్తకసంఘభవన్‌లో నిర్వహించనున్నట్టు కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉగాది పురస్కార వేడుకల్లో తెలంగాణ కళారూపాలు, జానపద పాటలు, నృత్యాలు, కేసీఆర్ జీవిత చరిత్ర, బుర్రకథ, మిమిక్రీ, మ్యాజిక్‌షో, పిట్టలదొర, కోలాటం, బతుకమ్మ ఆటలు తదితర కళారూపాలు ప్రదర్శించనున్నట్టు వారు వివరించారు. ముఖ్యఅతిథులుగా రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అజయ్‌కుమార్, అఖిలభారత తెలుగు సమాఖ్య ( ముంబై) కోడూరు శ్రీనివాస్, ఆలిండియా కల్చరల్ కన్వీనర్ రాదామోహన్, ఏలూరి శ్రీనివాస్, పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బుడన్ బేగ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జి.కృష్ణ, మేయర్ డా. పాపాలాల్, సినీ దర్శకుడు రమణ మొగిలి, టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు కమర్తపు మురళీ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో పురస్కారాల కో కన్వీనర్ రాకేష్, కొంపల్లి బాబు, అన్నం శ్రీనివాస్, ప్రముఖ సినీ కళాకారులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మంప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కళాపరిషత్ సభ్యులు

ఆంధ్రజ్యోతి Sat, 18 March 2017
epaper.andhrajyothy.com//c/17609423

ఈనాడు
ఖమ్మం
వారం 18 మార్చి 2017 16 పేజీలు

## ఉగాది పురస్కారాల పంపిణీ..

ఖమ్మం
వార్త
వారం 18, మార్చి 2017 16పేజీలు

## 19న తెలంగాణ ఉగాది పురస్కారాలు

ఖమ్మంకల్చరల్,మార్చి17 ప్రభాతవార్త:
ంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉదయం 9గంటలకు పురస్కారాల కార్యక్రమం మొదలయి సాయంత్రం 5గంటల వరకు గుతాయని తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడపల్లి రాజారావు ు.శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డుతూ తెలంగాణలోని ప్రముఖ కళాకారులకు పురస్కారాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి,ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, కోడూరు స్, డాక్టర్ రాధామోహన్,ఏలూరి శ్రీనివాసరావు, ఇండస్ట్రీయల్ చైర్మన్ బేగ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆర్‌జెసి క్రిష్ణ, మేయర్ ాల్, సిని దర్శకులు రమణ మొగిలి, యష్‌పాల్, టిఆర్‌ఎస్ నగర లు కమర్తపు మురళి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ్కరాల కో-కన్వీనర్ రాకేష్,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ కాంపల్లి బాలు,

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శనివారం | 18 | మార్చి | 2017 పేజీలు : 12

## రేపు తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో 'ఉగాది పురస్కారాలు




మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తెలంగాణ కళా పరిషత్ (ఖమ్మం)వారి ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆదివారం ఉదయం ఖమ్మం నగరంలోని వర్తకసంఘ భవనంలో 'ఉగాది పురస్కారాలు ప్రధానం' చేస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ కళాకారులు వందమందికి ఉగాది పురస్కారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రోడ్లుభవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శాసనసభ్యులు పువ్వాడ అజయ్ కుమార్, అఖిలభారత తెలుగు సమాఖ్య (ముంబాయి) ప్రతినిధి కోడూరి శ్రీనివాస్, నాట్యవిజ్ఞాన్ డాక్టర్ రాధామోహన్ (ఆలిండియా కల్చరల్ కన్వీనర్ – ముంబాయి), ఏలూరి శ్రీనివాస్, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి సంస్థ చైర్మన్ బుడెన్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ, మేయర్ పాపాలాల్, సినీ దర్శకులు మొగిలి, యశ్‌పాల్, టిఆర్‌ఎస్ నగర అధ్య కమర్తపు మురళిలు హాజరవుతు న్నారని చెప్పార సందర్భంగా జానపద పాటలు, నృత్యాలు, కె జీవితంపై బుర్రకథ, మిమిక్రీ, మ్యాజిక్‌షో, దొర, కోలాటం, బతుకమ్మ ఆటలు ప్రదర్శిస్తు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయ చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశ ప్రముఖ సామాజిక సేవకులు డాక్టర్ శ్రీనివాసరావు, సీనియర్ కళాకారులు కృ కృష్ణమూర్తి, సినిమా నిర్మాత గన్నవరపు చంద్ర ప్రోగ్రాం కన్వీనర్ రాకేష్ నల్ల, కో ఆర్డినేటర్ కొ బాలు తదితరులు పాల్గొన్నారు.

Sat, 18 March 2017
epaper.manatelangana.news//c/17609859

ఆంధ్రప్రభ Estd. 1938 Journalism first!
ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 18 మార్చి 2017

## తెలంగాణా ఉగాది పురస్కారాలు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




మాట్లాడుతున్న తెలంగాణా కళాపరిషత్ సభ్యులు

**ఖమ్మం మయూరి సెంటర్ , మార్చి 17 (కెఎన్ఎన్):** మార్చి 19న ఖమ్మం నగరంలోని వర్తకసంఘ భవనంలో నిర్వహించే తెలంగాణ ఉగాది పురుస్కారాలు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులుపగిడిపల్లిరాజారావుఅన్నారు.శుక్రవారంస్థానికప్రెస్‌క్లబ్‌లోనిర్వహించి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం శాశనసభ్యులు పువ్వాడ అజయ్‌కుమార్‌లు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది కళాకారులు ఒకే వేదికపై కనువిందు చేయనున్నారన్నారు. జానపద నృత్యాలు, ధూమ్‌ధామ్, కెసిఆర్ జీవిత బుర్రకథ, కోలాటం, పల్లెసుద్దలు, శ్రీకృష్ణరాయబారం, పేరిణీ, భరతనాట్యం, కూచిపూడి, పద్యాలు, పాటలు, బతుకమ్మ, కోయదొర, మరెన్నెనో అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కొంపెల్లి బాలు, కోకన్వీనర్ ఎన్.రాకేష్, ప్రముఖ సంఘసేవకులు అన్నం శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

సాక్షి 24|7
ఖమ్మం
గురువారం 16-3-2017

# 19న ఉగాది పురస్కారాల ప్రదానం

- 100 మంది కళాకారులకు సన్మానం
- తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు



మాట్లాడుతున్న రాజారావు

**ఖమ్మంకల్చరల్:** నగరంలోని గాంధీచౌక్‌లోని వర్తక సంఘం భవనంలో తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఆదివారం ఉగాది పురస్కారాల ప్రదానం కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. బుధవారం అందుకు సంబంధించిన వివరాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి వివిధ రంగాలకు చెందిన దాదాపు 500 మంది ప్రముఖ కళాకారులు హాజరవుతున్నారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటుందని, అందులో భాగంగా నంది అవార్డు గ్రహీత మాడుగు వసంతరావు బృందంతో కేసీఆర్ జీవిత చరిత్ర, కొంపెల్లి బాలు ఆధ్వర్యంలో ధూంధాం, కేవీ రామారావుతో శ్రీకృష్ణరాయ భారం నాటిక, పద్యాల నర్సయ్య బృందంతో పల్లె సుద్దులు, పేరిణి శివతాండవం, నాట్య విజ్ఞాన డాక్టర్ రాధామోహన్‌చే ప్రదర్శన, రాష్ట్ర స్థాయిసారధి సభ్యులతో జానపద నృత్యాలు, కోలాటం, బతుకమ్మ, పృదాలు, పాటలు, నంద్యాల నాగేశ్వర్‌రావుచే పిట్టల దొర నాటిక, గణవరపు లక్ష్మినారాయణచే కోయదోర నాటిక ఇలా సుమారు 30 కార్యక్రమాలు ఉన్నాయని వివరించారు. వేడుకల్లో భాగంగా ఉగాది పురస్కారాలకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి అత్యుత్తమ కళాకారులను 100 మందిని ఎంపిక చేసి వారికి అతిథులచే మెమెంటో, ప్రశంస పత్రాలు అందజేసి శాలువాతో సన్మానిస్తామని చెప్పారు. కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సాక్షి Thu, 16 March 2017
epaper.sakshi.com//c/17563283

సాక్షి
ఖమ్మం
మన ఖమ్మం
ఆదివారం | మార్చి | 12 | 2017
సాక్షి Sun, 12 March 2017
epaper.sakshi.com//c/17474984

## రమణాచారిని కలిసిన కళాపరిషత్ సభ్యులు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ కేవీ రమణాచారిని శుక్రవారం కలిసినట్లు తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. ఈ నెల 19న ఖమ్మంలో జరగబోయే ఉగాది పురస్కారాల వేడుకకు హాజరు కావాలని ఆహ్వానించినట్లు చెప్పారు. అనంతరం తెలంగాణ కళాపరిషత్ కార్యక్రమాల వివరాలతో రూపొందించిన 30 పేజీల పుస్తకాన్ని ఆయనకు అందజేసినట్లు తెలిపారు.

సాక్షి Sun, 12 March 2017
epaper.sakshi.com//c/17474960



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శనివారం 11 మార్చి 2017

## ఉగాది పురస్కారాలకు ప్రభుత్వ సలహాదారుడికి ఆహ్వానం



ప్రభుత్వ సలహాదారుడిని ఆహ్వానిస్తున్న దృశ్యం

**సాంస్కృతికం:** ఖమ్మంలో ఈనెల 19న జరిగే తెలంగాణ కళాపరిషత్ ఉగాది పురస్కారాలకు హాజరుకావాలని ప్రభుత్వ సలహాదారుడు ఎంవీ రమణాచారిని ఆ సంస్థ నిర్వాహకులు ఆహ్వానించారు. హైదరాబాదులో ఆయన్ని కలిసి ఆహ్వానపత్రికను అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు పగిడపల్లి రాజారావు సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 11 March 2017
epaper.andhrajyothy.com//c/17453554



మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news

## ఉగాది పురస్కారాలకు కెవి రమణాచారికి ఆహ్వానం

**మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ :** తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 19న ఆదివారం ఖమ్మం నగరంలోని వర్తకసంఘ భవనంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ఉగాది పురస్కారాలకు రావాల్సిందిగా తెలంగాణా ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి. రమణాచా రిని ఆహ్వానించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలిపారు. శుక్రవారం హైద్రాబాద్ వెళ్లి ఆయన్ను కలసి ఆహ్వాన పత్రిక అందజేసినట్లు చెప్పారు. అంతేకాదు తెలంగాణా కళాపరిషత్ చేస్తున్న కార్యక్రమాలను కూడా ఆయనకు వివరించి నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రమణాచారి వారితో మాట్లా డుతూ తెలంగాణ కళాపరిషత్ ఒక మంచి కార్యక్రమం నిర్వహిస్తోందని, వంద మంది కళాకారులను ఒకే వేదికపైకి ఆహ్వానించి సత్కరించటం మామూలు విషయం కాదని, ప్రభుత్వం కూడా ఇలాంటి సంస్థల సేవలు గుర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు నల్లా రాజేష్, సాంస్కృతిక సారధి కళాకారులు కొంపెల్లి బాలు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



సాక్షి 24|7
ఖమ్మం
సోమవారం 13-3-2017

## అమ్మ అనాథ ఆశ్రమంలో అన్నదానం

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19న జరగనున్న ఉగాది పురస్కారాల వేడుకను పురస్కరించుకుని ఆదివారం మధ్యాహ్నం నగరంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో అన్నదానం చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ మెడికల్ అకాడమీ డైరెక్టర్ రాయల సతీష్‌బాబు పిల్లలకు ఆహారం వడ్డించగా, స్వచ్ఛంద సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావు పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ బాలలు మన జాతీయ ఆస్తి అని తెలిపారు. కళాపరిషత్ తరపున వారికి ఎల్లప్పుడూ సాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు మంజుల, రచయిత ఐలయ్య, కళాపరిషత్ సభ్యులు రాకేష్, యాకేష్ పాల్గొన్నారు.



అనాథ పిల్లలతో కళాపరిషత్ సభ్యులు

సాక్షి Mon, 13 March 2017
epaper.sakshi.com//c/17489974

నమస్తే తెలంగాణ సోమవారం
13 మార్చి 2017 | పేజీలు 20
గరిష్ఠం 36 °C
కనిష్ఠం 24 °C
నమస్తే ఖమ్మం

## టీ కళాపరిషత్ సేవలు అభినందనీయం...

### అనాథ చిన్నారుల అన్నదాన కార్యక్రమంలో సతీష్‌బాబు, అన్నం శ్రీనివాసరావు



అమ్మ అనాథ ఆశ్రమంలో చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న సతీష్‌బాబు

మయూరిసెంటర్ : తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన జరుగనున్న ఉగాది పురస్కారాల కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని అమ్మ అనాథ ఆశ్రమంలో చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ మెడికల్ అకాడమీ డైరెక్టర్ రాయల సతీష్‌బాబు, ప్రముఖ సామాజిక సేవకుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావులు అన్నారు. ఆదివారం నగరంలోని అమ్మ అనాథాశ్రమంలో టీ కళాపరిషత్ సంస్థ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం పగడిలిపల్లి రాజారావు మాట్లాడుతూ... అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కూడా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. బాలలు మన జాతీయ ఆస్తి అని, వారిని మానసికంగా, శారీరకంగా ఎదిగేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత అయిలయ్య, తెలంగాణ కళాపరిషత్ సభ్యులు రాకేష్‌వర్మ, యాకేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 ఖమ్మం
సోమవారం 13 మార్చి 2017

## కళాపరిషత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ఖమ్మంసాంస్కృతికం: తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 19న జరగ నున్న ఉగాది పురస్కారాలలో భాగంగా ఆదివారం నగరంలోని అమ్మ అనాధ ఆశ్ర మంలో సేవాకార్యక్రమాలను నిర్వహించినట్టుకళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. కళాపరిషత్ సభ్యులు ఆశ్రమంలో పిల్లలకు విందుభోజనం అందించడం జరిగిందన్నారు. ముఖ్య అతిది గా తెలంగాణ మెడికల్ అకాడమి డైరెక్టర్ రాయల సతీష్‌బాబు పిల్లలకు ఆహారం వడ్డించారు. ఈకార్యక్రమంలో శ్రీనివాసరావు, రచయిత ఐలయ్య, సభ్యులు రాకేష్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



భోజనాలు వడిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి Mon, 13 March 2017
epaper.andhrajyothy.com//c/17490246

ఖమ్మం వార్త
సోమవారం 13, మార్చి 2017 16పేజీలు

## అమ్మ అనాధ ఆశ్రమంలో అన్నదానం

ఖమ్మంకల్చరల్,మార్చి12 ప్రభాతవార్త:
తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని అమ్మ అనాధ



అన్నదానం చేస్తున్న దృశ్యం..

ఆశ్రమంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు. కళాపరిషత్ సభ్యులు అనాధ పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. అనంతరం కళాపరిషత్ అధ్యక్షుడు వగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ అమ్మ స్వచ్ఛంద సేవ సంస్థ నిర్వాహకులను వారి సేవలను అభినందించారు. బాలలు మన జాతీయ ఆస్తి అని, వారిని మానసికంగా,శారీరకంగా మంచి ఎదుగుదల అవసరమని తెలిపారు. ఇక్కడ ఉన్న పిల్లలందరు మంచి ఉపన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. నిర్వాహకురాలు మంజుల మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి తమకు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయల సతీష్‌బాబు, అన్నం సేవ సంస్థ అధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు, ప్రముఖ రచయిత పంజాల ఐలయ్య, కళాపరిషత్ సభ్యులు నల్ల రాకేష్,వర్మ,యాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 13 | మార్చి | 2017 పేజీలు 12

## అమ్మ అనాథాశ్రమంలో పిల్లలకు అన్నదానం



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తెలంగాణా కళాపరిషత్ (ఖమ్మం) వారి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఎన్ఎస్‌పి క్యాంపులోగల అమ్మ అనాథ ఆశ్రమంలో ఆదివారం పిల్లలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణా మెడికల్ అకాడమీ డైరక్టర్ రాయల సతీష్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళారంగ ప్రముఖులు సేవా కార్యక్రమాల్లో కూడా నిర్వహించటం అభినందనీయమన్నారు. అనాథ పిల్లలకు చక్కటి విందు భోజనం ఏర్పాటుచేయడం వల్ల మనసుకు సంతృప్తి కలుగుతుందని, ఇలాంటి కార్యక్రమాలు ముమ్ముందు కూడా జరగాలని చెప్పారు. తెలంగాణా కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ బాలలు మన జాతీయ ఆస్తి అని, వారు మానసికంగా, శారీరకంగా మంచి ఎదుగుదల సాధించాలని ఆకాంక్షించారు. ఆశ్రమంలో ఉన్న పిల్లలంతా మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకురాలు మంజుల, ప్రముఖ మానవతావాది డాక్టర్ అన్నం శ్రీనివాసరావు, సంస్థ సభ్యులు రాకేష్, వర్మ, యాకేష్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ
కళాపరిషత్
రిజిస్టర్డ్ నెం. 362/2016
స్థాపక అధ్యక్షులు : పగిడిపల్లి రాజారావు,
సెల్ : 9440509770

సాక్షి 24|7
ఖమ్మం
శుక్రవారం 13-1-2017

## తెలంగాణ కళాపరిషత్ లోగో ఆవిష్కరణ

తెలంగాణ కళాపరిషత్ లోగోను ఆవిష్కరిస్తున్న ఎంపీ పొంగులేటి

ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ పొంగులేటి

ఖమ్మం కల్చరల్: నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ కళాపరిషత్ సంఘం లోగోను ఖమ్మం పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. గురువారం ఆయన క్యాంపు ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ మాట్లాడుతూ.. తెలంగాణలో కళలకు అత్యంత ప్రాధాన్యత ఉందని అలాంటి కళలను అభివృద్ధి పరిచేందుకు ఇటువంటి కళాపరిషత్‌లు ... చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ...ఆర్, కేంద్ర ప్రభుత్వాలతో మాట్లాడి ...రంగానికి మరింత వన్నె తెచ్చేందుకు ... కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ...లో ఏ అవసరం ఉన్నా తెలంగాణ ...త్ ఆర్థిక సహాయ సహకారాలు ...ందుకు ఎంపీగా తాను సిద్ధంగా కళాపరిషత్ సభ్యులకు సూచించారు. ...థిగా హాజరైన తెలంగాణ అకాడమీ ...ండ్ నాలెడ్జ్ ట్రైనర్, రచయిత జనకు... వారికి గుర్తింపు లేదని సరైన గుర్తింపు తెచ్చేందుకు ఈ సంఘం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ.. 20 సంవత్సరాలుగా స్టేజీ కళాకారుడిగా, లఘుచిత్రాల దర్శకుడిగా, ఉపాధ్యాయుడిగా సాగిన తన ప్రయాణం, కళల అభివృద్ధి కోసం, కళాకారుల ఉన్నతిని కోరుతూ దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రానున్న ఉగాదికి రాష్ట్రానికి చెందిన 100 మంది కళాకారులను తెలంగాణ పురస్కారాలు పేరిట ప్రత్యేకంగా సన్మానించి, అవార్డులతో సత్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పా రు. అనంతరం నిర్వాహకులు ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శాలువాతో సత్కరించి, తెలంగాణ కళా పరిషత్ లోగోను అందజేశారు. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ నాగేశ్వర్‌రావు, ...

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శుక్రవారం 13 జనవరి 2017

## తెలంగాణ కళాపరిషత్ లోగో ఆవిష్కరణ

సాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ లోగోను గురువారం ఎంపీ పొంగులేటి ఆవిష్కరించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ పొంగులేటి మాట్లాడారు. రాష్ట్రంలో కళాకారుల్ని ప్రోత్సహించేందుకు ...

లోగో ఆవిష్కరిస్తున్న ఎంపీ

ఈనాడు
ఖమ్మం
శుక్రవారం 13 జనవరి 2017 16 పేజీలు

## 'తెలంగాణ కళాపరిషత్' లోగో ఆవిష్కరణ

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలంగాణ కళాపరిషత్ లోగోను పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఎంపీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ శిక్షకుడు జె.రమణరాజు, కళాపరిషత్ అధ్యక్షుడు పి.రాజారావు, కార్యదర్శి నాగేశ్వరరావు, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ శుక్రవారం
13 జనవరి 2017 | పేజీలు 20
గరిష్ఠం 30 °c
కనిష్ఠం 15 °c
నమస్తే ఖమ్మం

## తెలంగాణ కళా పరిషత్ లోగో ఆవిష్కరణ

కళా పరిషత్ తెలంగాణ కళా వైభవాన్ని చాటాలి : ఎంపీ పొంగులేటి

ఖమ్మం కల్చరల్, జనవరి 12: కళాకారుడు, దర్శకుడు

ఖమ్మం
వార్త

## తెలంగాణ కళాపరిషత్ లోగోను ఆవిష్కరించిన ఎంపి పొంగులేటి

ఖమ్మంకల్చరల్, జనవరి 12 ప్రభాతవార్త:

తెలంగాణ కళా పరిషత్ లోగోను గురువారం పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో కళలను, కళాకారులను ప్రోత్స హించేందుకు పరిషత్‌లను ప్రారంభించడ ం అభినందనీయమన్నారు.

తెలంగాణ అకాడమి స్కిల్స్ నాలెడ్జ్ మాష్టర్ ట్రైనర్,రచయిత జానకుమారి రమణరాజు మాట్లాడుతూ తెలంగాణలో ఎంతో మంది కళాకారులు ఉన్న వారి గుర్తింపు చాలా ముఖ్యమన్నారు కళాపరిషత్ అధ్యక్షులు పగిడపల్లి రాజారావు మాట్లాడుతూ రానున్న ఉగాది పండుగ సందర్భంగా 100మంది కళాకారులకు తెలంగాణ పురస్కారాలు పేరిట అవార్డుల కార్యక్రమం నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

రమణరాజు కళాపరిషత్ సభ్యులకు పొంగులేటి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేశ్వర్‌రావు,దయాకర్‌రెడికడ, రాఘవరావు, రంజిత్, నరేందర్,యాకేష్,వేణు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ మంగళవారం
17 జనవరి 2017 | పేజీలు 20
గరిష్ఠం 30 °c
కనిష్ఠం 15 °c
నమస్తే ఖమ్మం

## తెలంగాణ కళా పరిషత్ బ్రోచర్ ఆవిష్కరణ

ఖమ్మం కల్చరల్ జనవరి 16: నటుడు, దర్శకుడు పగిడిపల్లి రాజారావు ఏర్పాటు చేసిన తెలంగాణ పరిషత్ వేడుకల బ్రోచర్‌ను సోమవారం ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆవిష్కరించారు. పరిషత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, జిల్లా కళారంగానికి వైభవం తీసుకురానున్నట్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. వచ్చే ఉగాది పర్వానికి తెలంగాణ కవులకు ఉగాది పురస్కారాలతో సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాల పోటీకి ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదని, వంద మంది ఉత్తమ కవులు, రచయితలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఔత్సాహిక కవులు, రచయితలు తమ రచనలను కళా పరిషత్‌కు పంపించాలని కోరారు. ఇతర వివరాలకు 9440509770కు సంప్రదించాలని కోరారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ పొంగులేటి

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శనివారం | 14 | జనవరి | 2017 పేజీలు : 12

## 'తెలంగాణా కళాపరిషత్' లోగోను ఆవిష్కరించిన ఎంపి

మన తెలంగాణా/ఖమ్మం కల్చరల్: ఖమ్మంకు చెందిన పగిడిపల్లి రాజారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణా కళాపరిషత్ సాంస్కృతిక సంస్థ లోగోను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో కళలను, కళాకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి కళాసంస్థలు దోహద పడతాయన్నారు. తెలంగాణా అకాడమీ స్కిల్స్ అండ్ నాలెడ్జి మాస్టర్ ట్రైనర్, రచయిత జనకుమారి రమణ రాజు మాట్లాడుతూ తెలంగాణాలో ఎంతో మంది కళాకారులున్నా వారికి గుర్తింపు విషయం చాలా ముఖ్యమని చెప్పారు. తెలంగాణా కళాపరిషత్ ఆ దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కళాకారుడిగా, ఉపాధ్యాయుడిగా, లఘుచిత్రాల రూపకర్తగా తాను కళారంగంతో మమేకమై ప్రయాణం చేసానని, ఈ రంగంలో ఉన్న ఒడిదొడుకులను సమర్థవంతంగా ఎదుర్కొని నిలబడాలన్న కళాకారులకు అండగా ఉండి వారిని ప్రోత్సహించేందుకే ఈ సంస్థను ప్రారంభించామని చెప్పారు. రానున్న ఉగాది సందర్భంగా 100మంది కళాకారులకు తెలంగాణా పురస్కారాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేశ్వరరావు, దయాకర్‌రెడ్డి, రాఘవరావు, రంజిత్, నరేందర్, యాకేష్ పాల్గొన్నారు.

Sat, 14 January 2017
epaper.manatelangana.news//c/16101093

సాక్షి 24|7

ఖమ్మం సోమవారం 23-1-2017

## 'సెల్ఫ్ రెస్పెక్ట్' బాలల ఆంగ్ల లఘుచిత్రం విడుదల



డీవీడిని విడుదల చేస్తున్న దృశ్యం

ఖమ్మం కల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్మించిన బాలల ఆంగ్ల లఘుచిత్రం 'సెల్ఫ్ రెస్పెక్ట్' డీవీడీని తెలంగాణ అకాడమీ మాస్టర్ ట్రైనర్ జె.రమణరాజు ఆదివారం విడుదల చేశారు. అమ్మాయి పుడితే అవమానంగా భావించే ఈ సమాజంలో ఎదురు తిరిగే ఒక చిన్నారి బాలిక కథ ఆధారంగా ఈ సినిమా రూపొందిందని తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. ఈ చిత్రం అంతర్జాతీయ బాలల చిత్రం పోటీల్లో అర్హతకు రిజిస్టర్ అయిందన్నారు. ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం సభ్యుడు నరేందర్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి Mon, 23 January 2017
epaper.sakshi.com//c/16290168

ఆంధ్రజ్యోతి

12 ఖమ్మం

సోమవారం 23 జనవరి 2017

## 'సెల్ఫ్‌రెస్పెక్ట్' లఘుచిత్రం డీవీడీ విడుదల



డీవీడీ విడుదల చేస్తున్న దృశ్యం

సాంస్కృతికం: తెలంగాణ కళాసమితి ఆధ్వర్యంలో నిర్మించిన బాలల ఆంగ్ల లఘుచిత్రం సెల్ఫ్‌రెస్పెక్ట్ డీవీడీని ఆదివారం ఖమ్మంలో తెలంగాణ అకాడమి మాస్టర్ ట్రైనర్ జే రమణారెడ్డి విడుదలచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రమణరాజు ప్రిన్స్‌ను సత్కరించారు. అమ్మాయిపుడితే అవమానంగా భావించే సొసైటీకి ఎదురుతిరిగే ఒక చిన్నారి బాలిక కథకు ప్రిన్స్ అనే బాలుడు దర్శకత్వం వహించాడు. ప్రిన్స్ బాలనటుడిగా 10కిపైగా లఘుచిత్రాల్లో నటించాడు. ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రిన్స్‌ను ఇటీవల ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించి మెమెంటోతో సత్కరించారు. ఈ లఘుచిత్రంలో నిస్సి, సృజన, సుందర్, నాగేశ్వరరావు నటించారు. ఈ క్యాక్రమంలో తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, నరేందర్, రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఖమ్మం వార్త

## బాలల లఘు చిత్రం డివిడి ఆవిష్కరణ

ఖమ్మంకల్చరల్, జనవరి 22 ప్రభాతవార్త

తెలంగాణ కళా పరిషత్ అధ్వర్యంలో నిర్మింపబడిన బాలల ఆంగ్ల లఘు చిత్రం "సెల్ఫ్ రెస్పెక్ట్" డివిడిని తెలంగాణ అకాడమి మాస్టర్ ట్రైనర్ జె. రమణ రాజు ఆదివారం నాడిక్కడ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మాయి పుడితే అవమానంగా భావించే సొసైటీ కి ఎదురు



డివిడి ని ఆవిష్కరిస్తున్న దృశ్యం..

తిరిగే ఒక చిన్నారి బాలిక కథను ప్రిన్స్ దర్శకత్వం వహించాడని తెలిపారు. ఇప్పటికే ప్రిన్స్ బాలనటుడిగా పదికి పైగా లఘు చిత్రాలలో బాలనటుడిగా నటించి మెప్పించాడని తెలిపారు. ఈ చిత్రంలో దర్శకుడిగా పరిచయం అయ్యాడన్నారు. ఇటీవలే ప్రిన్స్‌కు ఖమ్మం ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్నారిని ప్రశంసించి మెమోంటోతో సత్కరించారు. అమ్మాయిల ప్రాముఖ్యతను చాటి చెప్పె ఈ చిత్రంలో ముఖ్య పాత్రలను నిస్సి,సృజన, సుందర్, నాగేశ్వర్‌రావులు పోషించారు. ఈ చిత్రం అంతర్జాతీయ బాలల చిత్రాల పోటీలలో 20కి పైగా రిజిష్టర్ కాబడిందన్నారు. చిన్నారి ప్రిన్స్‌ను మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు, బుడ్డి నరేందర్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ సోమవారం 23 జనవరి 2017 | పేజీలు 20

నమస్తే ఖమ్మం

## 'సెల్ఫ రెస్పెక్ట్' డీవీడీ ఆవిష్కరణ

నటన, దర్శకత్వంలో బాల నటుడు ప్రిన్స్



ప్రిన్స్‌ను మెమెంటోతో అభినందిస్తున్న ఎంపీ పొంగులేటి

ఖమ్మం కల్చరల్, జనవరి 22 : తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్మింపబడిన 'సెల్ఫ్ రెస్పెక్ట్' బాలల ఆంగ్ల లఘు చిత్రం డీవీడీని ఆదివారం కళా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ అకాడమి మాస్టర్ ట్రైనర్ జె.రమణరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చిన్నారి బాలిక సాహసోపేతమైన కథను బాధ్యతాయుతంగా నిర్మించిన కళా పరిషత్ నిర్వాహకులను అభినందించారు. ఆడపిల్లల ప్రాముఖ్యతను చాటే ఈ చిత్రం సమాజానికి ఉత్తమ సందేశం ఇస్తుందన్నారు. ఆడపిల్ల పుడితే అవమానంగా భావిస్తున్న నేటి సమాజంలో ఎదురుతిరిగే ఒక చిన్నారి బాలిక సాహస కథను బాలనటుడు ప్రిన్స్ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రంలో ముఖ్య పాత్రలను నిస్సి, సృజన, సుందర్, నాగేశ్వరరావులు నటించారు. ఈ చిత్రం అంతర్జాతీయ బాలల చిత్రాల పోటీలకు నమోదు కావడం విశేషం. బాలనటుడిగా ప్రిన్స్ పదికి పైగా లఘు చిత్రాలలో నటించి మెప్పించాడు. ప్రస్తుతం ఈ చిత్రానికి దర్శకత్వం వహించి, తమ వయసు పిల్లలనే నటులుగా తీసుకుని సినిమా తీయడాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రిన్స్ చాటుతున్న ప్రతిభకు గుర్తింపుగా ఇటీవల ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రిన్స్‌ను మెమెంటోతో అభినందించారు. చిత్రం డీవీడి ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, బుడ్డి నరేందర్, రాకేష్ రెడ్డి పాల్గొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news

సోమవారం | 23 | జనవరి | 2017 పేజీలు : 12

## 'సెల్ఫ్‌రెస్పెక్ట్' డివిడి ఆవిష్కరణ



మన తెలంగాణా/ఖమ్మం కల్చరల్: తెలంగాణా కళాపరిషత్ (ఖమ్మం)వారి ఆధ్వర్యంలో రూపొందించబడిన బాలల ఆంగ్ల చిత్రం 'సెల్ఫ్ రెస్పెక్ట్' షార్ట్ ఫిల్మ్ డివిడిని తెలంగాణా అకాడ మీ మాస్టర్ ట్రైనర్ జె. రమణ రాజు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సంబంధించిన కథాంశాలతో షార్ట్‌ఫిల్మ్‌లు నిర్మించాల్సిన ఆవశ్యకతను వివరించారు. తెలంగాణా కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ అమ్మాయి పుడితే అవమానంగా భావించే సొసైటీకి ఎదురుతిరిగిన ఒక బాలిక కథకు ఖమ్మంకు చెందిన ప్రిన్స్ చక్కగా దర్శకత్వం వహించాడని చెప్పారు. ఈ షార్ట్ ఫిల్మ్ అంతర్జాతీయ బాలల చిత్రాల పోటీకి రిజిస్టర్ కాబడిందని చెప్పారు. అమ్మాయిల ప్రాముఖ్యతను చాటిచెప్పే ఈ చిత్రంలో ముఖ్యపాత్రలను నిస్సి, సృజన, సుందర్, నాగేశ్వరరావులు పోషించినట్లు చెప్పారు. రమణరాజు కూడా ప్రిన్స్‌ను ఆదివారం జరిగిన డివిడి ఆవిష్కరణ కార్యక్రమంలో అభినందించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా కళాపరిషత్ బాధ్యులు బుడ్డి నరేందర్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుదినం... జనస్వరం ఖమ్మం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

## బాలల లఘు చిత్ర డీవీడీ విడుదల



డీవీడీ ఆవిష్కరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణ కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన బాలల లఘు చిత్రం "సెల్ఫ్ రెస్పెక్ట్" డీవీడీని తెలంగాణ అకాడమీ మాస్టర్ ట్రైనర్ జె.రమణరాజు ఆదివారం విడుదల చేశారు. అమ్మాయి పుడితే అవమానంగా భావించే సొసైటీకి ఎదురు తిరిగే ఒక చిన్నారి బాలిక కథకు ప్రిన్స్ దర్శకత్వం వహించాడు. ఇప్పటికే బాలనటుడిగా పదికి పైగా లఘు చిత్రాల్లో నటించి, మెప్పించిన ప్రిన్స్ ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఇటీవలే ప్రిన్స్ ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాలుణ్ని ప్రశంసించి మెమెంటో అందజేశారు. అమ్మాయిల ప్రాముఖ్యతను చాటి చెప్పే ఈ చిత్రంలో ముఖ్య పాత్రలను నిస్సీ, సృజన, సుందర్, నాగేశ్వరరావులు నటించారు. ఈ చిత్రం అంతర్జాతీయ బాలల చిత్రాల పోటీలలో రిజిస్టర్ అయింది. జె.రమణరాజు చిన్నారి ప్రిన్స్‌ను మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, బుడ్డి నరేందర్, రాకేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు ఖమ్మం

## లఘుచిత్రం సీడీ ఆవిష్కరణ

పాకబండబజార్ (సాంస్కృతికం), న్యూస్‌టుడే: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో రూపొందించిన 'సెల్ఫ్ రెస్పెక్ట్' లఘుచిత్ర సీడీని ఆదివారం ఆవిష్కరించారు. నగరంలోని పాకబండబజార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రంలో కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు, బాలనటుడు ప్రిన్స్, బి.నరేందర్, రాకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7

ఖమ్మం బుధవారం 23-11-2016

అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్

## ఫైనల్ పోటీలకు రాజారావు చిత్రం



రక్తదానం లఘుచిత్రం లోగో (ఇన్‌సెట్) దర్శకుడు రాజారావు

ఖమ్మం కల్చరల్ : అమెరికాలో జరుగుతున్న అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్ కాంపిటీషన్ 'ఇండస్ట్రీ బూస్ట్ ఫిల్మ్ ఫెస్ట్' ఫైనల్ రౌండ్‌కు ఖమ్మానికి చెందిన లఘుచిత్రాల దర్శకుడు పగిడిపల్లి రాజారావు తీసిన 'రక్తదానం' చిత్రం ఎంపికైంది. ఈ సందర్భంగా రాజారావును పలువురు ప్రముఖులు అభినందించారు. లఘుచిత్రంలో జిల్లాకు చెందిన ఆర్టిస్టులు ప్రిన్స్, అల్లి శరత్, రఘునందన్ నటించారు. ఈ నెల 24న క్రిస్మస్ థ్యాంక్స్ గివింగ్‌ను పురస్కరించుకుని ఫైనల్ విజేతలను నిర్వాహకులు ప్రకటించనున్నట్లు రాజారావు తెలిపారు.

ఆంధ్రజ్యోతి 16 ఖమ్మం

బుధవారం 23 నవంబరు 2016

ఆంధ్రజ్యోతి ఖమ్మం ● బుధవారం 23 నవంబరు 2016

## అంతర్జాతీయ షార్ట్ ఫిల్మ్ పోటీలకు 'బ్లడ్ డొనేషన్'



సాంస్కృతికం: అమెరికా(యూఎస్ఏ)లో జరుగుతున్న అంతర్జాతీయ షార్ట్ ఫిల్మ్ పోటీల్లో ఇండస్ట్రీ బూస్ట్ ఫిల్మ్ ఫైనల్ రౌండ్‌కు నగరానికి చెందిన దర్శకుడు పగిడిపల్లి రాజారావు దర్శకత్వం వహించిన 'బ్లడ్ డొనేషన్' చిత్రం ఎంపికైంది. ప్రిన్స్, అల్లిశరత్, శ్రీలేఖ, రఘునందన్ ముఖ్య తారాగణంగా నటించిన ఈ చిత్రం రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ సందేశాత్మకంగా రూపొందించారు. ఈ చిత్రాన్ని అమ్ములే ఆర్ట్స్ బ్యానర్‌పై రవి, సూర్యం నిర్మించారు. ఈ నెల 24న క్రిస్మస్ థ్యాంక్స్ గివింగ్ సందర్భంగా ఫైనల్ విజేతలను యూఎస్‌ఏలో ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా పగిడిపల్లి రాజారావుకు పలువురు అభినందనలు తెలిపారు.



సాక్షి 24|7
ఖమ్మం
శుక్రవారం 10-2-2017

## 'ఇక సె..లవ్' చిత్రం యూనిట్‌కు సన్మానం

చిత్రయూనిట్ సభ్యులకు సన్మాన దృశ్యం

ఖమ్మం కల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో 'ఇక సె...లవ్' చిత్ర నిర్మాత, నటుడు గన్నవరపు చంద్రశేఖర్, సంగీతదర్శకుడు మధు, నటుడు రాయలసతీష్‌బాబులకు జెడ్పీసెంటర్‌లోని తెలంగాణ నారాయణ స్కూల్ సెమినార్ హాల్లో ఘనంగా సన్మానించారు. తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ.. సినీ పరిశ్రమలో ఎంతోమంది సృజనాత్మకత కలిగిన దర్శకులునప్పటికీ నిర్మాతల సహకారం లేకపోవడంతో వారి ప్రతిభ కనుమరుగైపోతుందని అలాంటి తరుణంలో ఖమ్మం వాసి గన్నవరపు చంద్రశేఖర్ నూతన దర్శకుడిగా నాగరాజుతో పాటు పలువురు ఖమ్మం కళాకారులను చిత్రపరిశ్రమకు పరిచయం చేశారని తెలిపారు. ఇది జిల్లా వాసులుగా గర్వించదగిన విషయమన్నారు. కళా పరిషత్ సభ్యులు రమణరాజు, యాకేష్, రాకేష్ పాల్గొన్నారు.

ఖమ్మం కల్చరల్: జిల్లాలో 80శాతం షూటింగ్ పూర్తి చేసుకున్న 'ఇక సె..లవ్' చిత్రం ఈనెల 10న శుక్రవారం విడుదలవనుందని చిత్ర ... ఒక ప్రకటనలో

నమస్తే తెలంగాణ
శుక్రవారం
10 ఫిబ్రవరి 2017 | పేజీలు 20
గరిష్ఠం 34 °c
కనిష్ఠం 18 °c
నమస్తే ఖమ్మం

## పరిశ్రమలో తెలంగాణ సత్తా చాటాలి..

ఖమ్మం కల్చరల్, ఫిబ్రవరి 9 : చిత్ర పరిశ్రమలో తెలంగాణ కళాకారులు, నటులు, దర్శకులు తమ సత్తాను చాటాలని తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు అన్నారు. నగరంలోని తెలంగాణ నారాయణ స్కూల్ సెమినార్ హాల్‌లో గురువారం 'ఇక సెలవ్' చిత్ర యూనిట్‌కు జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతిభ గల ఎందరో కళాకారులు దాగి ఉన్నారని, వారిని వెలికితీయడానికి సినీ నిర్మాతలు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఇతోధికంగా ప్రోత్సహిస్తుందని, చిత్ర పరిశ్రమలో తెలంగాణ ప్రత్యే... ముద్రను చాటుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 'ఇక సె..లవ్' చిత్రం మొత్తం ఖమ్మం కళాకారు...తోనే నిర్మించడం అభినందనీయమన్నారు. నిర్మాత గన్నవరపు చంద్రశేఖర్ జిల్లాకు చెందిన అనేక మంది కళాకారులక... సినిమాలో అవకాశం కల్పించారని కొనియాడారు. జిల్లా వాసులు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చంద్రశేఖర్, న... ఘనంగా సత్కరించారు. కార్య...

చిత్ర నిర్మాత, నటులను సత్కరిస్తున్న తెలంగాణ కళా పరిషత్ సభ్యులు

Fri, 10 Febr...
epaper.namas...

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శుక్రవారం 10 ఫిబ్రవరి 2017

## 'ఇక సె...లవ్' చిత్ర నిర్మాతకు సన్మానం

ఖమ్మం సాంస్కృతికం: 'ఇక సె...లవ్' చిత్ర నిర్మాత, నటుడు గన్నవరపు చంద్రశేఖర్, నటుడు సతీష్‌బాబు, సంగీత దర్శకుడు మధును తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు. కళాకారుల్ని ప్రోత్సహించేందుకు తాము చేస్తున్న కృషిలో భాగంగానే ఈ సన్మానం చేసినట్లు కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. కార్యక్రమంలో రమణరాజు, యాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న తెలంగాణ కళాపరిషత్ సభ్యులు

ఆంధ్రజ్యోతి Fri, 10 February 2017
epaper.andhrajyothy.com//c/16737314

ఖమ్మం వార్త
శుక్రవారం 10, ఫిబ్రవరి 2017 16 పేజీలు

## ఇక సెలవ్ చిత్రం యూనిట్ సభ్యులకు సత్కారం

ఖమ్మం కల్చరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

'ఇక సెలవ్' చిత్ర నిర్మాత,నటుడు గన్నవరపు చంద్రశేఖర్,ముఖ్యనటుడు రాయల సతీష్‌బాబు,చిత్ర సంగీత దర్శకుడు మధు లను తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని తెలంగాణ నారాయణ ...

చిత్రం యూనిట్ సభ్యులకు సత్కారిస్తున్న దృశ్యం

Fri, 10 February 2017
epaper.vaartha.com//c/16737658

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శుక్రవారం | 10 | ఫిబ్రవరి | 2017 పేజీలు : 12

## 'ఇక సె..లవ్' చిత్ర నిర్మాతలకు ఘన సన్మానం

మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: ఖమ్మం జిల్లాకు చెందిన దర్శక నిర్మాతలుగా, పూర్తిగా ఖమ్మం జిల్లాలో షూటింగ్ జరపడమేగాకుండా, తమ చిత్రంలో ఖమ్మం జిల్లా నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అవకాశాలు ఇప్పించటంలో పెద్ద పీట వేసిన 'ఇక సె..లవ్' చిత్ర ...

Fri, 10 February 2017
epaper.manatelangana.news//c/16737388

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 10 ఫిబ్రవరి 2017

## చిన్న బడ్జెట్ చిత్రాలను ప్రోత్సహించాలి : రాజారావు

తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్మాత, సాంకేతిక నిపుణులకు సన్మానం

నవతెలంగాణ Fri, 10 February 2017
epaper.navatelangana.com//c/16739255

నమస్తే తెలంగాణ శనివారం
18 ఫిబ్రవరి 2017 | పేజీలు 20
గరిష్ఠం 34 °C
కనిష్ఠం 16 °C



నమస్తే ఖమ్మం



# జననేత జయహో..!

ఖమ్మం, నమస్తేతెలంగాణ: తెలంగాణ రాష్ట్ర రథసారధి, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు శుక్రవారం జిల్లాలో ఘనంగా జరిగాయి. ఖమ్మం నగరంతో పాటు జిల్లాలోని మిగతా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో సీఎం పుట్టినరోజును పురస్కరించుకుని టీఆర్ఎస్ శ్రేణులు కేక్‌లు కట్‌చేసి, స్వీట్లు పంచి పెట్టుకుని ఆనందోత్సాహాలతో సంబురాలు జరుకున్నారు. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత క్యాంపు కార్యాలయాల్లో సీఎం పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఖమ్మంలోని పలు డివిజన్ల పరిధిలో కార్పొరేటర్లు ముఖ్యమంత్రి బర్త్ డే కేక్‌లు కట్‌చేసి, ఉద్యమనాయకుడి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు.

**టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ..**

సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు శుక్రవారం నగరంలోని టీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా జరిగాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ బుడాన్ బేగ్ బర్త్ డే కేక్‌ను కట్‌చేశారు. ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, నగర అధ్యక్షుడు కమర్తపు మురళికి తినిపించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బేగ్ మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను తన భుజాలపై వేసుకున్న సీఎం అలుపెరగని ఉద్యమాల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాల



జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీ కళాపరిషత్ సభ్యులు

చేస్తున్న ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. ఉద్యమ సమయంలో ప్రజల కష్టాలను కళ్లారా చూసిన ఆయన అన్నివర్గాలకు ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా విషయానికి వస్తే భక్తరామదాసు, సీతారామ ప్రాజెక్టులను మంజూరు చేయటం తోపాటు నిధులను కూడా వెచ్చించి వ్యవసాయాన్ని పండుగలా మార్చేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఎంసీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు బీరెడ్డి నాగచంద్రారెడ్డి, బిచ్చాల తిరుమ

చారు. పాత బస్టాండ్ సమీపంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. మధిర పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి ఆధ్వర్యంలో సీఎం పుట్టినరోజు వేడుకలను అంగరంగ వైభవంగా జరిపారు.

**సత్తుపల్లి వేడుకల్లో పాల్గొన్న పిడమర్తి రవి..**

సత్తుపల్లి నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గం పరిధిలోని సత్తుపల్లి, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు తదితర మండలాల్లో

వారం హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద గల జలవి హార్‌లో ఖమ్మం జిల్లా కమిటీ తరుపున 100 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి సంఘం నాయకులకు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచారు. వేడుకల అనంతరం హైదరాబాద్‌లో సినిమాటోగ్రఫీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలుసుకున్నారు.

**రజకులకు సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుంది...**
**జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత**

రజకుల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడుతుందని, వారికి ఎల్లవేళలా అండ గా ఉంటుందని జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. శుక్రవారం జడ్పీచైర్‌పర్సన్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి 'దటీజ్ కేసీఆర్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. తెలంగాణ రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షు డు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు విజయకృష్ణ, నాయకులు బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, శోభన్‌బాబు, పు ల్లారావు, శ్రీను, యలమందల జగదీష్, అనంతరాములు, జనార్దన్, వెంకన్న పాల్గొన్నారు.

**తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో...**

తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ అధ్యక్షుడు రాజారావు, వృద్ధాశ్రమం చైర్మన్ బుగ్గవీటి కోటేశ్వరరావు, కళాపరిషత్ సభ్యులు రాకేష్, బాబు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

Sat, 18 February 2017
epaper.namasthetelangaana.com//c/16933323

---

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శనివారం 18 ఫిబ్రవరి 2017



## జీవనసంధ్య వృద్ధాశ్రమంలో ...

**సాంస్కృతికం:** తెలంగాణ కళాపరిషత్ ఆ[...]ర్యంలో నగరంలోని జీవన సంధ్య వృద[...]మంలో శుక్రవారం కేసీఆర్ జన్మదిన[...] నిర్వహించారు. వృద్ధాశ్రమం చైర్మన్ కోటేశ్వ[...]వు కేక్ కట్ చేశారు. స్వీట్లు, పండ్లు పం[...] చేశారు. కార్యక్రమంలో తెలంగాణ కళాపరి[...] అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు, సభ్యు[...] రాకేష్, కళాకారులు శోభన్‌బాబు, వృద్ధాశ్ర[...] బాధ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 18 February 20[...]
epaper.andhrajyothy[...]

---

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శనివారం | 18 | ఫిబ్రవరి | 2017 పేజీలు : 12

## తెలంగాణ పిత కెసిఆర్

**మన తెలంగాణా/ఖమ్మం కల్చరల్ :** తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడకలను ఖమ్మంలోని తెలంగాణా కళాప రిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహిం చారు. ఎన్ఎస్‌పి క్యాంపులోని జీవనసంధ్య వృద్ధాశ్ర మంలో కెసిఆర్ జన్మది[...] కేక్‌ను ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న వృద్ధాశ్రమ చైర్మన్ బుగ్గవీ టి కోటేశ్వరరావు కట్‌చేసారు. ఈ సందర్భంగా తెలంగాణా కళాపరిషత్ వ్యవస్థాప[...] అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ కెసిఆర్ పెద్దల పట్ల తన ప్రేమాభిమానాలకు చాటుకుంటూ గౌ[...]వంగా ఉంటున్నారని, నేటి తరానికి ఇది ఆదర్శమ[...]



చెప్పారు. అందుకే ఈ కార్యక్రమాన్ని పెద్దల మధ్య చేస్తున్నామన్నారు. నేడు ప్రపంచమే తెలంగా ణావైపు, కెసిఆర్ వైపు చూస్తున్నదని, అలాంటి కెసిఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో ఆనందం గా జరుపుకోవాలన్నారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో కళాపరిషత్ సభ్యులు నల్ల రాజేష్, తెలం గాణా సాంస్కృతిక సారథి కొంపెలి బాలు, ఖమ్మం కళాకారుడు తీన్‌మార్ మల్లన్న, జీవనసంథ్య వృధ్ధాశ్రమం బాధ్యులు పాల్గొన్నారు.

Sat, 18 February 2017
epaper.manatelangana.news//c/1693[...]

---

ఈనాడు
ఖమ్మం
శనివారం 18 ఫిబ్రవరి 2017 16 పేజీలు



తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఎన్ఎస్‌పీ క్యాంపులోని వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

---

ఆంధ్రప్రభ Estd. 1938
Journalism first!
ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 18 ఫిబ్రవరి 2017

## కళాపరిషత్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం(అర్బన్), ఫిబ్రవరి17(కెఎన్ఎన్) :**తెలంగాణరాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఎన్నెస్పీ క్యాంపులోని జీవనసంధ్య వృద్ధాశ్రమములో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు,వృద్ధాశ్రమం చైర్మన్ బుగ్గవీటి కోటేశ్వరరావు లుకేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పుట్టిన రోజు సందర్భంగా జీవనసంధ్య వృద్ధాశ్రమంకు సకాలంలో నిధులు అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వృద్ధులకు స్వీట్లు, పండ్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ సభ్యుడు నల్ల రాకేష్, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యుడు కాంపెల్లి బాలు, మల్లన్న, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఆంధ్రప్రభ Sat, 18 February 2017
epaper.prabhanews.com//c/16934007

## కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

**తల్లాడ:** వివిధ కళలలో ప్రావీణ్యం కలిగిన కళాకారులు ఒక్కచోటకు చేరి తమ అనుభవాలను పంచుకున్నారు. తల్లాడ వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం కళాకారుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. కోలాటం, జానపదం, డప్పు, పౌరాణిక కళాకారులు 300 మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు కాంపల్లి బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు ప్రసంగించారు. ఖమ్మం కళా పరిషత్ చైర్మన్ రాజారావు మాట్లాడుతూ... కళారూపాలు వేరైనా కళాకారులుగా అందరం కుటుంబం అనే నినాదంతో కలిసి ఉండాలని కోరారు. కళాకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ప్రతినెల మండల కేంద్రంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంగాపురం, గోపాలపేట గ్రామాలకు చెందిన కోలాటం బృందాలు కోలాటం ప్రదర్శించాయి. కార్యక్రమంలో సత్తుపల్లి కళాపరిషత్ నిర్వాహకులు సాయి శ్రీనివాస్, శీలం వెంకటనారాయణరెడ్డి, దారెల్లి వెంకటేశ్వర్‌రావు, షేక్ మెహరాజ్(రోబో), దనకొండ నాగబాబు, సుంకర కృష్ణ, ఉల్లి పార్థసారధి, లక్ష్మారెడ్డి, గుమ్మా వలరాజు పాల్గొన్నారు.



బిందెలతో కోలాటం వేస్తున్న మంగాపురం బృందం

## అలరించిన కోలాట ప్రదర్శనలు





మాట్లాడుతున్న ఖమ్మం కళాపరిషత్ చైర్మన్ రాజారావు

గోపాలపేట కళాకారుల కోలాటం

సాక్షి ఖమ్మం
Mon, 27 February 2017
epaper.sakshi.com//c/17142555

ఈనాడు ఖమ్మం

సోమవారం 27 ఫిబ్రవరి 2017 16 పేజీలు

## కళాకారుల ఆత్మీయ సమ్మేళనం





...తిక సారధి బాలకృష్ణ, కోలాటం ప్రదర్శన

వేరయినా కళాకారులుగా అందరం ఒకే కుటుంబం అనే నినాదంతో ముందుకు సాగాలని తీర్మానించారు. మండలపరిధిలోని కోలాటం, డప్పు, పౌరాణికం, జానపద కళాకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలం...

## తల్లాడలో కళాకారుల ఆత్మీయ సమావేశం

**తల్లాడ, న్యూస్‌టుడే:** మరుగున పడుతున్న కళలను వెలికి తెచ్చేందుకు కళాకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నట్లు తెలంగాణ కళాపరిషత్ ఛైర్మన్ రాజారావు, తెలంగాణ జానపద కళాకారుల సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక శ్రీవాసవి కల్యాణ మండపంలో కళాకారుల ఆత్మీయ సమ్మేళనం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుడు కాంపల్లి బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది. కోలాటం, డప్పు, పౌరాణికం, జానపద, నృత్య, చెక్క, తాళ భజనలకు చెందిన కళాకారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళాకారులు సుంకర కృష్ణయ్య, ఉల్లి పార్థసారధి, శీలం వెంకటనారాయణరెడ్డి, సత్యనారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి, వలరాజు, డీవీ, షేక్ మీరజ్(రోబో), నాగబాబు, కళాకారులు పాల్గొన్నారు. గోపాలపేట, మంగాపురానికి చెందిన కోలాట బృందాలు కోలాట నృత్యప్రదర్శనలు నిర్వహించారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ కళాపరిషత్ ఛైర్మన్ రాజారావు

## ప్రతి నెలా తల్లాడలో సాంస్కృతిక కార్యక్రమాలు





కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తునన సాంస్కృతికి సారధి కళాకారుడు బాలకృష్ణ, కోలాటం ప్రదర్శిస్తున్న మహిళలు

**తల్లాడ, ఫిబ్రవరి 26:** ప్రతి నెలా మండల కేంద్రంలో కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు కాంపల్లి బాలకృష్ణ అన్నారు. ఆదివారం తల్లాడ వాసవీ కల్యాణ మండపంలో గురిజాల నర్సయ్య ప్రాంగణంలో కళాకారులు ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మండలంలో కళాకారులు హాజరై కళారూపాలను ప్రదర్శించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ కళాకారులు ఒకే కుటుంబంలా ఉండి నూతన కళాకారులను ప్రోత్సహించాలన్నారు. వృద్ధకళారులు సహాయనిధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. మండలంలో కళాకారులు గుర్తింపు పొందేందుకు మండల కేంద్రంలో నెలలో ఒకరోజు సాంస్కృతిక కళారూపాలు ప్రదర్శిస్తామన్నారు. అనంతరం కోలాటం, పౌరాణిక, జానపదనృత్యాలు, డప్పు వాయిద్యాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో తెలంగాణ కళాపరిషత్ నాయకులు రాజారావు, సాయిశ్రీనివాస్, శీలం వెంకటనారాయణరెడ్డి, షేక్ మీరజ్, నాగబాబు, సుంకర కృష్ణ, లక్ష్మీరెడ్డి, పార్థసారధి, వలరాజు పాల్గొన్నారు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం
4 | మన తెలంగాణ | www.manatelangana.news
ఖమ్మం | సోమవారం | 27, జూన్, 2016

## సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే చక్కటి ఫలితాలు



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: ప్రస్తుత కాలంలో మానవులు 'కాలం' అనే మహా సముద్రంలో చిక్కుకుని పోయి జీవితాన్ని నిస్సారంగా గడిపేస్తున్నారని, సమయాన్ని ఒక ప్రణాళికా బద్ధంగా సద్వినియోగం చేసుకుంటే చేసే పనిలో చక్కటి ఫలితాలు చూడవచ్చని ప్రముఖ వ్యక్తిత్వ వికాస శిక్షకులు పగిడిపల్లి రాజారావు అన్నారు. ఆదివారం ఖమ్మంలోని వీహెచ్‌లో జరిగిన 'జీవన వికాసం' వ్యక్తిత్వ వికాస శిక్షణలో ఆయన 'టైం సైకాలజీ' గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జ్ఞాపకాలలో జీవిస్తూ వర్తమాన భవిష్యత్ కాలాలను నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. కొంతమంది క్షణికమైన ఆనందం కోసం అడ్డదార్లు తొక్కి, మరికొంతమంది గత చేదు అనుభవాల దృష్ట్యా వర్తమానంలో ఏం చేయాలో తెలియక భవిష్యత్‌ను అగమ్యగోచరం చేసుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ డైరెక్టర్ దేవకీ వాసు దేవరావు, అధ్యక్షులు కొప్పురావూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేష్‌గార్గే, మేములపల్లి సీతారాం బాబు, కార్యదర్శి గన్నవరపు చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శులు జయంత్ పటేల్, కేతన్ పటేల్, కోశాధికారి హజారే శ్రీనివాసరావు, సభ్యులు ఏలూరి మమత, మోతుకూరి నారాయణరావు, మెంపటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి 24|7
ఖమ్మం
బుధవారం 1-2-2017

## ఇటలీ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్ట్‌కు 'గుండెచప్పుడు'



గుండెచప్పుడు లఘుచిత్రంలో ఓ సన్నివేశం

ఖమ్మం కల్చరల్: ఖమ్మం నగరానికి చెందిన పగిడిపల్లి రాజారావు దర్శకత్వం వహించిన 'గుండెచప్పుడు' లఘుచిత్రం ఇటలీ అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్ట్‌కు అర్హత సాధించింది. మార్చి లో జరగనున్న ఫెస్ట్‌లో ఈ చిత్రం ప్రదర్శింపబడుతుందని నిర్వాహకులు తనకు మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు రాజారావు తెలిపారు. అవయవదానం యొక్క ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని తాము చేసిన ప్రయత్నం ఇలా పలు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శింపబడటం సంతోషకరమన్నారు. అమ్మల్ ఆర్ట్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని సూర్యం నిర్మించగా ప్రముఖ నటులు అల్లి శరత్, హరిత, రఘునందన్, ప్రిన్స్‌లు ముఖ్యపాత్రల్లో నటించినట్లు చెప్పారు.

Wed, 01 February 2017

సాక్షి 24|7
ఖమ్మం
మంగళవారం 6-12-2016

## కేన్స్‌కు రాజారావు 'గుండె చప్పుడు'





దర్శకుడు రాజారావు

ఖమ్మం కల్చరల్ : ఖమ్మం నగరానికి చెందిన రాజారావు పగిడిపల్లి దర్శకత్వం వహించిన 'గుండె చప్పుడు' షార్ట్ ఫిల్మ్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌కు రిజిస్టర్ అయ్యింది. ఈ మేరకు తనకు మెయిల్ ద్వారా రిజిస్ట్రేషన్ నంబర్ అందినట్లు రాజారావు తెలిపారు. ఫ్రాన్స్‌లో జరిగే ఈ ఫెస్టివల్ తుది ఎంపిక ఫలితాలను ఏప్రిల్ 2017లో ప్రకటిస్తారన్నారు. అవయవదానం ప్రాముఖ్యతను తెలియజేస్తూ అల్లి శరత్, హరిత, ప్రిన్స్, రఘునందన్ ముఖ్యపాత్రల్లో నటించిన ఈ చిత్యానికి సూర్యం, రవి నిర్మాతలుగా వ్యవహరించారన్నారు. ఈ సందర్భంగా రాజారావుకు లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ కొప్పురావూరి శ్రీనివాసు, ప్రొఫెసర్ మెంట శ్రీనివాసులు అభినందనలు తెలిపారు.

సాక్షి Tue, 06 December 2016
epaper.sakshi.com//c/15148804

www.namasthetelangaana.com/districts/kmm/
సోమవారం 12 | సెప్టెంబర్ | 2016
పేజీలు 16
నమస్తే తెలంగాణ
ఖమ్మం
గరిష్ఠం 30°C
కనిష్ఠం 22°C

## అంతర్జాతీయ పోటీలకు ఖమ్మం షార్ట్‌ఫిల్మ్



దర్శకుడు రాజారావు

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 11: అమెరికాలోని సౌత్‌ఫ్లోరిడా లో నిర్వహించనున్న అంతర్జాతీయ షార్ట్‌ఫిల్మ్ పోటీలకు నగరానికి చెందిన పగిడేపల్లి రాజారావు దర్శకత్వం వహించిన 'స్వచ్ఛ భారత్' షార్ట్‌ఫిల్మ్ ఎంపికైంది. అమెరికాలోని ఇండీవైస్ ఫిల్మ్‌ఫెస్ట్‌కు ఈఫిల్మ్ ఎంపికైంది. ఈసందర్భంగా దర్శకుడు రాజారావు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడి ఇచ్చిన స్వచభారత్ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని ఈ సినిమా చిత్రీకరించినట్లు తెలిపారు. చిన్నారులు ప్రిన్స్, జేసన్ నటులుగా పారిశుధ్యం, పరిశుభ్రతల ప్రాధాన్యతలను చాటారన్నారు. ఈచిత్రానికి సాంకేతిక సహకారం సినిమాటోగ్రఫీ తల్లాడ సాయికృష్ణ చేశారని, అమ్మ

నమస్తే తెలంగాణ బుధవారం
7 డిసెంబర్ 2016 | పేజీలు 20
గరిష్ఠం 32°C
కనిష్ఠం 16°C
నమస్తే ఖమ్మం
Wed, 07 December 2016
epaper.namasthetelangaana.com//c/15183873

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్ట్‌కు ఖమ్మం 'గుండె చప్పుడు'



ఖమ్మం కల్చరల్: అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌కు నగరానికి చెందిన యువ దర్శకుడు పగిడిపల్లి రాజారావు దర్శకత్వం వహించిన ' గుండె చప్పుడు' షార్ట్ ఫిల్మ్ రిజిస్టర్ అయినట్లు ఫెస్ట్ నిర్వాహకులు దర్శకుడికి మెయిల్ ద్వారా సమాచారం అందించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రం ప్రదర్శించనున్నారు. ఈ పోటీలో తుది ఎంపికను వచ్చే సంవత్సరం ఏప్రిల్‌లో ప్రకటించనున్నారు. అవయవదానం ఇతివృత్తంతో ఈ చిత్రం నిర్మించడం జరిగిందని దర్శకుడు రాజారావు తెలిపారు. ఈ చిత్రంలో ఖమ్మం కళాకారులు అల్లి శరత్, హరిత, ప్రిన్స్, రఘునందన్ పలు పాత్రలలో నటించి మెప్పించారన్నారు. ఈ చిత్రానికి నగరానికి చెందిన సూర్యం, రవిలు నిర్మాతలుగా వ్యవహరించారని, లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి కొప్పురావూరి శ్రీనివాస్, ప్రొఫెసర్ మెంట శ్రీనివాసురావుల సహకారంతో తాను ఈ చిత్రానికి దర్శకత్వం వహించినట్లు పేర్కొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 30 | జనవరి | 2017
పేజీలు : 12

## తెలంగాణ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



మన తెలంగాణా/ఖమ్మం కల్చరల్: తెలంగాణా కళాపరిషత్ ఖమ్మం వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో నిష్ఠా తులైన వారికి ఉగాది సందర్భంగా తెలంగాణా పురస్కారాలను అందించనున్నట్లు, దీనికి సంబంధించి అర్హత, ఆసక్తిగల వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలిపారు. సినిమా పరిశ్రమ, లఘుచిత్రాలు, నాటకరంగం, జానపదరంగం మొదలైన రంగాలకు చెందిన తెలంగాణా కళాకారుల నుండి ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఇటీవలే తెలంగాణా కళాపరిషత్ లోగోను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా ఆవిష్కరింపజేసినట్లు, దీనికి చక్కటి స్పందన లభించినట్లు పేర్కొన్నారు. ఇపుడు ఉగాది పురస్కారాల కోసం ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రులు కేటిఆర్, హరీష్‌రావులకు సపోర్టు చేయమని కోరుతూ లేఖలు రాసామని చెప్పారు. వారి నుండి తమకు అనుకూల స్పందన వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణా కళాకారులు 9440509770కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఎంపిక చేయబడిన 100మంది కళాకారుల వివరాలను మార్చి నెలలో ప్రకటిస్తామని, ఎలాంటి ఎంట్రీఫీజు లేదని తెలిపారు. ఫిబ్రవరి మొదటివారంలో తెలంగాణా పురస్కారాల బ్రోచర్, పోస్టర్‌ను విడుదలచేస్తామని చెప్పారు.

Mon, 30 January 2017
epaper.manatelangana.news//c/16459654

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం 16
బుధవారం 31 ఆగస్టు 2016

## 'స్వచ్ఛభారత్' లఘుచిత్రం షూటిం



లఘుచిత్రం చిత్రీకరిస్తున్న దృశ్యం

సాంస్కృతికం : రాజారావు పగిడిపల్లి దర్శకత్వంలో అమ్మర్ ఆర్ట్స్ పతాకంపై 'స్వచ్ఛభారత్' లఘుచిత్రం షూటింగ్ మంగళవారం ఖమ్మంలో జరిగింది. ప్రిన్స్, జేసన్ ముఖ్య తారాగణంగా నటించిన ఈ చిత్రాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిర్వహిస్తున్న లఘుచిత్ర పోటీకి పంపనున్నట్లు దర్శకుడు తెలిపారు. స్వచ్ఛభారత్ ఉద్దేశాన్ని, ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేలా నిర్మిస్తున్నామని అన్నారు. ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం రాజారావు పగిడిపల్లి, సినిమాటోగ్రఫీ సాయి, మేకప్ కిరణ్‌మయి, సాంకేతిక కారం సాయికృష్ణ వ్యవహరిస్తున్నారు.

సాక్షి 24|7
ఖమ్మం
బుధవారం 21-12-2016

## అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనకు 'స్వచ్ఛభారత్' లఘుచిత్రం



ఖమ్మం కల్చరల్ : ఖమ్మం నగరానికి చెందిన రాజారావు పగిడిపల్లి దర్శకత్వంలో రూపొందిన 'స్వచ్ఛ భారత్' లఘుచిత్రం స్పెయిన్‌లో జరుగుతున్న జోస్ ఫ్రాన్సిస్కో అంతర్జాతీయ చిత్ర ప్రదర్శనకు ఎంపికైంది. ఈ చిత్రం ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన స్వచ్ఛభారత్ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని రూపొందించానని రాజారావు తెలిపారు. చిత్రం లో జీసన్, ప్రిన్స్ అనే చిన్నారులిద్దరు అద్భుతంగా నటించి మెప్పించారన్నారు. 2017 జనవరి మొదటి వారంలో జరిగే పోటీల్లో ఈ చిత్రాన్ని ప్రదర్శిస్తారని, చిత్రానికి నిర్మాతలుగా సూర్యం, రవి, సినిమాటోగ్రాఫర్‌గా తల్లాడ సాయికృష్ణ వ్యవహరించారని వివరించారు.

సాక్షి Wed, 21 December 2016
epaper.sakshi.com//c/15505784



8-9 ఖమ్మం | శుక్రవారం | డిసెంబర్ | 23 | 2016 సాక్షి 24|7

బంగారు తెలంగాణ లఘుచిత్రం పోస్టర్

ఖమ్మం నగరం చర్చికాంపౌండ్‌కు చెందిన పగిడిపల్లి రాజారావు వృత్తిరీత్యా అధ్యాపకుడు. మక్కువతో ప్రవృత్తిగా కళారంగాన్ని ఎంచుకుని కొంతకాలం నాటకాల్లో నటించి, అనేక నాటికలకు దర్శకత్వం వహించారు. ప్రస్తుతం లఘుచిత్రాల నటుడిగా, దర్శకుడిగా మారి పలు సందేశాత్మక కథలను చిత్రీకరిస్తూ అంతర్జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులతో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. 'రాజారావు' పై ప్రత్యేక కథనం. - ఖమ్మం కల్చరల్

# చిత్రం చిన్నది.. భావన పెద్దది

## రాజారావు లఘుచిత్రాలకు అంతర్జాతీయ ఖ్యాతి

### నాటక రంగం నుంచి లఘుచిత్రం వైపు...

తొలుత 1990వ సంవత్సరంలో 'మంచం కింద మనిషి' అనే నాటకంతో నటుడిగా రేణుకుంట్ల చక్రవర్తి దర్శకత్వంలో స్టేజ్ నటుడిగా అరంగేట్రం చేసి, దర్శకుడిగా పలు నాటికలను ప్రదర్శించారు. ఇందులో 'దుర్యోధనుని మయసభ' అనే వన్‌యాక్ట్ నాటకానికి గాను ఆయనకు మంచి గుర్తింపు లభించింది. క్రమేణా నాటకలకు ఆదరణ తగ్గడంతో లఘుచిత్రాలపై మొగ్గుచూపి నటుడిగా, దర్శకుడిగా వ్యవహరిస్తూ సందేశాత్మక చిత్రాలను తెరకెక్కిస్తున్నాడు.

### పేరు తెచ్చిన లఘుచిత్రాల్లో కొన్ని...

- 'బంగారు తెలంగాణ రియాలిటీ షో' పేరుతో తెలంగాణ సమస్యలను సింబాలిక్‌గా చెప్పేందుకు ఈ చిత్రం ద్వారా రాజారావు చేసిన ప్రయత్నానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభించింది.
- కూతురిని కోల్పోయిన తండ్రి కథతో సైకలాజికల్ థ్రిల్లర్ 'నా జ్ఞాపకాలు' అనే లఘుచిత్రాన్ని నిర్మించి పలువురి ప్రశంసలు అందుకున్నారు.
- జిల్లాలోని ప్రముఖ నటీనటులు అల్లి శరత్, శ్రీలేఖ జంటగా 'రక్తదానం' చిత్రాన్ని తెరకెక్కించగా దానికి అంతర్జాతీయ ప్రదర్శనకు స్థానం దక్కింది. అమెరికాలోని ఇండస్ట్రీ బూస్ట్ ఫిల్మ్‌ఫెస్ట్ ఫైనల్, మెక్సికో ఫిల్మ్‌ఫెస్ట్ సెమీఫైనల్‌లో స్థానం దక్కింది.
- మనుషుల్లోని మానసిక సమస్యల గురించి వివరించే చక్కని కథతో 'అంతకుమించి' లఘుచిత్రానికి దర్శకత్వం వహించారు.
- అవయవదానం కాన్సెప్ట్‌తో 'గుండెచప్పుడు' పేరుతో ఒక అద్భుతమైన సందేశాత్మక చిత్రంగా ఖమ్మంలోని కళాకారులతో చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం 2017 కేన్స్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్ట్‌కు రిజిస్టర్ అయింది. అదేవిధంగా వేరే అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్ట్- ఆల్‌లైట్స్ ఇండియాలో అఫీషియల్ ఎంట్రీగా ఎంపికయింది. అమెరికాలోని ఫ్యాన్ బోయ్ ఫిల్మ్‌ఫెస్ట్‌లో ప్రదర్శనకు అర్హత సాధించింది. యాష్ ఆర్‌జీఎస్ క్రియేషన్స్ వారి బెస్ట్ మెసేజ్ ఓరియెంటెడ్ ఫిల్మ్ అవార్డు గెలుచుకుంది.
- ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు 'స్వచ్ఛభారత్' అనే సందేశాత్మక లఘుచిత్రాన్ని చిత్రీకరించగా అది అమెరికాలోని ఇండివైజ్ ఫిల్మ్‌ఫెస్ట్, జోస్‌ఫ్రాన్సిస్కో ఫిల్మ్ ఫెస్ట్‌కు అర్హత సాధించింది. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన ప్రిన్స్, జేసన్ అనే ఇద్దరు చిన్నారులు కూడా మంచి పేరు సంపాదించుకున్నారు.
- ప్రస్తుతం మనిషి జీవితంలో ఉన్న వివిధ దశలలో జరిగే మార్పులు సంక్లిష్టతలను ఆధారం చేసుకొని ఉద్వేగ భరిత కథా చిత్రాన్ని 'ఆల్ ద వరల్డ్ ఈజ్ ఏ స్టేజ్' అనే పేరుతో దర్శకత్వం వహిస్తున్నారు.
- తన సొంత లఘుచిత్రాల్లోనే కాకుండా ఇతరులు తెరకెక్కించిన చిత్రాల్లో సైతం నటిస్తున్నారు. వాటిలో 'బిస్కెట్ రాజా బిస్కెట్ రాణి' ఇది వంద ఎపిసోడ్‌లు ఉన్న వెబ్‌సిరీస్ చిత్రం. 'సినిమా సినిమా', 'రేను', 'స్టాప్ ర్యాగింగ్'లో నటిస్తున్నారు. రాజారావును హీరో శివబాలాజీతో పాటు ఇంకా పలువురు సినీ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

రక్తదానం లఘుచిత్రం పోస్టర్

రక్తదానం లఘుచిత్రంలోని నటీనటులతో రాజారావు

హీరో శివబాలాజీతో...

రక్తదానం లఘుచిత్రంలోని నటీనటులతో రాజారావు

### ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మరిన్ని అద్భుతాలు..

ప్రస్తుతం నేను జిల్లాలోని లక్ష్య ఇంజినీరింగ్ కాలేజీలో అధ్యాపకునిగా పనిచేస్తూనే సందేశాత్మక లఘుచిత్రాలకు దర్శకత్వం వహిస్తూ, నటుడిగా ఉన్నాను. ఇప్పటివరకు విడుదలైన చిత్రాలన్నీ అంతర్జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించడంతోపాటు యూట్యూబ్‌లో మంచి ఆదరణ వచ్చింది. ప్రభుత్వం సహకారం అందిస్తే కళారంగంలో అద్భుతాలు చేసి చూపిస్తాను. -రాజారావు, లఘుచిత్రాల దర్శకుడు

సాక్షి 24|7 ఖమ్మం శుక్రవారం 23-12-2016

నమస్తే తెలంగాణ ఖమ్మం
ఆదివారం 2, జూలై 2017

'బాహుబలి'

## లఘు చిత్రం ప్రారంభం...



షూటింగ్‌లో పాల్గొన్న నటులు

ఖమ్మం కల్చరల్ : తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో
గొప్పతనాన్ని చాటడానికి 'బాహుబలి' పేరుతో శనివార
లఘు చిత్రం షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భం
షత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, దర్శకుడు పగిడిపల్లి రాజారా
డుతూ పాశ్చాత్య పోకడకి అలవడి తెలుగు మమకారా
కుంటున్న నేపథ్యంలో ఈ చిత్రం ఎందరినో ఆలోచి
న్నారు. మాస్టర్ ట్రైనర్ జె రమణరాజు, జావేద్, నవీన్, ఫ
శేఖర్‌లు పలు పాత్రలలో నటించనున్నట్లు తెలిపారు.
గ్రాఫిక్స్, బ్యాక్‌డ్రాప్‌తో చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు ఆయన

ఆంధ్రజ్యోతి 16 ఖమ్మ
ఆదివారం 2 జూలై 2017

## 'ఖమ్మంలో బాహుబలి' లఘుచిత్రం ప్రారంభ

సాంస్కృతికం: తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో మాతృభాష గొప్పతనాన్ని చాటిచెబుతూ శనివారం ఖమ్మంలో బాహుబలి లఘుచిత్రాన్ని చిత్రీకరించారు. మాస్టర్ ట్రైనర్ రమణరాజు, జావెద్, నవీన్, ఫణి, సాయి శేఖర్, కోటి ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి పగిడిపల్లి రాజారావు దర్శకత్వం
గొప్పతనాన్ని చాటే
త్రం బ్యాక్‌డ్రాప్‌లో
ఈ చిత్ర నిర్మాణం
స్తున్నారు.



లఘుచిత్రం బృందం

సాక్షి 24|7
ఖమ్మం ఆదివారం 2-7-2017

### 'బాహుబలి' లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం

ఖమ్మంకల్చరల్: మాతృభాష గొప్పతనాన్ని తెలియజేసేందుకు 'బాహుబలి' పేరుతో ఖమ్మం నగరంలో తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో లఘుచిత్రాన్ని చిత్రీకరిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు, దర్శకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. నేటి సమాజంలో మాతృభాష ఆవశ్యకత ఎంతగా ఉందో ప్రతి ఒక్కరికీ తెలియాలని, ఆ నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు ఆయన వివరించారు. జె.రమణరాజు, ఫణి,

ఖమ్మం వార్త
ఆదివారం, 2 జూలై 2017 16 పేజీలు



### "బాహుబలి" లఘుచిత్రం చిత్రీకరణ

ఖమ్మం కల్చరల్,జూలై1 ప్రభాతవార్త: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో మాతృభాష గొప్పతనాన్ని గురించి తెలియజేసే లఘుచిత్రం "బాహుబలి" లఘుచిత్రం షూట్ శనివారం ఖమ్మంలో చిత్రీకరించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ జె.రమణరాజు,జావేద్,నవీన్,ఫణి,సాయి,శేఖరు,కోటి ముఖ్య పాత్రలలో నటించిన ఈ చిత్రం షోకు పగిడిపల్లి రాజారావు దర్శకత్వం వహించారు. ఇంగ్లీష్ ప్రాముఖ్యతను తెలుపుతూనే మాతృభాష గొప్పతనాన్ని చాటే విధంగా బాహుబలి చిత్రం బ్యాక్ డ్రాప్‌లో అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఈ చిత్ర నిర్మాణం ఉంటుందని దర్శకుడు రాజారావు తెలిపారు.

Journalism first!
ఆదివారం | 2 జూలై 2017 |

## బాహుబలి లఘుచిత్రం ప్రారంభం



లఘుచిత్రం షూటింగ్

ఖమ్మం కల్చరల్, జూలై 1(కెఎన్ఎన్): మాతృభాష ఔన్నత్యాన్ని తెలియజేస్తూనే ఆంగ్లబాష అవశ్యకతను వివరిస్తూ బాహుబలి లఘు చిత్రం నిర్మాణం శనివారం ఖమ్మం నగరంలో జరిగింది. తెలంగాణ కళాపరిషత్ ఛైర్మన్ పగిడిపల్లి రాజా రావు దర్శకత్వంలో నిర్మిస్తున్న ఈ లఘు చిత్రంలో రమణరాజు, జావేద్, నవీన్, ఫణీ, సాయి, శేఖర్ నటిస్తున్నారు. ఆంగ్లభాష మోజులో తెలుగు బాషను నిర్లక్ష్యం చేయకూడదనే ఇతి వృత్తంతో ఈ చిత్ర నిర్మాణం ఉంటుందని డైరెక్టర్ రాజారావు తెలియజేశారు.

మన తెలంగాణ
ఖమ్మం భద్రాద్రి
www.manatelangana.news
1982 ఆదివారం | 02 | జూలై | 2017 పేజీలు : 12

## ఖమ్మంలో 'బాహుబలి' లఘుచిత్రం షూటింగ్ ప్రారంభం



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తల్లి ఉగ్గుపాలతో రంగరించి ముద్దుముద్దుగా నేర్పే మాతృభాష ఔన్నత్యాన్ని తెలియజేస్తూ తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 'బాహుబలి' లఘుచిత్రం షూటింగ్ శనివారం ఖమ్మం నగరంలో ప్రారంభమైంది. యువ సినీదర్శకుడు పగిడిపల్లి రాజారావు ఈ లఘుచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ భాష ఇంగ్లీష్ అవసరాన్ని చాటుతూనే మనం మన మాతృభాషను ఎప్పటికీ మరువరాదన్న సందేశంతో ఈ చిత్రం నిర్మిస్తున్నట్లు చెప్పారు. అద్భుతమైన గ్రాఫిక్స్‌తో, మన నేటివిటీకి తగ్గ చిత్రీకరణతో ఈ లఘుచిత్రం రూపొందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లోని ముఖ్య ప్రాంతాల్లో చిత్రీకరణ చేస్తామని చెప్పారు. పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతీ సంప్రదాయాలను ఎలా మరిచిపోతున్నామో, దాని పర్యవసానం ఎలా ఉంటుందో ఈ లఘుచిత్రంలో చూపిస్తున్నట్లు చెప్పారు. మాస్టర్ ట్రైనర్ జె, రమణరాజు, జావేద్, నవీన్, ఫణి, సాయి, శేఖర్‌లు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారని చెప్పారు. ఈ లఘుచిత్ర నిర్మాణానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నట్లు తెలియజేసారు. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేస్తామని వివరించారు.



సోమవారం 19, జూన్ 2017 ntnews.com ntkhammam.com
నమస్తే తెలంగాణ
ఖమ్మం

# సినీదర్శకునిగా రాణిస్తున్న 'పగిడిపల్లి'

- తెలంగాణపై మమకారంతో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు
- పలు షార్ట్‌ఫిల్మ్‌ల నిర్మాణం..
- అవార్డులను దక్కించుకున్న రాజారావు

**మయూరిసెంటర్ :** తెలంగాణ రాష్ట్రంపై ఉన్న అభిమానం, మమకారంతో తెలంగాణ కళాపరిషత్ సంస్థను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను నెలకొల్పుతూ పలు షార్ట్‌ఫిల్మ్‌లను రూపొందించి అవార్డులను దక్కించుకున్నాడు పగిడిపల్లి రాజారావు. ఖమ్మం జిల్లా కేంద్రానికి రాజారావు అనేక సేవా కార్యక్రమాలను నిర్వర్తిస్తూ రక్తదానం అనే అంశంపై షార్ట్‌ఫిల్మ్‌ను రూపొందించి అవార్డులను దక్కించుకున్నాడు. తెలంగాణ ఉగాది పురస్కారాలను ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, పద్మశ్రీ దరిపల్లి రామయ్యల చేతుల మీదుగా సుమారు 100 మంది కళాకారులకు ఉగాది పురస్కారాలను సంస్థ ఆధ్వర్యంలో అదింపచేశారు. యువతకు అవగాహన కల్పిస్తూ సమాజానికి తోడ్పాటును అందించే అంశాలతో సమాజాన్ని జాగృతం పరుస్తూ అనేక షార్ట్‌ఫిల్మ్‌లను రూపొందించాడు. షార్ట్‌ఫిల్మ్‌లు తీసిన అనుభవంతో ది రైజ్ ఆఫ్ తెలంగాణ అనే సినిమాకు స్వీయ దర్శకత్వం వహించి నిర్మిస్తున్న చిత్రానికి ఖమ్మం జిల్లా ప్రజలు రాజారావు కృషిని అభినందిస్తున్నారు. రాజారావు నిర్మించిన షార్ట్‌ఫిల్మ్‌లకు ఐక్యరాజ్య సమితి నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సి అవార్డు, కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా అవార్డు, కేంద్ర ప్రభుత్వం సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డులను సొంతం చేసుకున్నాడు. తెలంగాణ ఖ్యాతి, ఔన్నత్యాన్ని చాటుతూ.. బంగారు తెలంగాణ సాధన దిశగా తన చిత్ర ఇతి వృత్తాన్ని మలుచుకుని ది రైజ్ ఆఫ్ తెలంగాణ సినిమాను రూపొందిస్తున్నారు. జిల్లా వాసి రాజారావు దర్శకత్వంలో రాణించాలని జిల్లా వాసులు కోరుతున్నారు.



రాజారావు రూపొందించిన షార్ట్‌ఫిల్మ్‌ల దృశ్యాలు...

Mon, 19 June 2017
epaper.ntnews.com//c/19902265

నమస్తే తెలంగాణ
ఖమ్మం
వాతావరణం గరిష్ఠం 34° కనిష్ఠం 21°
సోమవారం 26, జూన్ 2017 ntnews.com ntkhammam.com పేజీలు : 2

## కళాపరిషత్ ఆధ్వర్యంలో దసరా సంబురాలు

మయూరిసెంటర్, జూన్ 25: తెలంగాణ కళాపరిషత్ సంస్థ ఆధ్వర్యంలో రానున్న దసరాకు వారం రోజుల పాటు తెలంగాణ దసరా సంబురాలు ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ దర్శకుడు పగిడిపల్లి రాజారావు అన్నారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కళా, సాహితీ, సేవ, మీడియా రంగాలలో కృషి చేసిన 30 మంది ప్రముఖులకు తెలంగాణ కళాపరిషత్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్, జాతీయ అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ దసరా సంబురాల్లో ఏడవ రోజున భక్తరామదాసు కళాక్షేత్రంలో వెయ్యి మంది కళాకారులతో కళాకారుల మహా సమ్మేళనం కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయడుదతాయన్నారు. ఈకార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారిని ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. ఆసక్తి గల కళాకారులు అవార్డులను పొందగోరే వారు 9440509770కు సంప్రదించాలని సూచించారు. ఎంపిక ఆధారంగా ఆయా రంగాలలో నిష్ణాతులను బట్టి అవార్డుల పంపిణీ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కళాపరిషత్ సేవా విభాగం ఇన్‌చార్జి రమణరాజు, సారథి సభ్యుడు బాబు, జానపద కళాకారుడు రాకేష్, మల్లన్న, కళాపరిషత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పగిడిపల్లి రాజారావు

Mon, 26 June 2017
epaper.ntnews.com//c/20071473

సాక్షి 24|7
ఖమ్మం సోమవారం 26-6-2017

## తెలంగాణ కళాపరిషత్ దసరా సంబరాలు



మాట్లాడుతున్న పగిడిపల్లి రాజారావు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో రానున్న దసరా పండగను పురస్కరించుకుని వారం రోజుల పాటు తెలంగాణ దసరా సంబరాలు నగరంలో నిర్వహిస్తున్నట్లు తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. ఆదివారం మయూరిసెంటర్‌లోని స్టార్ అకాడమీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కళా, సాహితీసేవ, మీడియా రంగాల్లో కృషి చేసిన 30 మంది ప్రముఖులకు తెలంగాణ కళాపరిషత్ లైఫ్‌టైం అచీవ్ మెంట్, ఇంటర్నేషనల్, జాతీయ అవార్డులను ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అందుకు గాను అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తామని వివరించారు. భక్తరామదాసు కళాక్షేత్రంలో సుమారు వెయ్యిమంది కళాకారులతో మహాసమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారిని ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తున్నామని వివరించారు. సమావేశంలో కళాపరిషత్ సేవా విభాగం ఇన్‌చార్జ్ రమణరాజు, సారధి సభ్యుడు కొంపల్లి బాబు, జానపద కళాకారుడు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఖమ్మం Mon, 26 June 2017
epaper.sakshi.com/

ఆంధ్రప్రభ Estd. 1938 Journalism first!
ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 26 జూన్ 2017
Mon, 26 June 2017
epaper.prabhanews.com//c/20071689

## తెలంగాణ కళా పరిషత్ దసరా సంబురాలు

ఖమ్మం కల్చరల్, జూన్25(ప్రభన్యూస్) : తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో వచ్చే విజయదశమి పర్వదినంకు వారం రోజులు సంబురాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ కళా పరిషత్ చైర్మెన్ రాజారావు తెలియజేశారు. దసరా సంబురాల్లో వివిధ సాహితి సంస్కృతిక అంశాలలో ప్రతిభ చూపిన వారికి అవార్డులు ప్రధానం జరుగుతుందన్నారు. తెలంగాణ కళా, సాహితి, సేవ, మీడియా రంగాలలో కృషి చేసిన 30 మంది ప్రముఖులకు తెలంగాణ కళాపరిషత్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సంబురాల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు కేవి రమణాచారి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ఆయన తెలిపారు.



మాట్లాడుతున్న రాజారావు

Mon, 26 June 2017
epaper.prabhanews.com//c/20071678

వార్త
తెలుగు జాతీయ దినపత్రిక WWW.VAARTHA.COM
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం, 26 జూన్ 2017 16 పేజీలు
epaper.vartha.com

## తెలంగాణ దసరా సంబురాలు

ఖమ్మం కల్చరల్, జూన్ 25 ప్రభాతవార్త

తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో రానున్న దసరా పండుగకు వారం రోజులు పాటు "తెలంగాణ దసరా సంబురాలు" ఖమ్మం పట్టణంలో పలు సాంస్కృతిక సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు అన్నారు. ఆదివారం స్థానిక మయూరి సెంటర్‌లోని స్టార్ అకాడమి లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కళా, సాహితి, సేవ, మీడియా రంగాలలో కృషి చేసిన 30మంది ప్రముఖులకు తెలంగాణ కళాపరిషత్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డ్స్,ఇంటర్నేషనల్ అవార్డులు,జాతీయ అవార్డులు ఇవ్వనున్నామని, వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ దసరా సంబురాలలో 7వ రోజున భక్తరామదాసు కళాక్షేత్రం లో 1000మంది కళాకారులతో కళాకారుల మహా సమ్మేళనం కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ప్రభుత్వ సలహాదారు కె.వి రమణాచారి ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాపరిషత్ సేవా విభాగంలో ఇంచార్జ్ రమణరాజు, సారథి సభ్యుడు కొంపల్లి బాబు, జానపదకళాకారుడు రాకేష్, ఖమ్మంమల్లన్న కళాపరిషత్ సభ్యులు పాల్గొన్నారు. అవార్డుల కొరకు దరఖాస్తు చేయువారు 9440509770 నంబర్‌ను సంప్రదించాలని, టికెకళాపరిషత్‌కు మెయిల్ చేయాలని కోరారు.



వార్త Mon, 26 June 2017
epaper.vaartha.com//c/20071736

ఆంధ్రజ్యోతి
12 ఖమ్మం
సోమవారం 26 జూన్ 2017

## తెలంగాణ దసరా సంబురాలు

ఖమ్మంసాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ ఆధ్వర్యంలో వారంరోజులపాటు తెలంగాణ దసరా సంబురాలు ఖమ్మంలో నిర్వహించనున్నట్లు తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కళా, సాహితీ సేవా, మీడియా రంగాలలో కృషిచేసిన 30 మంది ప్రముఖులకు తెలంగాణ కళాపరిషత్ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు, ఇంటర్నేషనల్ అవార్డ్, జాతీయ అవార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ఆయా రంగాల వారి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ దసరా సంబురాలు ఏడో రోజున భక్తరామదాసు కళాక్షేత్రంలో వెయ్యిమంది కళాకారులతో కళాకారుల మహాసమ్మేళనం ఉంటుందన్నారు. కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్, ప్రభుత్వ సలహాదారుడు కేవీ రమణాచారిని ముఖ్య అతిథులుగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కళాపరిషత్ సేవావిభాగ ఇన్‌చార్జి రమణరాజు, బాబు, రాకేష్, మల్లన్న పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Mon, 26 June 2017
epaper.andhrajyothy.com//c/20071622

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news

## కళాపరిషత్ ఆధ్వర్యంలో 'దసరా సంబరాలు'



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : ...



సాక్షి 24|7

ఖమ్మం బుధవారం 3-5-2017

## రాజారావుకు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ' అవార్డు

ఖమ్మంకల్చరల్:నగరానికి చెందిన పగిడిపల్లి రాజా రావుకు భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌లెన్సీ బ్రాడ్‌కాస్టింగ్ వారు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ' అవార్డును మంగళవారం అందించారు. ఆయన దర్శకత్వం వహించిన స్వచ్ఛభారత్ లఘు చిత్రానికి అవార్డును అందజేశారు. ఈ చిత్రం అమెరికాలో జరుగుతున్న మియామీ ఎపిక్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. ఆగస్టు 24న యూఎస్‌ఎలో ప్రదర్శించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్ పిలుపులో భాగంగా ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించేందుకు ఈ లఘుచిత్ర నిర్మాణం జరిపినట్లు రాజారావు చెప్పారు. అమ్ములు ఆర్ట్స్ బేనర్‌పై సూర్యం నిర్మాతగా ఈ సినిమాలో ప్రిన్స్, జేష్ నటించారని వివరించారు. ఈ సందర్భంగా రాజారావును పలువురు అభినందించారు.

పగిడిపల్లి రాజారావు

సాక్షి Wed, 03 May 2017



ఆంధ్రజ్యోతి

12 ఖమ్మం

సోమవారం 1 మే 2017

## రాజారావుకు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ' అవార్డు

ఖమ్మంసాంస్కృతికం: ఖమ్మం నగరా నికి చెందిన పగిడిపల్లి రాజారావుకు భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ ఎక్స్‌లెన్సీ బ్రాడ్ కాస్టింగ్ వారు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ' అవార్డు అందించారు. ఆయన దర్శకత్వం వహించిన స్వచ్ఛభారత్ లఘుచిత్రానికి ప్రశంసగా అందజేశారు. ఈ చిత్రం అమెరికాలో జరుగుతున్న మియామీ ఎపిక్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో సెమీఫైనల్‌కి అర్హత సాధించింది. ఆగస్టు 24న యూఎస్‌ఎలో ప్రదర్శించనున్నారు. ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛభారత్ పిలుపులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రదర్శించేందుకు ఈ లఘు చిత్ర నిర్మాణం జరిపినట్లు చెప్పారు. అమ్ములు ఆర్ట్స్ బ్యానర్‌పై సూర్యం నిర్మాతగా ప్రిన్స్, జేష్ నటించారని వివరించారు. ఈ సందర్భంగా రాజారావును పలువురు అభినందించారు.

రాజారావు (ఫైల్)

ఆంధ్రజ్యోతి Mon, 01 May 2017 epaper.andhrajyothy.com//c/18705722



सत्यमेव जयते

Ministry of Information & Broadcasting
Government of India

*This certificate of excellence*

is awarded to *Raja Rao Pagidipalli*

for participating at

the Swachh Bharat Short Film Festival Competition
2nd October 2016, New Delhi.

Presented by the
Ministry of Information and Broadcasting
and
National Film Development Corporation Ltd.

Col. Rajyavardhan Rathore (Retd.), AVSM
Hon'ble Minister of State
for Information & Broadcasting

Sh. M. Venkaiah Naidu
Hon'ble Minister
for Information & Broadcasting

NFDC
cinemas of india



మన తెలంగాణ

స్తంభాద్రి భద్రాద్రి

www.manatelangana.news

సోమవారం | 01 | మే | 2017 పేజీలు : 12

## రాజారావుకు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' ప్రధానం

మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : ఖమ్మం నగరానికి చెందిన యువ సినీదర్శకుడు, సామాజిక సేవకుడు, కళాసంస్థ నిర్వాహకులు పగిడిపల్లి రాజారావుకు భారత ప్రభుత్వం సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ వారు 'సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్' అందజేసారు. రాజారావు నిర్మించి, దర్శకత్వం వహించిన 'స్వచ్ఛభారత్' లఘు చిత్రానికి గాను ఈ ఉత్తమ ప్రశంస అందుకున్నారు. ఇప్పటికే పలు అంతర్జాతీయ వేదికలపై ప్రదర్శనకు ఈ చిత్రం ఎంపికైన విషయం తెలిసిందే. అంతేకాక త్వరలో అమెరికాలో జరిగే మియామి ఎపిక్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఈ చిత్రం అర్హత సాధించింది. 2017 ఆగష్టు 24న ఈ చిత్రం యుఎస్‌ఎలో ప్రదర్శింపబడనుంది. ప్రధాని నరేంద్రమోడి పిలుపు మేరకు ప్రపంచ వ్యాప్తంగా స్వచ్ఛభారత్ విలువను చాటిచెప్పేందుకు ఈ చిత్రాన్ని నిర్మించినట్లు చెప్పారు. అమ్మల్ ఆర్ట్స్ బ్యానర్‌పై నిర్మించిన ఈ చిత్రానికి సూర్యం నిర్మాతగా, తల్లాడ సాయికృష్ణ సినిమాటోగ్రఫీ వ్యవహరించారు. ముఖ్యపాత్రల్లో ప్రిన్స్, జేసల్ నటించారు. సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అందుకున్నందుకు రాజారావును పలువురు అభినందించారు.

Mon, 01 May 2017 epaper.manatelangana.news//c/18705674

సాక్షి 24|7
ఖమ్మం
సోమవారం 8-5-2017

## అవార్డు అందుకున్న రాజారావు


అవార్డు అందుకుంటున్న రాజారావు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, లఘు చిత్రాల దర్శకుడు, సామాజికవేత్త పగిడిపల్లి రాజారావు ఈ నెల 6వ తేదీన బెంగళూరులో జరిగిన గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్‌లో 'నోబుల్ ఆర్డర్ ఆఫ్ రికార్డ్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్స్' అవార్డును అందుకున్నారు. కళాపరిషత్ తరఫున చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలకు ఈ అవార్డును ఆయనకు అందించారు. కాగా, ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్ డాక్టర్ హెచ్‌వీ శివప్ప, రాయల్ అకాడమీ ఆఫ్ గ్లోబల్ పీస్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా రాజారావు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజారావును డాక్టర్ కాపూరి శ్రీనివాస్, పేరిని వేణుగోపాల్, కళాపరిషత్ కన్వీనర్ నల్ల రాకేష్ అభినందించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
12 ఖమ్మం
సోమవారం 8 మే 2017

## రాజారావుకు ఎక్సలెన్స్ అవార్డు అందజేత


అవార్డు స్వీకరిస్తున్న రాజారావు

ఖమ్మం సాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు ఐక్య రాజ్యసమితి, గ్లోబల్ కం పాక్ట్, యుఎస్ఏ అనుబంధమైన కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా వారు నోబుల్ ఆర్డర్ ఆఫ్ రికార్డ్స్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించారు. ఈనెల బెంగుళూరులో జరిగిన అవార్డుల బహుకరణలో ప్లానింగ్ కమిషన్ అడ్వయిజర్ డా.హెచ్‌ఈ. శివప్ప రాయల్ అకాడమీ ఆఫ్ గ్లోబల్ పీస్ డైరెక్టర్ డా.ఏలూరి శ్రీని వాసరావు చేతులమీదుగా అవార్డును అందజేశారు. కళారంగానికి చేసు_న్న సేవలను గుర్తించి రాజారావుకు ఈ అవార్డు అందజేశారు. ఉగాది పురస్కారాలను ఒకేవేదికపై 150 మందిని సన్మానించడం ఒక రికార్డుగా గుర్తించినట్టు కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియ వారు పేర్కొన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
సోమవారం | 08 | మే | 2017 పేజీలు : 12

## బెంగళూరులో 'హ్యూమన్ ఎక్సలెన్సీ' అవార్డు అందుకున్న రాజారావు



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావును ఐక్యరాజ్యసమితి గ్లోబల్ కంపాక్ట్ ( యుఎస్ఏ అనుబంధ సంస్థ) ఆదివారం రాత్రి బెంగుళూరులో జరిగిన గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్‌లో 'నోబుల్ ఆర్డర్ ఆఫ్ రికార్డ్స్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ' అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్రణాళిక శాఖ సలహాదారు డాక్టర్ హెచ్‌వి శివప్ప, రాయల్ అకాడమీ గ్లోబల్ పీస్ డైరక్టర్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందుకున్నారు. తెలంగాణ కళాపరిషత్ ద్వారా కళారంగానికి చేస్తున్న సేవలను గుర్తించి పగిడిపల్లి రాజారావుకు ఈ అవార్డును అందజేసారు. తెలంగాణ ఉగాది పురస్కారాల పేరిట 150 మంది కళాకారులను ఒకే వేదికపై గౌరవించటం ఒక రికార్డుగా గుర్తించినట్లు కల్చరల్ ఆఫ్ బుక్ రికార్డ్స్ ఇండియా వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ ప్రతిష్టాత్మంగా అందించే ఈ అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. తన తెలంగాణ కళాపరిషత్ ద్వారా భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేసి కళామతల్లి సేవలో ముందుకుసాగుతానని చెప్పారు. ఈ సందర్భంగా రాజారావును డాక్టర్ కాపూరి శ్రీనివాస్, డాక్టర్ పేరిని వేణుగోపాల్, కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్లా రాకేష్ లు అభినందించారు.

Mon, 08 May 2017
epaper.manatelangana.news//c/19081883

ఖమ్మం
వార్త
సోమవారం, 8 మే 2017 16 పేజీలు

## రాజారావుకు హ్యూమన్ ఎక్సలెన్స్ అవార్డు

ఖమ్మం కల్చరల్,మే7 (ప్రభాతవార్త):
తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు



ఐక్యరాజ్యసమితి గ్లోబల్ కంపాక్ట్ అమెరికా అనుబంధమైన కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా వారు బెంగుళూరులో జరిగిన "గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్" "నోబెల్ ఆర్డర్ ఆఫ్ రికార్డ్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్స్" అవార్డుతో సత్కారించారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డును ప్లానింగ్ కమీషన్ అడ్వైజర్ డాక్టర్ హెచ్‌వి.శివప్ప,రాయల్ అకాడమి ఆఫ్ గ్లోబల్ పీస్ డైరెక్టర్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. తెలంగాణ కళాపరిషత్ ద్వారా కళారంగాన్ని చేస్తున్న సేవలను గుర్తించి పగిడిపల్లి రాజారావుకు ఈ అవార్డును అందజేశారు. తెలంగాణ ఉగాది పురస్కారాలు నిర్వహించి 150మంది కళాకారులను ఒకే వేదికపై సన్మానించడం ఒక రికార్డుగా గుర్తించినట్లు కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా వారు తెలిపారు. ఈ సందర్భంగా రాజారావును డాక్టర్ కాపూరి శ్రీనివాస్, పేరిని వేణుగోపాల్,కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

వార్త Mon, 08 May 2017
epaper.vaartha.com//c/19081669

నమస్తే ఖమ్మం
నమస్తే తెలంగాణ | బుధవారం 26, ఏప్రిల్ 2017 | పేజీలు : 20
www.ntnews.com

## కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాలో రాజారావు...

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్25 : ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న అమెరికాకు చెందిన అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ సంస్థ ఖమ్మంకు చెందిన ఖమ్మం కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు అరుదైన అవార్డుకు ఎంపిక చేసింది. కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాతో పాటు, నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డును అందుకోనున్నారు. వచ్చే నెల 6న బెంగుళూరులో జరుగనున్న గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్‌లో ఈ పురస్కారాన్ని ఆయన అందుకోనున్నారు. తెలంగాణ కళా, సాంస్కృతిక రంగ వైభవానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం, సందేశాత్మక లఘు చిత్రాలు నిర్మించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో ఓవర్సీస్ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేయనుంది. ఈమేరకు సంస్థ సీఈఓ ఏలూరి సునీత అవార్డు లేఖను రాజారావుకు అందజేశారు. అరుదైన అవార్డుకు ఎంపికైన రాజారావును ఇంటర్నేషనల్ రిలేషన్స్ కౌన్సిలర్ జనరల్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు, కళా పరిషత్ జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్, సభ్యులు అభినందించారు.


అవార్డు లేఖను రాజారావుకు అందజేస్తున్న సునీత..

సాక్షి 24|7
ఖమ్మం | మంగళవారం 25-4-2017

## కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో రాజారావు


అర్హత పత్రాన్ని అందుకుంటున్న రాజారావు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు, సినీ, లఘుచిత్రాల దర్శకుడు పగిడిపల్లి రాజారావుకు కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాలో చోటుతో పాటు నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డు వరించింది. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, అమెరికా సంస్థ వారు ఈ అవార్డును రాజారావుకు వచ్చే నెల 6వ తేదీన బెంగుళూరులో జరగబోయే గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్‌లో ఇవ్వనున్నారు. తెలంగాణ కళాపరిషత్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలకు, సందేశాత్మక లఘుచిత్రాలను నిర్మించినందుకు ఈ అవార్డు వరించిందని రాజారావు తెలిపారు. కాగా, అందుకు సంబంధించిన అర్హత పత్రాన్ని సోమవారం సంస్థ సీఈఓ డాక్టర్ ఏలూరి సునీత ఆయనకు అందజేశారు. రాజారావుకు అవార్డు రావడంపై ఇంటర్నేషనల్ డిప్లమాటిక్ రిలేషన్స్ కౌన్సిలర్ జనరల్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు, కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్లరాకేష్ సహా పలువురు అభినందనలు తెలిపారు.

సాక్షి Tue, 25 April 2017
epaper.sakshi.com//c/18557691

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
మంగళవారం | 25 | ఏప్రిల్ | 2017 | పేజీలు : 12

## రాజారావుకు 'కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా' అవార్డు



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: ఖమ్మం నగరానికి చెందిన తెలంగాణా కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు 'కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా' అవార్డు లభించింది. తెలంగాణా కళాపరిషత్ ప్రారంభం నుండి ఆయన చేసిన సేవలకు గాను 'కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా'లో స్థానం లభించింది. అంతేకాదు నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డుకు కూడా ఆయన ఎంపికయ్యారు. ఐక్యరాజ్యసమితికి అనుబంధంగా ఉన్న అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ (అమెరికా) సంస్థ వారు ఇచ్చే ఈ అవార్డును మే నెల 6వ బెంగుళూరులో అందజేయనున్నారు. అక్కడ ఆ రోజు జరిగే గ్లోబల్ పీస్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ అత్యున్నత అవార్డు అందుకోనున్నారు. తెలంగాణా కళాపరిషత్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రధానం, సందేశాత్మక లఘుచిత్రాల నిర్మాణం, వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా విద్యార్థులకు ఉత్తమ విలువల బోధన,శిక్షణ, అనాధ ఆశ్రమంలో, వృద్ధాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించటం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డులకు ఎంపిక చేసినట్లు రాజారావు తెలిపారు. ఆ సంస్థ సిఇవో డాక్టర్ ఏలూరి సునీత అకాడమీ ఆఫ్ గ్లోబల్ పీస్(యుఎస్ఎ) వారి లేఖను రాజారావుకు అందజేసారు. రెండు అవార్డులు పొందినందుకుగాను రాజారావును ఇన్టర్నేషన్ డిప్లొమాటిక్ రిలేషన్ కౌన్సిలర్ జనరల్ డాక్టర్ ఏలూరి శ్రీనివాసరావు, తెలంగాణ కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్లా రాకేష్‌లు అభినందనలు తెలిపారు.

Tue, 25 April 2017
epaper.manatelangana.news//c/18557902

ఆంధ్రజ్యోతి ANDHRAJYOTHY
16 ఖమ్మం
మంగళవారం 25 ఏప్రిల్ 2017

## కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డులో రాజారావుకు చోటు

సాంస్కృతికం: తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియాలో చోటు లభించింది. అదేవిధంగా నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డు వచ్చింది. ఐక్యరాజ్య సమితికి అనుబంధంగా ఉన్న అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్, అమెరికా సంస్థ వారు మే 6వ బెంగుళూరులో జరిగే గ్లోబల్ ఆఫీస్ కాన్ఫరెన్స్‌లో ఈ అవార్డుతో సత్కరించనున్నారు. తెలంగాణ ఉగాది పురస్కారాలు లఘుచిత్రాల ద్వారా సందేశాత్మక చిత్రాలను రాజారావు నిర్మించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి సేవల్ని గుర్తించి ప్రతిష్ఠాత్మక కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇండియాలో పగిడిపల్లి రాజారావుకు స్థానం కల్పించారు. సంస్థ సీఈవో డాక్టర్


సర్టిఫికెట్ అందుకుంటున్న రాజారావు

ఏలూరి సునీత, అకాడమీ ఆఫ్ గ్లోబల్ పీస్ (యుఎస్ఏ) వారు లేఖను రాజారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ డిప్లమాటిక్ రిలేషన్స్ కౌన్సిలర్ జనరల్ డా. శ్రీనివాసరావు ఏలూరి, కళాపరిషత్ జిల్లా కన్వీనర్ నల్ల రాకేష్ తదితరులు హర్షం వ్యక్తంచేశారు.

Tue, 25 April 2017

ఖమ్మం వార్త
మంగళవారం, 25 ఏప్రిల్ 2017 | 16 పేజీలు

## కళాపరిషత్‌కు హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డు

ఖమ్మం కల్చరల్,ఏప్రిల్24 ప్రభాతవార్త



ఐక్యరాజ్యసమితికి అను బంధంగా ఉన్న అకాడమి ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ అమెరికా సంస్థ వారు తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడపల్లి రాజారావును నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్సలెన్సీ అవార్డుకు ఎంపిక చేశారు. మే 6న బెంగుళూరులో జరుగుతున్న గ్లోబల్ పీస్ ఫ్రెన్స్‌లో అత్యున్నత అవార్డుతో సత్కరించనున్నారు. కళాపరిషత్ చేస్తున్న వలను, తెలంగాణ ఉగాది పురస్కారాలను, లఘు చిత్రాల ద్వారా దేశాత్మక చిత్రాలను నిర్మించడం వ్యక్తిత్వ వికాస నిపుణిగా విద్యార్థులను ర్చిదిద్దడం వంటి సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు. వార్డుకు ఎంపిక చేసిన లేఖను అకాడమి ఆఫ్ గ్లోబల్ పీస్ (అమెరికా) సంస్థ ఓ. ఏలూరి సునీత రాజారావుకు అందజేశారు. ఈ అవార్డుకు ఎంపికైనా జారావును ఇంటర్నేషనల్ డిప్లమాటిక్ రిలేషన్స్ జనరల్ డాక్టర్ ఏలూరి నివాసరావు, కళాపరిషత్ జిల్లా కన్వీనర్ రాకేష్ శుభాకాంక్షలు తెలిపారు.

Tue, 25 April 2017
epaper.vaartha.com//c/18557974



నమస్తే తెలంగాణ మంగళవారం 28 మార్చి 2017 | పేజీలు 20

నమస్తే ఖమ్మం

కళా పరిషత్ రాజారావుకు

## ప్రభుత్వ ఆహ్వానం

ఖమ్మం కల్చరల్ మార్చి27 : తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావుకు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన నిష్ణాతులకు ఇటీవల ఉగాది పురస్కారాలు వేడుక నిర్వహించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన రాజారావును ప్రభుత్వ ఓఎస్డి సత్యానారాయణ ప్రభుత్వ సలహాదారుడు కే.వి రమణాచారిని కలిసేందుకు ఆహ్వానం అందజేశారు. ఈమేరకు వచ్చే నెల 1న హైద్రాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు కేవి రమణాచారితో కళా పరిషత్ అధ్యక్షుడు రాజారావు పలు సాంస్కృతిక కార్యక్రమాల ప్రణాళికపై చర్చించనున్నారు. ఉగాది పురస్కారాలు, రాష్ట్ర వ్యాప్తంగా కళా పరిషత్ చేపట్టనున్న సాంస్కృతిక కార్యక్రమాలను వారు చర్చించనున్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం నుంచి ఆహ్వానం పొందిన రాజారావును పలువురు కళాకారులు అభినందించారు.

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16 ఖమ్మం

మంగళవారం 28 మార్చి 2017

## తెలంగాణ కళాపరిషత్ సభ్యులకు ప్రభుత్వ ఆహ్వానం

సాంస్కృతికం: తెలంగాణ ఉగాది పురస్కారాలు-2017 కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా 150 మంది కళాకారులను సత్కరించిన కళాపరిషత్ సభ్యులకు ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది. ఏప్రిల్ 1న ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ డాక్టర్ కేవీ రమణచారి వారితో గంటపాటు సమావేశం కానున్నారు. ఉగాది పురస్కారాలు-2017 గురించి, కళాపరిషత్ భవిష్యత్తు ప్రణాళికల గురించి చర్చించనున్నారు. ఈ విషయాన్ని సత్యానారాయణ, ఓఎస్డీ టు అడ్వైయిజర్ ఫోన్ ద్వారా తెలిపినట్లు కళాపరిషత్ బాధ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వేడుకలను విజయవంతం చేసిన ఖమ్మం కళాకారులకు, ప్రజలకు కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు కృతజ్ఞతలు తెలిపారు.

పగిడిపల్లి రాజారావు

ఖమ్మం వార్త

మంగళవారం, 28 మార్చి 2017 | 16 పేజీలు

## తెలంగాణ కళాపరిషత్ సభ్యులకు ఆహ్వానం

ఖమ్మంకల్చరల్,మార్చి27 ప్రభాతవార్త:

తెలంగాణ ఉగాది పురస్కారాలు 2017 కార్యక్రమాన్ని ఖమ్మంలో అత్యంత వైభవంగా నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా 150మంది వివిధ రంగాలకు చెందిన కళాకారులను సత్కరించి విజయవంతం చేసిన కళాపరిషత్ సభ్యులకు ప్రభుత్వం ఆహ్వానించినట్లు కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలిపారు. హైదరాబాద్‌లో ఏప్రిల్ 1న ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డాక్టర్ కెవి.రమణాచారితో గంట పాటు సమా వేశం, ఉగాది పురస్కారాలు-2017 కళాపరిషత్ భవిష్యత్ ప్రణాళికపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ఓఎస్డి సత్యనారాయణ ఫోన్‌ద్వారాతమకుసమాచారం అందించిరనట్లు తెలిపారు.

వార్త Tue, 28 March 2017
epaper.vaartha.com//c/19083871

మన తెలంగాణ

స్తంభాద్రి భద్రాద్రి

www.manatelangana.news

మంగళవారం | 28 | మార్చి | 2017 | పేజీలు : 12

## కళా పరిషత్‌కు ప్రభుత్వ ఆహ్వానం

మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తెలంగాణా కళాపరిషత్ (ఖమ్మం) లోని సభ్యులకు తెలంగాణా ప్రభుత్వం నుండి ఆహ్వానం లభించినట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలిపారు. తెలంగాణా కళాపరిషత్ ఇటీవల ఖమ్మం నగరంలో వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి ఉగాది పురస్కారాలు అందించిన నేపథ్యంలో ప్రభుత్వ సలహా దారు, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారితో కలసి మాట్లాడేందుకు ఆహ్వానం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. ఏప్రియల్ 1న డాక్టర్ కె.వి. రమణా చారితో తెలంగాణా కళాపరిషత్ సభ్యులు సమావేశం కానున్నారని చెప్పారు. ఇటీవల జరిగిన తెలంగాణా కళాపరిషత్ ఉగాది పురస్కారాలతో పాటు కళాపరిషత్ భవిష్యత్ కార్యక్రమాలను కూడా చర్చించను న్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుండి లభించిన ఈ ఆహ్వానం విషయాన్ని ఓఎస్డి టు అద్వయిజర్ సత్యనారాయణ తనకు ఫోన్‌చేసి తెలిపినట్లు రాజారావు చెప్పారు. తెలంగాణా కళాపరిషత్ ఉగాది పురస్కారాలకు రాష్ట్రవ్యాప్తంగా పేరు రావటం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేసారు.

Tue, 28 March 2017
epaper.manatelangana.news//c/19083826

నమస్తే ఖమ్మం
నమస్తే తెలంగాణ | ఆదివారం 2, ఏప్రిల్ 2017 | పేజీలు : 20
www.ntnews.com

## తెలంగాణ కళా పరిషత్‌కు ప్రభుత్వ తోడ్పాటు

- ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవి రమణాచారి



ప్రభుత్వ సలహాదారు రమణాచారికి పుష్పగుచ్ఛం అందిస్తున్న తెలంగాణ కళా పరిషత్ అధ్యక్షుడు

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్1 : ఖమ్మంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కళా పరిషత్‌కు తప్పనిసరిగా ప్రభుత్వ తోడ్పాటు ఉంటుందని ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కే.వి రమణాచారి తెలిపినట్లు కళా పరిషత్ వ్యవస్థాపకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ సెక్రటేరియట్‌లో రమణాచారిని కళా పరిషత్ నిర్వాహకులు కలిసి ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలను వివరించారు. కళా పరిషత్ చేపడుతున్న సాంస్కృతిక, కళా రంగ కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఇప్పటి వరకు పరిషత్ చేసిన కార్యక్రమాలను రమణాచారి అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ఇతోధిక కృషి చేస్తున్న రాజారావును ఆయన అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టడానికి కళా పరిషత్‌కు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కళా పరిషత్ ఆధ్వర్యంలో త్వరలో ' ది రైజ్ ఆఫ్ తెలంగాణ' అనే చిత్రాన్ని నిర్మించనున్నట్లు, చిత్ర ఇతివృత్తాన్ని రమణాచారికి వివరించగా, తెలంగాణ ప్రతిష్టాత్మకతను చాటే ఈ చిత్రం తప్పక విజయవంతం అవుతుందని ఆశీర్వదించారని రాజారావు తెలిపారు. ఈసందర్భంగా 100 పేజీల కళా పరిషత్ ఉగాది పురస్కారాల సావనీర్‌ను ఆయనకు అందజేశారు. రమణాచారిని కలిసిన వారిలో రాజారావుతో పాటు పరిషత్ కార్యదర్శి నాగేశ్వరరావు, రచయిత పంజాల ఐలయ్య, కార్యవర్గ సభ్యుడు నల్ల రాకేష్ తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి 16 ఖమ్మం
ఆదివారం 2 ఏప్రిల్ 2017

### ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన

## తెలంగాణ కళాపరిషత్ సభ్యులు

సాంస్కృతికం: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ. రమణాచారిని తెలంగాణ కళాపరిషత్ నేతలు శనివారం హైదరాబాద్‌లో కలిశారు. ఇటీవల నిర్వహించిన ఉగాది పురస్కారాల గురించి వివరించారు. ఉగాది పురస్కారాలు అందజేయడం పట్ల నిర్వాహకుల్ని ఆయన అభినందించారు. భవిష్యత్తు ప్రణాళికను గురించి అడిగి తెలుసుకున్నారు. ది రైజ్ ఆఫ్ తెలంగాణ అనే చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ రచయితలు, నిర్మాతలతో చర్చించాలని సూచించారు. ముఖ్యమంత్రితో చర్చించి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా 100 పేజీల ఉగాది సావనీర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు పాల్గొన్నారు.



డాక్టర్ రమణాచారిని కలిసిన సభ్యులు

సాక్షి 24|7
ఖమ్మం | ఆదివారం 2-4-2017

## రమణాచారిని కలిసిన కళాపరిషత్ సభ్యులు

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ సభ్యులు శనివారం తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారిని కలిశారు. ...ంగా ఖమ్మంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమ... అందజేసినట్లు కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
ఆదివారం | 2 | ఏప్రిల్ | 2017 | పేజీలు : 12

## కళాపరిషత్‌కు ప్రభుత్వ సాయం అందేలా చూస్తా

మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : తెలంగాణా కళాపరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 150 మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాలు అందించి రాష్ట్రంలోనే కళాసాంస్కృతిక రంగాల్లో చక్కటి గుర్తింపు తెచ్చుకుందని, ఈ సంస్థకు తెలంగాణా ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి కెసిఆర్‌తో చర్చించి తగు తోడ్పాడు, సాయం అందేలా చూస్తానని ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ మాజీ ఐఎఎస్ అధికారి డాక్టర్ కె.వి. రమణాచారి హామీ ఇచ్చారు. శనివారం తెలంగాణా కళాపరిషత్ సభ్యులు హైద్రాబాద్‌లోని సెక్రటేరియట్‌లోని ఛాంబర్‌లో ఆయన్ను కలుసుకున్నారు. ఇటీవల తెలంగాణా కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల కార్యక్రమం విజయవంతం అయిన విషయం వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు 100 పేజీల ఉగాది పురస్కారాల సావనీర్‌ను అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలి కార్యక్రమంతోనే తెలంగాణా కళాపరిషత్ రాష్ట్రస్థాయి కళాసంస్థగా చక్కటి పేరు ప్రతిష్టలు పొందిందని, అందుకు అభినందనలు తెలుపుతున్నానన్నారు. తెలంగాణా కళాపరిషత్ భవిష్యత్ కార్యక్రమాలను ఆయన సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావును అడిగి తెలుసుకున్నారు. తెలంగాణా కళాపరిషత్ ఆధ్వర్యంలో 'ది రైజ్ ఆఫ్ తెలంగాణా' అనే సినిమాను నిర్మించటం సాహసోపేతమైన నిర్ణయమని, ప్రముఖ రచయితల సహకారంతో ఈ చిత్రాన్ని గొప్పగా తీయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు నల్లా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



Sun, 02 April 2017
epaper.manatelangana.news//c/19082061

ఖమ్మం వార్త
ఆదివారం, 2 ఏప్రిల్ 2017 | 16 పేజీలు

## రమణాచారిని కలిసిన కళాపరిషత్ సభ్యులు

ఖమ్మంకల్చరల్,ఏప్రిల్1 ప్రభాతవార్త: తెలంగాణ కళాపరిషత్ సభ్యులు శనివారం హైదరాబాద్ తెలంగాణ



ప్రభుత్వ సలహాదారు రమణాచారికి తెలంగాణ సావనీర్ అందజేస్తున్న దృశ్యం..

సెక్రెటేరియట్ లో ప్రభుత్వ సలహాదారు రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ కె.వి. రమణాచారి ని కలిసి తెలంగాణ ఉగాది పురస్కారాల సావనీర్‌ను అందజేశారు. తెలంగాణ ఉగాది పురస్కారాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు సభ్యులను అభినందించారు. తెలంగాణ సాంస్కృతిక రంగాలలో కళాపరిషత్ ముందుకు వెళ్లాలని వారికి ప్రభుత్వ సహాయం ఉంటుందని తెలిపారు. తెలంగాణ కళాపరిషత్ భవిష్య ప్రణాళికల గురించి డాక్టర్ రమణాచారి సుదీర్ఘంగా చర్చించారు. "ది రైజ్ ఆఫ్ తెలంగాణ" అనే చిత్రాన్ని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్మించడం చాలా సాహసోపేతమైన విషయమని, ఈ విషయంపై ప్రముఖ రచయితల,అనుభవజ్ఞుల సలహాలతో చిత్ర నిర్మాణం కొనసాగించాలని సూచించారు. కళాపరిషత్ ఈ సందర్భంగా 100పేజీల ఉగాది పురస్కారాల సావనీర్ పుస్తకాన్ని రమణాచారికి అందజేశారు. తెలంగాణ కళాపరిషత్ గురించి ముఖ్యమంత్రితో చర్చించి తప్పనిసరిగా తగు విధంగా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు,తాము తలపెట్టిన సినిమా "ది రైజ్ ఆఫ్ తెలంగాణ" ప్రాముఖ్యతను, నిర్మాణం గురించి డాక్టర్ రమణాచారి సవివరముగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నాగేశ్వర్‌రావు,సలహాదారుడు పంజాల ఐలయ్య, నల్ల రాకేష్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 ఖమ్మం
శనివారం 22 ఏప్రిల్ 2017

## త్వరలో 'దిరైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రం ప్రారంభం


రాజారావు

సాంస్కృతికం: మే నెల మొదటి వారంలో 'దిరైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రాన్ని ఖమ్మంలో ప్రారంభించనున్నామని ఆ చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. శుక్రవారం నగరంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బ్యానర్‌పై తన స్వీయ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. తెలంగాణ చరిత్రను అద్భుతమైన గ్రాఫిక్స్‌తో ఒకేసారి తెలుగు, ఇంగ్లిష్‌లో నిర్మించనున్నామన్నారు. ఆసక్తిగల కళాకారులు, నటులు, సాంకేతిక నిపుణులు 9440509770 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శనివారం | 22 | ఏప్రిల్ | 2017 పేజీలు : 12

## అద్భుత దృశ్యకావ్యంగా 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ'



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్: తెలంగాణ కళాప రిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బ్యానర్‌పై మే నెల మొదటి వారంలో ఖమ్మంలో ప్రారంభిం చనున్న 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' సినిమా తెలంగాణా చరిత్రను ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా మలిచి చూపించనున్నట్లు ఆ చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు. అత్యంత అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ చిత్రానికి చక్కటి గ్రాఫిక్స్‌తో తెలుగు, ఇంగ్లీష్ భాషలలో నిర్మిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ విజయగాధను, అమరవీరుల త్యాగాలను ప్రపంచానికి తెలియజేసే విధంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ చిత్రంలో ఖమ్మం కళాకారులకు, సాంకేతిక నిపుణులకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. మే నెలలో షూటింగ్ ప్రారంభించి ఆగస్టు నెలలో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల నటీనటులు, సాంకేతిక నిపుణులు 9440509770 నెంబర్‌లో సంప్రదించాలని కోరారు. తెలంగాణా కళాపరిషత్ సమర్పణలో తొలి ప్రాజెక్టుగా వస్తున్న ఈ సినిమాను తెలంగాణా ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. పూర్తిగా తెలంగాణాకు చెందిన కళాకారులు, సాంకేతిక నిపుణులకు అవకాశమిచ్చి ప్రోత్సహించనున్నట్లు చెప్పారు. సినిమాకు సంబందించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తామని చెప్పారు.

Sat, 22 April 2017
epaper.manatelangana.news//c/18491855

సాక్షి ఖమ్మం
మన ఖమ్మం
బుధవారం | మే | 3 | 2017

## త్వరలో 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ'

ఖమ్మంకల్చరల్: తెలంగాణ కళాపరిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బేనర్‌పై త్వరలో 'దిరైజ్ ఆఫ్ తెలంగాణ' సినిమా షూటింగ్ ఖమ్మంలో ప్రారంభం కానుందని సినిమా దర్శకుడు పగిడిపల్లి రాజారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ చరిత్రను ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా, గ్రాఫిక్స్‌తో చిత్రాన్ని ఒకేసారి తెలుగు, ఇంగ్లిష్‌లలో తెరకెక్కిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ విజయగాథను, అమరవీరుల త్యాగాలను ప్రపంచానికి ఈ చిత్రం ద్వారా తెలియజేయబోతున్నామని, మే నెలలో మొదలై ఆగస్టు చివరి నాటికి సినిమా షూటింగ్ పూర్తవుతుందని, ఖమ్మంలోని పలువురు కళాకారులతో పాటు తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందిన పలువురు కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఈ చిత్రంలో భాగస్వామ్యం అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నామని వివరించారు.

Wed, 03 May 2017

ఖమ్మం వార్త
శనివారం, 22 ఏప్రిల్ 2017 16 పేజీలు

## మేలో "దిరైజ్ ఆఫ్ తెలంగాణ" చిత్రం

ఖమ్మం కల్చరల్,ఏప్రిల్21 ప్రభాతవార్త:
తెలంగాణ కళా పరిషత్ సమర్పణలో అమ్మల్ ఆర్ట్స్ బ్యానర్‌పై పగిడిపల్లి రాజారావు స్వీయ దర్శకత్వంలో మే నెల మొదటి వారంలో "దిరైజ్ ఆఫ్ తెలంగాణ" చిత్రం ఖమ్మంలో ప్రారంభంకానుంది.తెలంగాణ చరిత్రను ఒక అద్భుత కావ్యంగా ,అద్భుతమైన గ్రాఫిక్స్ తో చిత్రాన్ని ఒకేసారి తెలుగు,ఇంగ్లీష్ భాషల్లో నిర్మించనున్నారు. తెలంగాణ విజయగాథను అమరవీరుల త్యాగాలను ప్రపంచానికి తెలియజేసే విధంగా ఈ చిత్రం రూపుదిద్దుకోనున్నదన్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో ఉన్న కళాకారులకు,ఆసక్తి కల్గిన నటీనటులు,సాంకేతిక నిపుణులు ఈ చిత్రంలో భాగస్వాములు కావడానికి 9440509770 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు. మే నెలలో షూటింగ్ ప్రారంభించి ఆగస్టులో షూటింగ్ పూర్తి చేసేల షెడ్యూల్ రూపొందించబడిందని చిత్ర దర్శకుడు పగిడిపల్లి రాజారావు తెలిపారు.

సాక్షి 24|7
ఖమ్మం
బుధవారం 19-7-2017

## ‘కళా పరిషత్’ బాధ్యుడికి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న రాజారావు

ఖమ్మంకల్చరల్: ఏపీలోని తిరుపతిలో ఈనెల 16న వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు పురస్కారాన్ని అందజేశారు. శతబాల పురస్కార వేడుకలో ఆత్మీయ అతిథిగా ప్రసంగించారు. తెలంగాణ కళాపరిషత్ చేస్తున్న కళాసాంస్కృతిక కార్యక్రమాలను గుర్తించిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కార పత్రాన్ని అందజేసినట్లు ఈ సందర్భంగా రాజారావు తెలిపారు. సంస్థ సీఈఓ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా స్వీకరించారు. కార్యక్రమంలో వే ఫౌండేషన్ స్థాపకులు అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
Journalism first!
ఖమ్మం | భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 19 జూలై 2017

## రాజారావుకు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ సత్కారం

ఖమ్మం కల్చరల్, జూలై18(కెఎన్ఎన్):



పురస్కారం అందుకుంటున్న రాజారావు

తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు కు తెలుగుబుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సత్కారం లభించింది. తిరుపతిలో ఆదివారం జరిగిన శతబాల ఉత్సవంలో తెలుగుబుక్ఆఫ్ రికార్డ్ సత్కారాన్ని రాజారావుకు అందించడం జరిగింది. ఈ సత్కారాన్ని తెలుగుబుక్ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సీఈఓ డాక్టర్ బొమ్మరెడ్డి శ్రీనివాసరెడ్డి, వే ఫౌండేషన్ స్థాపకులు అంకయ్య రాజారావును సత్కరించి పురస్కార పత్రాన్ని అందించారు.

అనుదినం... జనస్వరం
ఖమ్మం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
బుధవారం 19 జూలై 2017 www.navatelangana.com

## తెలంగాణ కళాపరిషత్‌కు ‘తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్’లో స్థానం

- అవార్డు అందుకున్న వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు

నవతెలంగాణ-రఘునాథపాలెం

జిల్లా వాసి పగిడిపల్లి రాజారావుకి అరుదైన గౌరవం దక్కింది. తిరుపతిలో ఈ నెల 16న వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శతబాల సత్కార పురస్కారాలు కార్యక్రమానికి ఖమ్మంకు చెందిన తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు సీఈఓ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి నుంచి తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సు పురస్కార పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ పొరుగున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారు తెలంగాణ కళాపరిషత్ ద్వారా చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు గుర్తించడం అభినందనీయమన్నారు. తెలంగాణ కళా రూపాలను ఇంకా ముందుకు తీసుకెళ్లడానికి ఈ అవార్డు స్ఫూర్తి నిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి కళాపరిషత్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో 100మంది చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, చిన్నారులను సత్కరించారు.



అవార్డు అందుకుంటున్న రాజారావు

నమస్తే తెలంగాణ
ఖమ్మం
బుధవారం 19, జూలై 2017 ntnews.com ntkhammam.com

## రాజారావుకు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ అవార్డు

ఖమ్మం కల్చరల్, జూలై18 : తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వర్ధమాన దర్శకుడు పగిడిపల్లి రాజారావు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు. ఈమేరకు ఈనెల 16న తిరుపతిలో జరిగిన శత బాల సత్కార పురస్కార సభలో నిర్వాహకులు ఆయనకు ఈ అవార్డును అందజేశారు. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి రాజారావు ఈ అరుదైన అవార్డును పొందారు. తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సీఈఓ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, వే ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంకయ్య చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి రాజారావు సేవలను అభినందించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
ఖమ్మం
మంగళవారం 18 జూలై 2017

## రాజారావుకు ‘తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్’ అవార్డు

ఖమ్మం సాంస్కృతికం: తెలంగాణ కళా పరిషత్ అధ్యక్షుడు పగిడిపల్లి రాజారావు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందుకున్నారు. తిరుపతిలో ఆదివారం ‘తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఫౌండేషన్’ ఆధ్వర్యంలో జరిగిన ‘శతబాల సత్కార పురస్కారాలు’ కార్యక్రమంలో రాజారావు ఈ అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంద మంది చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
బుధవారం | 19 | జూలై | 2017
12

## ‘తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్’ అందుకున్న రాజారావు

మన తెలంగాణ / ఖమ్మం కల్చరల్ : కలియుగ వైకుంఠమైన తిరుపతి పుణ్యక్షేత్రంలోని ‘వే ఫౌండేషన్’ వారు ఈనెల 16న సాయంత్రం ‘శత బాల సత్కార పురస్కారాల’ ప్రధాన కార్యక్రమంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు ‘తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్’ ఇచ్చి ఘనంగా సత్కరించారు. వే ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు అంకయ్య, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సిఇఓ. డాక్టర్ బి.శ్రీనివాసరెడ్డిలు ఆయనకు శాలువాతో సత్కరించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కార పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన సభలో రాజారావు మాట్లాడుతూ తెలంగాణ కళాపరిషత్ చేస్తున్న కార్యక్రమాలను గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ కళారూపాలను మరింత ముందుకు సమర్ధవంతంగా తీసుకొచ్చేందుకు ఈ పురస్కారం దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి మాజీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం వంద మంది చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఖమ్మం
వార్త
బుధవారం, 19 జూలై 2017

## తెలంగాణ కళాపరిషత్‌కు “తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు”

... అందుకున్న పగిడిపల్లి రాజారావు

...మ్మం కల్చరల్, జూలై18 ప్రభాతవార్త



సాక్షి 24|7
ఖమ్మం
శుక్రవారం 14-7-2017

## పురస్కారాలకు రాజారావుకు ఆహ్వానం


పగిడిపల్లి రాజారావు

ఖమ్మంకల్చరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి నగరంలో వేఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ ఆదివారం జరగబోవు ప్రతిష్ఠాత్మక శతబాలసత్కార పురస్కారాలకు జిల్లాకు చెందిన తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షుడు, చిత్రదర్శకుడు పగిడిపల్లి రాజారావును ఆత్మీయ అతిథిగా పాల్గొనవలసిందిగా ఆహ్వానం అందింది. రెండు రాష్ట్రల మధ్య ఇటువంటి కార్యక్రమాలు సుహృద భావ వాతావారణాన్ని కలిగిస్తాయని, దీన్ని ఏర్పాటు చేయడం అభి నందనీయమని వేఫౌండేషన్ నిర్వహకులు అంకయ్యను రాజారావు అభినందించారు.

సాక్షి Fri, 14 July 2017
epaper.sakshi.com//c/20525201

ఖమ్మం వార్త
శుక్రవారం, 14 జూలై 2017 16 పేజీలు

## శతమాన బాల సత్కారాలకు
## ఆత్మీయ అతిథిగా పగిడిపల్లి

ఖమ్మం కల్చరల్, జూలై 13 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి పట్టణంలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో 16న అత్యంత ప్రతిష్టాత్మకంగా 100మంది బాల కళా కారుల "శతబాల సత్కారం" పురస్కారాలు సాంస్కృతిక కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావును ఆహ్వానిస్తు నిర్వహకులు ఆహ్వాన లేఖను అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు నిర్వహించే రికార్డు బుక్‌లో నమోదును ఆయన పర్యవేక్షించ నున్నారు. ఈ సందర్భంగా పగిడిపల్లి రాజారావు మాట్లాడుతూ రెండు రాష్ట్రాల మధ్య ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మంచి సుహృధభావ వాతవరణాన్ని కల్పిస్తాయని చెప్పారు. ఈ సందర్భంగా వే ఫౌండేషన్ అధినేత అంకయ్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మీయ అతిథిగా ఆహ్వానాన్ని అందుకున్న రాజారావును కళాపరిషత్ జిల్లా కన్వీనర్ రాకేష్,సలహాదారు పంజాల ఐలయ్య, సారధి సభ్యుడు కాంపల్లి బాలు లు అభినందించారు.

నమస్తే తెలంగాణ
ఖమ్మం
వాతావరణం గరిష్ఠం 34° కనిష్ఠం 22°
శుక్రవారం 14, జూలై 2017 పేజీలు : 20

## తిరుపతి 'శత బాల సత్కార పురస్కారాలు'కు రాజారావు కు ఆహ్వానం

ఖమం కల్చరల్, జూలై 13: తిరుపతిలో ఈనెల 16న వే ఫౌండేషన్ నిర్వహించనున్న 'శత బాల సత్కార పురస్కారాలు' సాహితీ సభకు ఆత్మీయ అతిథిగా నగరానికి చెందిన తెలంగాణ కళా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షుడు, దర్శకుడు పగిడిపల్లి రాజారావుకు నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానం పంపారు. తిరుపతిలో జరిగే శత బాల పురస్కారాలను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ నమోదు చేస్తున్న నేపథ్యంలో ఈసభకు రాజారావు అతిథిగా హాజరు కానుండటం విశేషం. ఈసం దర్భంగా రాజురావును కళా పరిషత్ జిల్లా కన్వీనర్ రాకేష్, ఐలయ్య, బాలు అభినందించారు.

మన తెలంగాణ
స్తంభాద్రి భద్రాద్రి
www.manatelangana.news
శుక్రవారం | 14 | జులై | 2017 పేజీలు : 12

## 'శత బాల సత్కార పురస్కారాల'కు అతిథిగా రాజారావు



మన తెలంగాణ/ఖమ్మం కల్చరల్ : కళను, దాని ప్రయోజనాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేసే ప్రయ త్నంలో విజయం సాధించి రాష్ట్ర వ్యాప్త గుర్తింపు పొందిన తెలంగాణ కళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతి దివ్యక్షేత్రంలో జరిగే 'శత బాల సత్కార పురస్కారాల' కా ర్యక్రమానికి ఆత్మీయ అతిథిగా పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ కోసం తిరుపతిలోని 'వే ఫౌండేషన్ 'వారు ప్రతి ఏటా వంద మంది బాల కళాకారులకు సత్కార పురస్కారాలను అందజే స్తున్నారు. ఈ కార్యక్రమానికి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకులు డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, సిఇఓ డాక్టర్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతున్నారు. విశిష్ట అతిథులుగా తితిదే పాలక మండలి మాజీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, తిరుపతి ఏఎస్‌పి స్వా మి పాల్గొంటున్నారు. ఆత్మీయ అతిథులుగా వైజాగ్‌కు చెందిన డాక్టర్ తాళ్లపాక సందీప్‌కుమార్, సహాయ విద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్, రాయలసీమ మిమిక్రీ, మ్యూజిక్ అకాడమీ అధ్యక్షులు విజయ్‌కుమార్, రచయిత మునిరత్నం, ఎస్‌వి సంగీతకళాశాలకు చెందిన డాక్టర్ శైలజ లతో పాటు ఖమ్మం నగరానికి చెందిన పగిడిపల్లి రాజారావు కూడా ఉ న్నారు. ఈనెల 16న సాయంత్రం తిరుపతి యూత్ హాస్టల్‌లో ఈ కార్యక్ర మం జరుగనుంది. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ రెండు రా ష్ట్రాల మధ్య కళాసాంస్కృతిక అభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు దోహ దపడతాయన్నారు. తనను ఆహ్వానించిన 'వే ఫౌండేషన్ 'అధినేత అంక య్యకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

అనుదినం... జనస్వరం
ఖమ్మం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శుక్రవారం 14 జూలై 2017

## "శత బాల సత్కార పురస్కారాల"కు పగిడిపల్లి



నవతెలంగాణ-రఘునాథపాలెం
ఈ నెల 16న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి పట్టణంలో వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 100మం ది బాల కళాకారుల "శత బాల సత్కార పురస్కారాలు" సాంస్కృతిక కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా ఖమ్మంకు చెందిన తెలంగాణ కళాపరిషత్ అధ్యక్షులు పగిడిపల్లి రాజారావుకు నిర్వాహకుల నుంచి ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్సు వారు రికార్డుగా రికార్డు బుక్కులో నమోదుకై పర్యవేక్షించను న్నారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడు తూ రెండు రాష్ట్రాల మధ్య ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు మంచి సుహృద్భావ వాతావరణాన్ని కలిగిస్తా యన్నారు. ఆహ్వానించిన వే ఫౌండేషన్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా రాజారావును జిల్లా కన్వీనర్ రాకేష్, సలహాదారు పంచాల ఐలయ్య, సారథి సభ్యుడు కొంపల్లి బాలు తదితరులు ఆయనను అభినందించారు.



ఆంధ్రజ్యోతి
ఖమ్మం

# కళలే ప్రాణం!

- నటుడిగా, లఘుచిత్ర దర్శకుడిగా రాణిస్తున్న రాజారావు
- ఐక్యరాజ్యసమితి నోబుల్ ఎక్స్‌లెన్సీ అవార్డు కైవసం
- నేడు తెలుగు, ఆంగ్ల భాషల్లో చలనచిత్రం షూటింగ్ ప్రారంభం



రాజారావు తీసిన షార్ట్ ఫిల్మ్

**ఖమ్మం సాంస్కృతికం:** కళారంగంపై ఆయనకున్న మక్కువ ఎనలేనిది. ఆ అభిరుచితోనే నాటకరంగంలోకి అడుగుపెట్టారు. లఘుచిత్ర దర్శకుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు వెండి తెరపై తన కలలను ప్రదర్శించబోతున్నారు. ఆయనే.. ఖమ్మానికి చెందిన పగిడిపల్లి రాజారావు. తెలుగు, ఆంగ్ల భాషల్లో 'ది రైజ్ ఆఫ్ తెలంగాణ' అనే చిత్రాన్ని రూపొందించబోతున్నారు.

### తెలంగాణ కళాపరిషత్ స్థాపన..

కళాకారులకు బాసటగా నిలిచేందుకు రాజారావు వ్యవస్థాపక అధ్యక్షుడిగా 'తెలంగాణ కళాపరిషత్' స్థాపించారు. ఈ సంస్థ ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎంతో మందికి చేయూతనిచ్చారు. ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, నాట్యవిజ్ఞాన్ డాక్టర్ రాధామోహన్, పద్మశ్రీ దరిపల్లి అనంతరామయ్య చేతుల మీదుగా 150 మందికి తెలంగాణ ఉగాది పురస్కారాలను అందించారు. సేవలకు గానూ.. ఐక్యరాజ్యసమితి, గ్లోబల్ కాంపాక్ట్ అనుబంధంగా ఉన్న నోబుల్ ఆర్డర్ ఇన్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీ అవార్డు, కల్చరల్ బార్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా అవార్డు, కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ అవార్డును ఇటీవల బెంగళూరులో అందుకున్నారు.

### లఘుచిత్రాల ప్రస్థానం ఇలా..

1990లో బాలనటుడిగా నాటకరంగం ప్రవేశం చేసిన రాజారావు.. ఆ తర్వాత ఎన్నో నాటికల్లో నటించి, దర్శకత్వం వహించారు. 'బంగారు తెలంగాణ' అనే చిత్రంతో లఘుచిత్ర దర్శకుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించారు. 'నా జ్ఞాపకాలు' లఘుచిత్రానికి ప్రశంసలు దక్కాయి. రక్తదానం ప్రాముఖ్యతను చాటిచెప్పడానికి రూపొందించిన 'బ్లడ్ డొనేషన్' షార్ట్‌ఫిల్మ్‌ను అల్లిశరత్, శ్రీలేఖ, ప్రిన్స్ రఘునందన్ ముఖ్యపాత్రలతో తెలుగు, ఇంగ్లీషులో నిర్మించారు. ఈ చిత్రం అమెరికా, మెక్సికోలో నిర్వహించిన ఏడు అంతర్జాతీయ ప్రదర్శనలలో స్థానం దక్కించుకుంది. అవయవదానంపై రూపొందించిన 'గుండెచప్పుడు' ఫిల్మ్ కేస్ ఇంటర్నేషనల్ ఫెస్ట్‌కు ఎంపికైంది. కేరళ అంతర్జాతీయ ఫిల్మ్‌ఫెస్ట్‌లో అఫీషియల్ ఎంట్రీ దక్కించుకుంది. ఉమెన్స్ రైట్స్ ఇంటర్నేషనల్ ఫెస్ట్‌లోనూ ప్రదర్శించారు. 'స్వచ్ఛభారత్'పై రూపొందించిన లఘుచిత్రానికి కేంద్ర ప్రభుత్వం సర్టిఫికెట్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ అవార్డును అందించింది. ఖమ్మానికి చెందిన వాసం వెంకన్న కాన్సెప్ట్‌తో రూపొందించిన 'బాలల హక్కులు' డాక్యుమెంటరీని యూనిసెఫ్ సభ్యులు ప్రశంసించారు. అంతర్జాతీయ 50కిపైగా ప్రదర్శనలు జరిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సహా ఎంతో మంది రాజారావును ప్రశంసించారు.



రాజారావును ప్రశంసిస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)



### రెండు భాషల్లో 'రైజ్ ఆఫ్ తెలంగాణ' : పగిడిపల్లి రాజారావు

తెలంగాణ చరిత్రను ప్రపంచానికి తెలియచేయాలనే ఉద్దేశంతో 'దిరైజ్ ఆఫ్ తెలంగాణ' చలనచిత్రాన్ని రూపొందిస్తున్నాను. ఆదివారమే ఈ చిత్ర షూటింగ్ ప్రారంభోత్సవం. ఒకేసారి తెలుగు, ఆంగ్లభాషల్లో రూపొందిస్తున్నాం. ప్రభుత్వం మా కళాపరిషత్‌కు అండగా నిలవాలని కోరుతున్నా.

ఆంధ్రజ్యోతి Sun, 21 May 2017
epaper.andhrajyothy.com//c/19202907